19-1Pg1FV.qxd:19-1Pg1FV.qxd 1/1/02 5:59 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-1-2026 సోమవారం సంపుటి: 31 సంచిక: 348 పేజీలు: 16 వెల: 6.50


23న తమిళనాట ప్రధాని పర్యటన

లోయలో పడిన బస్సు: ఐదుగురు మృతి

5లో









# వచ్చే నెల మెగా డిఎస్సీ!

## 2,500 టీచరు పోస్టులు భర్తీ చేసే అవకాశం

**విజయవాడ,జనవరి 18.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయ పట్ట భద్రులకు శుభవార్త చెప్పే దిశలో అడుగులు వేస్తోంది.ఇటీవలే మెగా డీఎస్సీ ద్వారా భారీగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది.ఈ సందర్భంగా ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించింది. ఆ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఉపాధ్యాయ కొలువుల భర్తీకి సిద్ధమైంది. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ 2,500 పోస్టుల భర్తీకి సన్నద్ధమవుతుంది. ఫిబ్రవరి మొదటి వారంలో సుమారు 2,500 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. పదవీ విరమణలు, మోడల్ స్కూళ్ల ఏర్పాటుతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఈసారి డీఎస్సీ పరీక్షలో ఆంగ్లం, కంప్యూటర్ అవగాహనపై అదనపు పేపర్లు ఉండనున్నాయి. ఈ మార్పులతో విద్యావ్యవస్థ నాణ్యత పెరుగుతుందని అధికారులు ఆశిస్తున్నారు. ఈ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే స్వల్ప సంఖ్యలో ఖాళీలు ఉండటంతో ఈభర్తీ ప్రక్రియ చేపట్టనున్నారు. గతంలో జీవో 117ను రద్దు చేశారు. దీంతో పాటు 9 రకాల స్కూళ్లను తీసుకురావడం, 9,200 ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా మార్చి, ప్రతి తరగతికి ఒక టీచర్ అన్న నిబంధన తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో అదనంగా 1,146 మంది టీచర్లు అవసరమని గుర్తించారు. ఈ ఖాళీలతో పాటు మరికొన్నింటిని కలిపి మొత్తంగా 2,500 టీచర్ పోస్టుల భర్తీ కోసం కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఫిబ్రవరి రెండో వారంలో డీఎస్సీ 2026 ప్రకటన విడుదల చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టెట్ నిర్వహించి ఫలితాలు విడుదల చేశారు. క్షేత్రస్థాయిలో ఖాళీగా ఉన్న పోస్టుల లెక్కలు సేకరించే ప్రక్రియ కొలిక్కి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాలో సుమారు 986 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దాదాపు 30వేల మంది నిరుద్యోగ ఉపాధ్యాయఅభ్యర్థులు ఈ కొత్త డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో మెగా డీఎస్సీ 2025లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 1,672పోస్టులను భర్తీ చేశారు. పలు సాంకేతిక కారణాల వల్ల కొన్ని పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి పదవీ విరమణల వల్ల మరిన్ని ఖాళీలు ఏర్పడనున్నాయి. గత ఏడాది జిల్లాలో సుమారు 460 ప్రాథమిక పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా మార్చారు. ఈ కారణాల వల్ల అదనంగా ఉపాధ్యాయులు >>2

# వడివడిగా కీలక ప్రాజెక్టులు



దావోస్ వెళ్లే ముందు సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు ఈ యేడాదే పూర్తి

పూర్వోదయ పథకంపై మరింత శ్రద్ధ

## పిపిపి ప్రాజెక్టుల సమగ్ర జాబితా సిద్ధం చేయండి

## వివిధ పథకాల సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతల వారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గత ఏడాది హంద్రీనీవా కాల్వ వెడల్పు పనులకు గడువు నిర్దేశించుకుని పూర్తి చేశామని... అలాగే పోలవరం ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టించామని గుర్తు చేశారు. అదే తరహాలో 2026 ఏడాదిలో వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సీఎం తన క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన కీలక ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. రాయలసీమలో ఉద్యాన రంగంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పూర్వోదయ పథకం, నల్లమల సాగర్ సహా ఇరిగేషన్ ప్రాజెక్టులు, వివిధ శాఖల్లో చేపట్టాల్సిన పీపీపీ ప్రాజెక్టులు, జల్ జీవన్ మిషన్ పథకం, సాస్కి నిధుల వినియోగం వంటి అంశాలపై చర్చించారు. దావోస పర్యటనకు వెళ్ల ముందు ఆయా పథకాలు, ప్రాజెక్టులపై సమీక్షి ంచిన సీఎం. దావోస్ పర్యటన నుంచి తిరిగి రాగానే తనకు సమగ్ర నివేదికలు సమర్పించాలని మంత్రులకు, ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ గత ఏడాది వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. అలాగే సంక్షేమాన్ని అమలు చేశాం. 2026లో కీలక ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉంది. ముఖ్యంగా పూ ర్వోదయ స్కీం ద్వారా ప్రకాశం సహా రాయలసీమలోని తొమ్మిది జిల్లాల్లో అభివృద్ధి చేయొచ్చు. ఉద్యాన రైతులకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. పూర్వోదయ స్కీంలో భాగంగా విడతల వారీగా ఉద్యాన రంగ అభివృద్ధిపై దృష్టి సారించాలి. ఈ ఏడాది 2 లక్షల హెక్టార్లల్లో ఉద్యాన పంటలు పండించేలా రైతులను సమాయత్తం చేయాలి. ఇక పథకంలో భాగంగా చేపట్టాల్సిన ఇరిగేషన్, రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, వేర్ హౌసింగ్ సదుపాయాలు, కోల్డ్ చెయిన్ వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవాలి. ఆయా శాఖల్లో అభివృద్ధి చేయాల్సిన పనులపై జిల్లాల వారీగా జాబితాను సిద్ధం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ స్కీం కింద రూ. 40 వేల కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది... దీనికి అదనంగా మరిన్ని ప్రాజెక్టులను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.రాయలసీమలోని తొమ్మిది జిల్లాల్లోని ఉద్యాన రైతులకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుం దన్నారు. విడతల వారీగా ఉద్యాన రంగ అభివృద్ధిపై దృష్టి సారిం చాలని ఈ ఏడాది 2 లక్షల హెక్టార్లల్లో ఉద్యాన పంటలు పండించేలా రైతులను సమాయత్తం చేయాలన్నారు.

**ప్రాజెక్టులు పూర్తి చేయాలి...చెరువులను నింపాలి:** ఇక ఈ ఏడాది ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఏ మాత్రం >>2

## సమాచార వాక్కు కమిషనర్ల నియామకం

### సిఐసిగా లాయర్ వజ్జా శ్రీనివాస రావు, మరో నలుగురు



వజ్జా శ్రీనివాసరావు

**విజయవాడ.జనవరి 18.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్‌కు ప్రభుత్వం కొత్త సారథులను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ) ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి.శరత్ >>2

# 'ఆరోగ్యం'లో అవేర్ సేవలు



హిస్టారికల్ డేటా ఆధారంగా వ్యాధుల తీవ్రత ప్రాంతాల గుర్తింపు

ఆర్టీజిఎస్‌తో అనుసంధానం: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సీజనల్ డిసీజెస్‌ను రియల్ టైమ్‌లో పర్యవేక్షి ంచి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవడానికి రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) లోని అవేర్ విభాగం సేవలను వినియోగించుకోనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల ప్రకారం రాష్ట్రంలో వ్యాధులు ప్రబలకుండా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా వైద్య, ఆరోగ్యశాఖ అడుగులు వేస్తోందని చెప్పారు. ఇందుకోసం సత్య కుమార్ వెల్లడించారు. ఆర్టీజీఎస్‌లోని అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రిసిలియెంట్ ఎకోసిస్టమ్) ద్వారా రాష్ట్రంలో వ్యాధుల తీవ్రత, వ్యాప్తికి ఉన్నఅవకాశాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వాటిని సత్వరం నివారించే దిశగా త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు.

గత ఐదారు సంవత్సరా ల్లో (హిస్టారికల్ డేటా) గ్రామాలు, సచివాయాలయాల వారీగా అంటు వ్యాధులు (డెంగీ, మలేరియా,టైఫాయిడ్, ఇతర) కేసెస్ డేటా ఆధారంగా విశ్లేషిస్తారు. అలాగే వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యాప్తి చెందే సీజనల్ డిసీజెస్ కు సంబంధించి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలకు ఆర్టీజీఎస్‌లోని సాంకేతిక సదుపాయాలను వినియోగించుకోనున్నారు. ఆర్టీజీఎస్ సేవలను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులకు అవగాహన కలిపించారు. ఆర్టీజీఎస్ లోని అవేర్ విభాగం ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను పసిగట్టి ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేస్తుంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఇప్పుడు మారుతున్న వాతావరణాన్ని బట్టి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలగలవో డేటా విశ్లేషణతో అవేర్ విభాగం ద్వారా ముందస్తుగానే పసిగట్టి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర కేసులను సచివాలయాలు వారిగా గుర్తిస్తామని చెప్పారు. ఇందుకు ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు (జియో ఇన్ఫ ర్మేషన్ సిస్టమ్) కూడా పరిగణలోనికి తీసుకుం టామని తెలిపారు. గత ఐదారు సంవత్సరాల్లో >>2

# సిఎం చంద్రబాబు దావోస్ పయనం

## ఆయన వెంట మంత్రి నారా లోకేష్, మరి కొందరు మంత్రులు, అధికారులు

### నాలుగు రోజులు అక్కడే

**విజయవాడ జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ఆదివారంరాత్రి తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబుపాటు మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఇతరమంత్రులు, అధికారుల బృందం దావోస్ బయల్దేరి వెళ్ళినట్లు కీలక సమాచారం. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్ళిన సీఎం చంద్రబాబు దాదాపు అర్ధరాత్రి ప్రాంతంలో అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో జ్యూరిచ్‌కు వెళ్తారు. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రితో మంత్రుల బృందం పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వతేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖా ముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఢిల్లీలో 19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ ఉల్లా, సహ అధ్యక్షులు రిథిమా ఉల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. >>2



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ఆరుగురు మావోయిస్టులు మృతి

### వారిలో నలుగురు మహిళలు

**రాయ్‌పూర్, జనవరి 18:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లోజరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. వారిలో నలుగురు మహిళా కేడర్ మావోలు కూడా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. బీజాపూర్‌జిల్లాలో గత రాత్రినుంచి భీకర ఎన్‌కౌంటర్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.డిఆర్‌జి, కోబ్రా, ఎస్టీఎఫ్‌లు >>2

# ఎన్టీఆర్‌కు భారతరత్న సాధిస్తాం



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన సిఎం చంద్రబాబు

## తెలుగుజాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే నాయకుడాయన..

## ఉగాది రోజున 5 లక్షల గృహ ప్రవేశాలు, రాష్ట్రంలో మరో 700 అన్న క్యాంటీన్లు

### ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ.జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు ఎన్‌టిఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ మనందరికీ దూరమై 30ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు. తెలుగు జాతి ఖ్యాతిని ఎవరెస్ట్ అంతఎత్తుకు తీసుకెళ్లిన యుగపురుషుడు. మన ఆరాధ్య దైవం ఎన్టీఆర్. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చి.. ఒక చరిత్ర సృష్టించారు. దేశంలో సుపరిపాలనకు ఎన్టీఆర్ అర్థం చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారు. విద్యావంతులు, బడగులకు టిక్కెట్లు ఇచ్చి ఎన్నో అవకాశాలు కల్పించారు. విద్యావంతులను.. మేధావులను.. సమర్థులను ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. సామాజిక న్యాయం చేశారు. తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో ముందుకెళ్లారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగాపాలన చేపట్టారు.పొట్టి శ్రీరాములు >>2



### పల్నాడు ప్రశాంతతను

## చెదరనివ్వం

### మంత్రి గొట్టిపాటి రవి

**విజయవాడ,జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు ప్రాంతంలో వైసీపీ హయాంలో రక్తం ఏరులై పారాయని ఆ జిల్లా ఇంచార్జ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం >>2

19-1pg2exHMNWJQE.qxd:19-1pg2exHMNWJQE.qxd 1/1/02 5:44 AM Page 1






ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ, మంత్రి లోకేష్

# ఎన్టీఆర్‌కు భారతరత్న సాధిస్తాం

>> తెలుగు రాష్ట్రం కోసం పోరాడి సాధించారు. మదరాసిలు అని తెలుగు వాళ్లను పిలుస్తున్న రోజుల్లో తెలుగు జాతికి ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దాన్ని నేను 33 శాతం చేశాను. నేడు రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్, శాసన సభల్లో 33 శాతం మహిళలకు రాబోతున్నాయి. ఇది మార్పుకు నాంది. రూ.2కే కేజీ బియ్యం ఇచ్చారు. తిరుమలలో అన్నదానం ప్రవేశపెట్టారు. లక్ష మందికి తిరుమలలో నిత్యం అన్నదానం జరుగుతోంది. నేడు మనం అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5 లకే అన్నం పెడుతున్నాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. వృద్ధులకు రూ.35లతో పింఛను ప్రారంభించారు. దాన్ని నేను రూ.70 చేశాను. రూ.200 ఉంటే రూ.2000 లకు, ఇప్పుడు రూ.4 వేలకు పెంచాం. పేదలకు ఎన్టీఆర్ పక్కా ఇళ్లను ఇచ్చారు.. అదే బాటలో ఇప్పుడు ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదలతో సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్ల 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తాం. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేశామన్నారు. ఉగాది రోజున 5 లక్షల గృహ ప్రవేశాలు ఉంటాయి. మరో 3 ఏళ్లలో అందరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం అన్నారు. రికార్డులు తారుమారు చేయకుండా ఉండేందుకు ఎన్టీఆర్ ఒకప్పుడు మున్సబ్, కరణం వ్యవస్థను రద్దు చేశారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మళ్లీ ప్రతిపక్షంలోకి రావటానికి సిద్ధంగా లేమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గుజరాత్ స్ఫూర్తితో ఒకే ప్రభుత్వాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి పథంలో ముందుకెళదామని పిలుపునిచ్చారు. అవినీతి సొమ్ముతో మీడియా సంస్థ పెట్టిన పార్టీతో పోరాడాల్సి రావటం మన దౌర్భాగ్యమని చంద్రబాబు మండిపడ్డారు. క్రెడిట్ చోరీ అంటూ సొంత మీడియాలో గ్రీన్ కో, భోగాపురం విమానాశ్రయం, అమరావతి పై విషం కక్కుతున్నారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. తాను ఎక్కడుంటే అక్కడ రాజధాని అంటూ కనీస ఇంగితం లేకుండా జగన్ మాట్లాడుతున్నాడని సీఎం దుయ్యబట్టారు. తాను బెంగుళూరులో ఉంటే బెంగుళూరు, ఇడుపులపాయలో ఉంటే అదీ రాజధాని అవుతుందా అని నిలదీశారు. రాజకీయ ముసుగులో గిల్లికజ్జాలకు పాల్పడుతూ తోక జాడిస్తే ఎక్కడున్నా పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం జాగ్రత్త అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు ఘోరాలు చేస్తే ఉపేక్షి ంచమని వైఎస్సార్సీపీని చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడును శాంతియుత ప్రాంతంగా మార్చి చూపుతామని తెలిపారు. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించి తీరుతామనే నమ్మకం నాకుందని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కొత్త విషయాలు నేర్చుకుంటూ పెట్టుబడులు సాధించేందుకే దావోస్ పర్యటన అని చంద్రబాబు తెలియజేశారు. బాబాయ్‌ని చంపినంత తేలిక కాదు రాష్ట్రంలో నేరాలు చేయటమని సీఎం అన్నారు. త్వరలోనే మరో 700 అన్న క్యాంటీన్లు పెడతామన్న చంద్రబాబు, ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో 200 కు పైగా అన్న క్యాంటీన్లు నడుపుతున్నామని తెలియజేశారు. భౌతికంగా దూరమైనా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. సుపరిపాలనకు సరైన నిర్వచనం చెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు అన్నారు. అన్ని వర్గాలను రాజకీయాల్లోకి తీసుకురావాలని ఆలోచించిన ఏకైక నాయకుడు ఎన్టీఆరేనని సీఎం గుర్తు చేశారు.

# సీఎం చంద్రబాబు దావోస్ పయనం

>> అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్‌టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు.

సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు.దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రోమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ ఏపీ అడ్వాంటేజ్ పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం చైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఈ భేటీకి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హాజరుకానున్నారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీల అనంతరం ఏపీ లాంజ్‌లో నిర్వహించనున్న వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ ప్యానల్ డిస్కషన్‌కు సీఎం హాజరుకానున్నారు. అనంతరం ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ సీఎన్ బీసీ ఇంటర్నేషనల్‌కు కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంక్, అనిల్ మూర్తిలతో సీఎం కొద్దిసేపు సమావేశం అవుతారు. ప్రపంచ ఆర్థిక సదస్సు సెషన్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ లీడర్స్ సమావేశంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ హెలెన్ బడ్లిజెర్ అర్టెడా, రాయబారి ఆండ్రియా రౌబర్‌తో సీఎం చర్చలు జరుపుతారు. అలాగే స్విట్జర్లాండ్ పార్లమెంటు సభ్యుడు, భారత స్విస్ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడు నిక్ గుగ్గర్ సహా ఇతరులతో సీఎం సమావేశం కానున్నారు. అనంతరం ఎన్విడియా ఉపాధ్యక్షుడు కాలిస్టా రెడ్మండ్‌తో సీఎం భేటీ అవుతారు. ఇజ్రాయెల్ ఆర్థిక పారిశ్రామిక విభాగం మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ఎకనామిక్ ట్రేడ్ మిన్ హెడ్ షిర్ స్లడ్కి తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరపనున్నారు. రెండో రోజు సాయంత్రం జేఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ ఎండీ సజ్జన్ జిందాల్, జెఎస్ డబ్ల్యూ సిమెంట్స్, పెయింట్స్ సంస్థల ఎండీ పార్థ్ జిందాల్‌తోనూ సీఎం భేటీ అవుతారు.

అంతర్జాతీయ కంటైనర్ లాజిస్టిక్స్ సంస్థ మోలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్ తో సీఎం ముఖాముఖి సమావేశం అవుతారు. ఈ రెండు సమావేశాలకూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కుడా హాజరు కానున్నారు.

అనంతరం జాన్ కాక్రిల్ సంస్థ గ్రూప్ సీఈఓ జీన్ లక్ మారాంగేతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విజన్ టు వెలాసిటీ డెప్లాయింగ్ ఇన్నోవేషన్ ఎట్ స్కేల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారు. దావోస్‌లో మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. హురైసిస్ చైర్మన్ ఫ్రాంక్ రిచర్ తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్టోఫర్ లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. అనంతరం ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆ తర్వాత ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చా కార్యక్రమంలోనూ సీఎం పాల్గొంటారు.

బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్స్ఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్ లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్ లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం హాజరు అవుతారు. వాతావరణ మార్పులపై ఫైనాన్సింగ్ రీజెనరేషన్ మొబిలైజింగ్ కేపిటల్ పేరిట నిర్వహించే మరో కార్యక్రమంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. మొత్తంగా దావోస్‌లో 36 కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రభుత్వాల మధ్య జరిగే 3 సమావేశాల్లో పాల్గొంటారు. పారిశ్రామికవేత్తలతో 16 వన్ టు వన్ సమావేశాలు జరగనున్నాయి. 9 రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్లీనరీ సెషన్స్‌లో సీఎం పాల్గొంటారు.

సీఎన్బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తారు. పర్యటన తొలి రోజున జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా మీటింగ్‌లో పాల్గొంటారు. జనవరి 22 తేదీన దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని స్విడ్జర్లాండ్ కాలమానం ప్రకారం 2.35 గంటలకు స్వదేశానికి బయల్దేరి రానున్నారు. 23వ తేదీ ఉదయం 8.25 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

# పల్నాడు ప్రశాంతతను చెదరనివ్వం

>> హయాంలో పంట భూములకు నీళ్లు పారుతున్నాయని స్పష్టం చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణకు రాజకీయ రంగు పులిమి తెలుగుదేశం పార్టీపై బురద చల్లేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ కి జగన్ నేతృత్వంలోని వైసీపీ కి మధ్య ఉన్న తేడా ప్రజలకు బాగా తెలుసని అన్నారు. అరాచకాలతో గందరగోళం చేసే పార్టీ వైసీపీ అని ఆరోపించారు. కానీ టీడీపీ అలా కాదన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నందుకే ఆ పార్టీని ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారన్నారు. అయినా కూడా వైసీపీకి బుద్ధి రాలేదని విమర్శించారు. పల్నాడు ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్నఅసత్య ప్రచారాన్ని ఖండిస్తూ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అమరావతి లోని క్యాంప్ కార్యాలయం నుంచి ఆదివారం ఒక వీడియో విడుదల చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్ లతో పల్నాడు ప్రాంతం వల్లకాడు అయ్యిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గురజాల నియోజకవర్గం, మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది ఊరు వదిలి భయంతో పారిపోయారని అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో పిన్నెల్లి గ్రామంలోనే 12 మందిని చంపేశారని, అందులో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ తో ఏర్పడిన గుంటల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా పట్టించుకున్న వాళ్లు లేరని విమర్శించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులు, హత్యా రాజకీయాలు, పల్నాడు ప్రాంతంలో చేసిన గందరగోళాలు అందరికీ తెలుసని మంత్రి గొట్టిపాటి చెప్పారు. బాధితులను పరామర్శించడానికి చంద్రబాబు నాయుడు పల్నాడుకు వెళ్తే అడ్డుకునే ప్రయత్నం చేసిన విషయాన్ని కూడా మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గతంలో ఊరు విడిచి వెళ్లిన వాళ్లందరు తిరిగి ఊళ్లకు వస్తున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పల్నాడు ప్రాంత రైతుల వ్యవసాయ భూములకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. టీడీపీ, చంద్రబాబు ఎలాంటి వారో అందరికీ తెలుసని ఈ విషయాలు కూడా అదే స్పష్టం చేస్తున్నాయన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మొదటి నుంచి సీఎం చంద్రబాబు చెబుతుంటారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రజలందరూ సుఖ, శాంతులతో ఉండాలన్న ఏకైక ధ్యేయంతో., గత 40 సంవత్సరాలుగా చంద్రబాబు పని చేస్తున్నారన్నారు.

**అక్రమ సంపాదన నుంచి పుట్టిందే వైసీపీ:** జగన్ అధికారం చేపట్టిన తరువాత నుంచి పల్నాడుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏ విధంగా హత్యా రాజకీయాలు జరిగాయో ప్రజలు కూడా గమనించాలని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. టీడీపీ నేతలపై దాడులు చేయడమే కాకుండా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు కూడా పంపారన్నారు. అక్రమంగా సంపాదించిన సొమ్ములతో వైసీపీ పార్టీని పెట్టారని మంత్రి ఆరోపించారు. తెలుగోడి ఆత్మ గౌరవం కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా వైసీపీ నేతలకు సిగ్గు రాలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గ్రామాల్లో జరిగిన హత్యలకు రాజకీయ రంగు పూసి, ఎవరు చనిపోతారా.. లబ్ధి పొందుదామని వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని మంత్రి మండి పడ్డారు. వైసీపీ నేతల అనైతిక చర్యలను ప్రజలు కూడా ఖండించాలని మంత్రి గొట్టిపాటి కోరారు.

**ఫ్యాక్షన్ లేని పల్నాడుకు కృషి చేస్తున్నాం:** రాష్ట్రంలో హత్యా రాజకీయాలు, ఫ్యాక్షన్ గొడవలు ఎక్కడ జరిగినా అణచి వేసింది చంద్రబాబు నాయుడు ఒక్కరే అని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పల్నాడు ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. ఈ ప్రశాంతతను భగ్నం చేయడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తే చూస్తూ ఉపేక్షి ంచబోమని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడ హత్యా రాజకీయాలు జరిగినా కూటమి ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి రైతు కుటుంబంలోనూ ఒక ఉద్యోగం ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. ఫ్యాక్షన్ గొడవల పట్ల పోలీస్ శాఖ కూడా కఠిన వైఖరి అవలంబిస్తుందన్నారు. బాధితులకు అండగా ఉంటూనే, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి హెచ్చరించారు.

## అమెరికన్ల మృతికి ప్రతీకారం..
# అల్‌ఖైదా అనుబంధ సంస్థ కమాండర్ హతం

**డమాస్కస్, జనవరి 18:** సిరియాలో తమ పౌరులపై గత నెలలో జరిగిన ఘాతుకానికి అమెరికా ప్రతీకారం తీర్చుకుంది. ముగ్గురు అమెరికన్ల మృతికి కారకుడైన ఉగ్రవాద నాయకుడిని వైమానిక దాడిలో హతమార్చినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ధ్రువీకరించింది. ఈ దాడి ఈనెల 16న వాయవ్య సిరియాలో జరిగింది. సెంట్‌కామ్ వివరాల ప్రకారం ఈ దాడిలో అల్‌ఖైదా అనుబంధ సంస్థకు చెందిన కీలక నేత బిలాల్ హసన్ అల్‌జాసిమ్ హతమయ్యాడు. డిసెంబర్ 13న పాల్మైరాలో జరిగిన దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులు, ఒక అమెరికన్ సివిలియన్ ఇంటర్‌ప్రెటర్ మరణించారు. ఈ దాడికి సూత్రధారి అయిన ఐసిస్ ఉగ్రవాదితో అల్‌జాసిమ్‌కు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

డిసెంబర్ దాడి తర్వాత అమెరికా జరిపిన మూడో ప్రతీకార దాడి ఇది. మేం ఎప్పటికీ మర్చిపోం, వదిలిపెట్టం అని రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ హెచ్చరించారు. సెంట్‌కామ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ మాట్లాడుతూ, మా బలగాలపై దాడి చేసే ఉగ్రవాదులను వెంబడించడంలో మా సంకల్పాన్ని ఈ ఘటన తెలియజేస్తుంది. అమెరికన్లపై దాడులు చేసేవారికి ఎక్కడా సురక్షితమైన ఆశ్రయం ఉండదు. మిమ్మల్ని వెతికి పట్టుకుంటామని అన్నారు. ఆపరేషన్ హాక్‌ఐ స్ట్రైక్ పేరుతో చేపట్టిన ఈ విస్తృత చర్యల్లో భాగంగా సిరియా వ్యాప్తంగా 100కు పైగా ఐసిస్ స్థావరాలు, ఆయుధాగారాలను ధ్వంసం చేసినట్లు సెంట్‌కామ్ పేర్కొంది. గడిచిన సంవత్సరంలో 300 మందికి పైగా ఐసిస్ కార్యకర్తలను పట్టుకోగా, 20 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చినట్లు తెలిపింది. సిరియాలో ఐసిస్‌ను ఎదుర్కోవడానికి, స్థానిక భాగస్వామ్య దళాలకు మద్దతుగా అమెరికా తన సైనిక కార్యకలాపాలను కొనసాగిస్తోంది.

# వడివడిగా కీలక ప్రాజెక్టులు

>> నిరక్ష ్యల్లం చేయకుండా పని చేయాలి. ముఖ్యంగా వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ఈ ఏడాదిలో పూర్తి చేయాల్సి ఉంది. వీటి నిర్మాణం విషయంలో టార్గెట్ పెట్టుకోవాలి. ఇక నల్లమల సాగర్ విషయంలో కేంద్రంతో, పొరుగు రాష్ట్రంతో సంప్రదింపులు జరపాలి. వివాదాలు లేకుండా రెండు రాష్ట్రా లు కలిసి అభివృద్ధి చెందేలా సహకరించుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజె క్టుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. సముద్రంలోకి వృధాగా వెళ్ళే వరద నీటిని రెండు తెలుగు రాష్ట్రాలు వినియోగించుకోవాలన్నదే ఉద్దేశం. అందుకే మేం అభ్యంతరం చెప్పలేదు. వృధాగా పోయే జలాలను వాడుకునేలా రూపొందించిన నల్లమల సాగర్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవ డంతోపాటు పొరుగు రాష్ట్రం కూడా అభ్యంతరం చెప్పకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యాక అవసరమైన పక్షంలో తెలంగాణకు కూడా నీటిని ఇచ్చే పరిస్థితి ఉంటుంది. ఇక ఈ ఏడాది పీపీపీ పద్దతిన వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. సుమారు 290 ప్రాజెక్టులను మొదటి విడతలో చేపట్టాలి. దీనికి కేంద్రం నుంచి సహకారం లభిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పీపీపీ పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయండి. జల్ జీవన్ మిషన్ పనుల్లో వేగం పెంచాలి. 2027 నాటికి ఈ స్కీం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి."అని ముఖ్యమంత్రి తెలిపారు.

**జల్ జీవన్ మిషన్ పనుల్లో వేగం:** వృధాగా పోయే జలాలను వాడుకునేలా రూపొందించిన నల్లమల సాగర్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవడంతోపాటు పొరుగు రాష్ట్రం కూడా అభ్యంతరం చెప్పకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యాక అవసరమైన పక్షంలో తెలంగాణకు కూడా నీటిని ఇచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. ఈ ఏడాది పీపీపీ విధానంలో వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. సుమారు 290 ప్రాజెక్టులను మొదటి విడతలో చేపట్టాలని, కేంద్రం నుంచి సహకారం లభిస్తోందని తేల్చిచెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పీపీపీ పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనుల్లో వేగం పెంచాలని 2027 కి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు. కీలక రంగాలకు సంబంధించిన వివిధ పథకాలను అమలు చేసే అంశాల్లో సాంకేతిక పరమైన అంశాలు ఏమైనా ఉంటే వాటినీ వెంటనే పరిష్కరించుకునే అంశంపై దృష్టిపెట్లాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైన మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం సూచించారు.

**దావోస్ నుంచి వచ్చేలోగా నివేదికలు సిద్ధం చేయండి**

కీలక రంగాలకు సంబంధించిన వివిధ పథకాలను అమలు చేసే అంశంపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయండి. దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత రిపోర్టులు సమర్పించాలి. ప్రణాళికలతోపాటు.. ఆయా పథకాల అమలుకు అధికారులు సిద్ధంగా ఉండడంతోపాటు.. క్షేత్ర స్థాయి యంత్రాంగాన్ని కూడా సిద్ధంగా ఉంచుకోవాలి. అలాగే సాంకేతిక పరమైన అంశాలు ఏమైనా ఉంటే.. వాటిని కూడా వెంటనే పరిష్కరించుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. అవసరమైన మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపండి."అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు సీఎస్ విజయానంద్ సహా ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 'ఆరోగ్యం'లో అవేర్ సేవలు

>> నమోదైన కేసులు వివరాలను కూడా అనుసంధానం చేస్తామని తెలిపారు తద్వారా ప్రాంతాల్లోని పరిస్థితులపై పూర్తి అవగాహన వస్తుందని పేర్కొన్నారు. మాతాశిశు ఆరోగ్యం, సీజేరియన్లు, టీకాలు వేయించుకునే శిశువులు తదితర వివరాలను గ్రామ, సచివాలయాల వారీగా వివరాలు సిద్ధం చేస్తున్నారు. సైక్లోన్ సమయంలో సదరు ప్రాంతాల్లోని హైరిస్క్ గర్భిణులను సురక్షి త ప్రాంతాలకు తరలిం చేందుకు అవేర్ బాగా ఉపయోగపడుతుందని మంత్రి సత్యకుమార్ వివరించారు.

**ఇతర శాఖలతో అనుసంధానం:** ఆర్టీజీఎస్ ఆధ్వర్యంలో నడిచే అవేర్ ప్లాటుఫాం వేదికగా వ్యవసాయ, మత్స్య శాఖలు, పర్యావరణం కాలుష్యం, వాటర్ అండ్ రిజర్వాయర్ మేనేజ్ మెంటు, శాటిలైటు డేటా బేస్డ్ మానిటరింగ్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇతర శాఖలతో అనుసంధానం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఆపరేషన్‌లో ఆదివారం రాత్రి పదిగంటలప్రాంతంలోనే మావోయిస్టులు మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుల్లో మావోయిస్టు కమాండర్ డివిసిఎం దిలీప్ బెద్‌జా, ఎసిఎం మాడ్వి కోసా, మహిలా ఎసిఎం లఖీ మాడ్కమ్, పార్టీ సభ్యుడు రాదాలుగా ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన ఇద్దరినీ గుర్తించాల్సి ఉంది. ఇంద్రావతి రిజర్వ్, నేషనల్‌పార్క్ ప్రాంతాల్లో దిలీప్ చురుకుగా మావోయిస్టు కార్యకలాపాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విస్తృత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తేలింది. డిప్యూటీ సీఎం విజయ్‌శర్మ మాట్లాడుతూ బెద్‌జా లొంగిపోడానికి అవకాశం కల్పించినా తిరస్కరించాడని, పదేపదే హెచ్చరికలు జారీచేసి ఆయుధాలతో లొంగిపోవాని హెచ్చరించినా కూడా లెక్కచేయలేదని, చివరకు ఎన్‌కౌంటర్‌లోప్రాణాలు పోగొట్టుకున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్‌ప్రాంతంలో భారీ సంఖ్యలో ఆయుధాలు, రెండు ఎకె 47 తుపాకులు, ఒక ఇన్సాస్ రైఫిల్, రెండు 303 రైఫిళ్లు, ఆరుగ్రేనేడ్‌లను స్వాధీనంచేసుకున్నారు. మావోయిస్టులు భారీ ప్లాన్‌తో ఉన్నట్లు గుర్తించామని అందుకే నిఘా వ్యవస్థను పటిష్టంచేసి ఆపరేషన్ కొనసాగించినట్లు బీజాపూర్ఎస్పి డా.జితేంద్రయాదవ్ తెలిపారు. బస్తర్‌రేంజి ఐజి సుందర్‌రాజ్ పట్టిలింగమ్ సాయుధదళాల కృషిని ప్రశంసించారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సవాళ్లు ఎదురవుతున్నా డిఆర్జీ, కోబ్రా, ఎస్టీఎఫ్ దళాలు ధైర్యంగా ముందుకుపోయాయరని కొనియాడారు.

# వచ్చే నెల మెగా డీఎస్సీ

>> అవసరమవుతారు. కేవలం ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, విద్యా నాణ్యతను పెంచేలా ప్రణాళికలు వేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 18 తరగతుల వరకు ఎన్సీఈఆర్టీ సిలబస్ బోధించేందుకు కొత్త పుస్తకాలు తీసుకురానున్నారు. డీఎస్సీ పరీక్షలో ఆంగ్ల భాష, కంప్యూటర్ అవగాహనపై ఒక పేపర్ ఉంటుందని ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటివరకు డీఎస్సీ పరీక్ష కేవలం సంబంధిత సబ్జెక్టుపైనే జరిగేది. కానీ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పలు ఉద్యోగపోటీ పరీక్షల్లో ఆంగ్ల భాషకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలోనే టీచర్‌పోస్టుల భర్తీ ప్రక్రియలో కూడా ఆంగ్ల భాషా ప్రావీణ్యంపై ప్రాథమిక స్థాయి పరీక్ష తప్పనిసరి చేయనున్నారు. ఈ మార్పుల వల్ల ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ మరింత పటిష్టంగా మారుతుందని భావిస్తున్నారు. ఈ కొత్త విధానాలు విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# సమాచార హక్కు కమిషనర్ల నియామకం

>> చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాడ సిం హాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నా రు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

19-01-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,ఉత్తరాషాఢ కార్తె
పాడ్యమి రా.2.12
ఉత్తరాషాఢ ఉ.11.50
వర్జ్యం : సా.4.02-5.43
దు.మ.12.41-1.26,
2) మ.2.56-3.41
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** వీసా, పాస్‌ఫోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి. వృత్తి పరంగా అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం:** మీ వారెవరో, మీకు అపకారం చేసేవారెవరో స్పష్టంగా తెలుస్తుంది. తనఖాలు విడిపిస్తారు.

**మిథునం:** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరిగుతుంది. మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది.

**కర్కాటకం:** నమ్మకాలకు తావివ్వకుండా రోటిన్ సంతకాల విషయంలో వ్యక్తిగత బంధుత్వాలకు అతీతంగా వుండండి.

**సింహం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో ఏర్పడిన పరిచయాలను మీకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తారు.

**కన్య :** అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది. సహచర వర్గం కరువవుతారు. ధనలాభం.

**తుల :** వాహనం నడిపేటప్పుడు, మధ్యవర్తిత్వము, వివాదాలు మొదలయిన వాటి విషయవ్యవహారాలలో జాగ్రత్త.

**వృశ్చికం:** అనుకూలాంశాలు ఉంటాయి. కుటుంబ పురోభివృద్ధి సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి.

**ధనుస్సు:** ఇతరుల సలహాలు అతిగా స్వీకరిస్తారు. కానీ మీ మనస్సుకు తోచిన పనులనే చేసారు. వస్త్ర లాభం.

**మకరం:** ప్రయాణాలలో వస్తుభద్రత పట్ల విశేష జాగ్రత్తలు పాటించండి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** సంబంధ బాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి. మిత్రులలో ఏర్పడిన విభేదాలు తొలుగుతాయి.సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్టి సాగిస్తారు.

**మీనం:** కాలానుగుణంగా పరిస్థితులను మార్చుకో గలుగుతారు. చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-01Pg3exHMNWJQE.qxd:19-01Pg3exHMNWJQE.qxd 1/1/02 5:46 AM Page 1



# దుర్గమ్మ ఆలయంలో నేటి నుండి మాఘమాస పూజలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 18, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 19ను మాఘమాసం ప్రారంభం నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈనెల 25, 28, ఫిబ్రవరి 1, 8, 13, 15వ తేదీలలో ప్రత్యేక సూర్య ఉపాసన పూజాదికాలు జరుగుతాయన్నారు. రు.1000ల ఉభయ రుసుము తో దంపతులు పాల్గొనవచ్చున్నారు. అలాగే ఈనెల 23 వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ సందర్బంగా సాయంత్రం 7 గంటల వరకు యూనిఫారం, గుర్తింపు కార్డుతో వచ్చిన విద్యార్ధిని విద్యార్ధులకు ఉచిత దర్శనం ఏర్పాటు చేశామన్నారు. అలాగే వారికి 6వ అంతస్థులో శ్రీ అమ్మవారి ప్రసాదంగా పెన్ను, లడ్డూ ప్రసాదం, శక్తికంకణం, శ్రీ అమ్మవారి ఫోటో అందిస్తామన్నారు. 6వ అంతస్థులో ఉచితంగా 500 మందికి అక్షరాభ్యాసం చేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మవారు జ్ఞానప్రదాయిని శ్రీ సరస్వతి మాతగా దర్శనమిస్తారన్నారు. అలాగే సరస్వతి హోమం నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం



కొండపై భక్తుల రద్దీ



పూజలు నిర్వహిస్తున్న పండితులు

అమావాస్య సందర్భంగా నిర్వహించిన చండీహోమం, సూర్య ఉపాసన సేవలో పెద్ద ఎద్దఎత్తున పాల్గొన్నారు. పూజల అనంతరం శ్రీ స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్ధప్రసాద వితరణ చేశారు.

## సాల్మన్ హత్యపై వినతిపత్రం ఇస్తాం - వెంటనే అపాయింట్‌మెంట్ ఇవ్వండి

### డిజిపికి వైఎస్సార్సీపి లేఖ

**విజయవాడ.జనవరి 18.ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో వైయస్సార్‌సీపీకి చెందిన దళిత కార్యకర్త మంద సాల్మన్ దారుణహత్యపై రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం సమర్పించాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు తమకు సోమవారం (19వ తేదీ)నాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ, వైయస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. ఊరు విడిచి ఎక్కడో తలదాచుకుంటూ, తన భార్యను చూసేందుకు వచ్చిన, వైయస్సార్‌సీపీ దళిత కార్యకర్త మంద సాల్మన్‌ను పిన్నెల్లిలో దారుణంగా ఐరన్ రాడ్లతో కొట్టి హత్య చేశారని, రాష్ట్రంలో పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలకు ఈ ఘటన ఒక ఉదాహరణగా నిలుస్తోందని లేళ్ల అప్పిరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దళితులకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోతోందని, ముఖ్యంగా వైయస్సార్‌సీపీ దళిత కార్యకర్తలు ప్రాణ భయంతో బిక్కుబిక్కు మంటున్నారని ఆయన తెలిపారు. సాల్మన్ హత్య కేసులో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి, బాధ్యులకు తగిన శిక్ష పడేలా చూడాలని డీజీపీని కోరనున్నామన్నారు.

# తిరుపతి దాహార్తి తీర్చిన మహానుభావుడు ఎన్టీఆర్

## టిడిపి మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ

**తిరుమల,జనవరి 18 ప్రభాతవార్త:** తిరుపతిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు. ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం అనంతరం ఘనంగా నివాళులు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు ఆదివారం తిరుపతిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తిరుపతి టౌన్ క్లబ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా నివాళులర్పించారు, ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్న నాయకులు విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి ఎన్టీఆర్ అమర్ రహే జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశం గర్వించదగ్గ విదంగా చాటి చెప్పిన మహానుభావుడు నందమూరి తారక రామారావుని గతంలో తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడితే తెలుగు వాడి గొప్పతనాన్ని దేశం నలుదిశల వ్యాప్తి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. అలాగే తిరుపతి దాహార్తిని తీర్చడానికి తెలుగు గంగను తీసుకొచ్చి తిరుపతి నా దత్త పుత్రిక అన్న మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు అనంతరం శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనునిత్యం తపించే వ్యక్తి ఎన్టీఆర్ అని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆస్తిలో సమాన హక్కులు ఉండాలని కోరుకున్న మహాత్ముడు ఎన్టీఆర్ అని ఆయన అనునిత్యం తెలుగుజాతి గుండెల్లో ఉండిపోతాడని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఓ క్రమశిక్షణ కలిగిన ఆదర్శమూర్తిని ఆయన చూపిన దారిలోని నేటి తెలుగుదేశం పార్టీ పయనిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ఆ దిశలోనే పయనిస్తున్నారని రాష్ట్ర అభిటిడిపి మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మవృద్ధి జ్యేయంగా తపిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ ఓ వ్యక్తి కాదు అని ఓ శక్తి అని కొనియాడారు. అనంతరం యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్ మాట్లాడుతూ రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి పథంలో నిలపడానికి తపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదవాడి ఆకలి తీర్చడంతోపాటు కూడు గూడు గుడ్డ అని నినాదంతో ముందుకు సాగిన మహాత్ముడు ఎన్టీఆర్ అని ఎల్లవేళలా పేదవాడి గుండెల్లో నిలిచే ఉంటాడని అన్నారు.తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ తెలుగు స్వాభిమానానికి ప్రతీక - ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళితెలుగు జాతికి గౌరవం, స్వాభిమానము, రాజకీయ చైతన్యం కలిగించిన మహానాయకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మనం శతశః వినమ్ర నివాళులు అర్పిస్తున్నాము.ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకున్న ప్రజాహిత నిర్ణయాలు, పాలనలో నూతన దిశ



ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

చూపించాయి. ముఖ్యంగా:మండల వ్యవస్థ ప్రవేశపెట్టడంతెలుగు గంగ కాలువ ప్రాజెక్టుమహిళా విశ్వవిద్యాలయం స్థాపమహిళా మెడికల్ కళాశాల స్థాపఆరోగ్య విశ్వవిద్యాలయం మహిళలకు ఆస్థి హక్కు కల్పించడంమద్యపాన నిషేధం అమలురూ.2 కిలో అన్నపూర్ణ పథకం50+ మహిళలకు పింఛన్ పథకంకుడి-డమ కాలువల ఏకీకరజనతా వస్త్రాలు పంపిణీఈ పథకాలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో శాశ్వత మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజల సంక్షేమం, తెలుగు సంస్కృతి మరియు రాజకీయ స్వరాజ్యానికి ఎన్టీఆర్ గారి చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వందలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర పండుగగా కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినం

### - ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ పారేపల్లి డూండీ రాకేశ్

**విజయవాడ,జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించి కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుంది. ఈ నెల 20న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం అని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే సీఎం చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా పెనుగొండలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాన్ని సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. 25 రాష్ట్ర పండుగలను ప్రకటిస్తే వాటిలో మూడు ఆర్యవైశ్యులకు చెందినవే ఉన్నాయి. ఇది కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇచ్చిన గౌరవం. పొట్టి శ్రీరాములు పేరుతో స్మృతివనం నిర్మించాలని సీఎంని కోరగా స్పందించి అమరావతి నడిబొడ్డున 6.8 ఎకరాలను కేటాయించారు. మార్చి 16న పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు ప్రతీకగా 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నాం.

## సంక్రాంతికి రూ.877 కోట్లకు చేరిన మద్యం అమ్మకాలు

**విజయవాడ,జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంక్రాంతి పండుగ సందర్భంగా మద్యం అమ్మకాలు సరికొత్త రికార్డులు సృష్టించాయి. అనుహ్యంగా అమ్మకాలు సాగాయి.కోడిపందెల బరులు,గాన భజనా కార్యక్రమాలో బహిరంగంగానే అడ్డు అద్దుపు లేకుండా సాగిన నేపథ్యంలో పాన ప్రియులు ఫుల్ బాటిల్స్‌కు మందు లాగించేసారు.దాంతో మద్యం అమ్మకాలు రికార్డు స్దాయిలో సాగాయి.,జనవరి 9 నుండి 16 వరకు, కేవలం వారం రోజుల్లోనే రూ. 877 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. సాధారణ రోజుల్లో రోజుకు రూ. 85 కోట్ల అమ్మకాలు జరిగేవి, కానీ పండుగ సీజన్లో ఇవి రెట్టింపు అయ్యాయి.

# వేమన వారసత్వాన్ని గర్వంగా చాటుకుందాం

### - గోరంట్లలో జరిగే వేమారెడ్డి విగ్రహావిష్కరణ వేడుకల్లో కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి

**గోరంట్ల, జనవరి 18 ప్రభాతవార్త** యోగివేమన జయంతిని పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న యోగివేమన విగ్రహావిష్కరణ వేడుకలకు కర్ణాటక రాష్ట్ర రవాణా మరియు దేవాదాయ శాఖ మంత్రి రామలింగారెడ్డి మొదటిరోజు కార్యక్రమాలకు ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటక మంత్రితో పాటు కర్ణాటక రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు వెంకటశివారెడ్డి, జనరల్ సెక్రెటరీ శేఖర్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ గిరీష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హరీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ విగ్రహం వద్దకు వారు చేరుకోగానే మండల రెడ్డి సంఘం నాయకులు సాంప్రదాయబద్ధంగా మేళతాళాలతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో నూతన యోగివేమన విగ్రహానికి మంత్రి రామలింగారెడ్డి పూలు జల్లి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కర్ణాటక ప్రముఖులకు సంఘం నాయకులు రాగి మేకలపల్లి గంగాధర్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి, పద్మనాభరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, గంపల రమణారెడ్డి, చింతా రామచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సమర, నాగభూషణ్‌రెడ్డి, రంగారెడ్డి, ధనుంజయరెడ్డి తదితరులు ముఖ్య అతిథులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా రెడ్డి సమాజం ఏకమైతే అన్ని రంగాల్లో మనం అభివృద్ధి చెందుతామని కర్ణాటక రాష్ట్రంలో అక్కడి రెడ్డి సంఘం విద్యకు ప్రాధాన్యతనిస్తోందని, గత వంద సంవత్సరాలుగా ఎలాంటి ఎన్నికలు



వేమారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కర్ణాటక మంత్రి

లేకుండా రాష్ట్ర కమిటీ ఏర్పడుతోందని ఇదే ఐక్యతకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోడీ దాసోహం కావడం సిగ్గు చేటు : సిపిఐ నారాయణ



**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోడీ దాసోహం కావడం సిగ్గుచేటని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ పేర్కొన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచం ఇప్పుడు ఉద్రిక్త వాతావరణంలో ఉందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన వెనిజులా అధ్యక్షుడును, ఆయన భార్యను కిడ్నాప్ చేయడం అత్యంత బాధాకరమైన చర్యగా అభివర్ణించారు. డ్రగ్స్ సరఫరా నెపంతో వివిధ దేశాలపై అమెరికా దాడులకు తెగపడటం మంచి పరిణామం కాదన్నారు. ట్రంప్ సుంకాల పేరుతో భారీగా భారాలు మోపుతుంటే మోడీ ఎందుకు మోనం వహిస్తున్నారని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రాజధాని అమరావతి కోసం రెండోసారి భూ సమీకరణ మంచిది కాదన్నారు. తొలి విడత భూ సమీకరణలో భూములిచ్చిన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో రైతుల భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కొని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ వారి నోట్లో మన్ను కొడుతుందని చెప్పారు. తెలంగాణలోని ఖమ్మంలో పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు నేడు జరగనున్నాయని, ఈ కార్యక్రమానికి పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యతో తరలిరానున్నట్లు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు తరలి వచ్చే కార్యకర్తలు, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్ల ఏర్పాటు చేశామన్నారు. వందేళ్ల పార్టీ చరిత్రలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతోపాటు ప్రజల జీవన విధానాల్లో ప్రముఖ పాత్ర పోషించినట్లు చెప్పారు. శతాబ్ది ఉత్సవాలు ముగిసిన అనంతరం, మూడు రోజుల పాటు పార్టీ జాతీయ సమితి సమావేశాలు, ప్రపంచ స్థాయి సెమినార్ జరగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ఐదు వామపక్ష పార్టీలు, ఇతర దేశాల నుంచి వివిధ కమ్యూనిస్టు పార్టీల నాయకులు హాజరవుతారని వెల్లడించారు.

# నేడే యోగి వేమన జయంతి వేడుకలు

### వేమన సమాధి ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్‌లో చేర్చాలి: పర్యాటకులు

**అనంతపురం, జనవరి 18, (ప్రభాతవార్త బ్యూరో)** ప్రముఖ సంఘ సంస్కర్త, విశ్వ కవి యోగివేమన జయంతి వేడుకలను ఈ నెల 19 వ తేదీన ప్రభుత్వపరంగా నిర్వహిస్తోంది. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్ల పెంట మండలం కటారిపల్లెలో వేమన సమాధి ఉంది. కటారి పల్లెలో ఉన్న వేమన జీవ సమాధిని సందర్శించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు, అభిమానులు వస్తుంటారు. ఇటీవల శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అట్టహాసంగా నిర్వహించిన నేపథ్యంలో విశ్వ కవి యోగివేమన జయంతి వేడుకలను కూడా ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న విశేషం. కదిరి ప్రాంతంలో ఉన్న ప్రముఖ పర్యాటక కేంద్రం తిమ్మమ్మ మర్రిమాను, ప్రముఖ పుణ్యక్షేత్రం కదిరి లక్ష్మీనరసింహస్వామి, విశ్వకవి, సంఘసంస్కర్త అయిన యోగివేమన సమాధి ఉన్న ప్రాంతాలను ఒక టూరిజం సర్క్యూట్ లోకి చేర్చడంతో పాటు యోగివేమన జీవ సమాధి ఉన్న కటారి పల్లె ను అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పలువురు పర్యాటకులు కోరు కుంటున్నారు. గతంలో టూరిజం శాఖ తరపున పెద్ద భవనాలు, రూములు నిర్మించినప్పటికీ సరైన నిర్వహణ లేకపోవడం, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉండడం తదితర కారణాలవల్ల అభివృద్ధికి నోచుకోలేదు. ఇటీవల కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని విశ్వ కవి యోగివేమన జయంతి నీ ప్రభుత్వపరంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో సీఎం స్పందించి ప్రభుత్వపరంగా వేడుకలు నిర్వహించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.



## తుని, పల్నాడు ఘటనల వెనుక వైసిపి గూండాలు

### - అధికారం కోసం జగన్ శవ రాజకీయాలు : మంత్రి సవిత

**పెనుకొండ, జనవరి 18 ప్రభాతవార్త:** జగన్ ప్రోద్బలంతోనే వైసిపి గూండాలు రెచ్చిపోతున్నారని, పండగపూట తుని, పల్నాడులో జరిగిన హత్యలకు ఆయన వ్యాఖ్యలే కారణమని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకుంటుంటే, వైసిపి గూండాలు మాత్రం రప్పా... రప్పా... అంటూ రాష్ట్రంలో దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నా రన్నారు. పల్నాడులో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణను కూలాలకు ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. తుని నియోజక వర్గం కోట నందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, బిసి నేత లాలం బంగారయ్యను అతి కిరాతికంగా హత్య చేశారన్నారు. దాడులకు, హత్యలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని మంత్రి హెచ్చరించారు. ఆదివారం పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అధికారం కోల్పోవడంతో జగన్ మతిభ్రమించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని, ప్రజలు ఆనందోత్సవాలతో సంక్రాంతి జరుపుకోవడాన్ని చూసి ఓర్వలేకపోతున్నాడన్నారు. హత్య రాజకీయాలకు, శవ రాజకీయాలకు తెర లేపి, వైసీపీ గూండాలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించడానికి కుట్ర పన్నాడని జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

# తిరుమల సమాచారం

## అర్ధబ్రహ్మోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

### - 24 నుండి 26 వరకు ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు
### - 25న ప్రోటోకాల్ విఐపిలకే బ్రేక్ దర్శనం





**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** సరిగ్గా రానున్న ఆదివారం కలియుగవైకుంఠం ఏడుకొండలపై అర్ధబ్రహ్మోత్సవమ్ (రథసప్తమి) వేడుకలకు టిటిడి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. ఒకరోజు బ్రహ్మోత్సవమ్‌లో ఆలయ మాఢవీధుల్లో ఏడువాహనాల వీక్షణకు లక్షలాదిమంది తరలివచ్చే భక్తులకు అన్ని విభాగాలు,శాఖలు సమన్వయంతో స్నేహపూర్వక సేవలందించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈనెల 25వతేదీ ఆదివారం తిరుమలలో రథసప్తమివేడుకలు జరగనున్నాయి. ఆరోజు ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను సమాయత్తం చేస్తున్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నారు. ఆ రోజు భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో అదనపు ఏర్పాట్లు చేశారు. 24వతేదీ నుండి 26వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు.

**- ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** ఆదివారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం,

ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు నిర్వహిస్తారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి: హైకోర్టు న్యాయమూర్తి

**తిరుమల,జనవరి 18 ప్రభాతవార్తప్రతినిధి :** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులందరిపై ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ వేడుకున్నారు. ఆదివారం ఉదయం న్యాయ మూర్తి దంపతులు ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## అందరి అభిమానంతో 'నారీనారీనడుమమురారీ' విజయవంతం

### - శ్రీవారి సేవలో నటుడు శర్వానంద్

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** మంచి చిత్రాన్ని ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని, నారీనారీనడుమమురారీ కథతో విడుదలైన చిత్రం విజయవంతం కావడం ఆనందంగా ఉందని సినీనటులు శర్వానంద్, సాక్షివైద్య తెలిపారు.చిత్రం హిట్ కావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నా మన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన చిత్ర బృందం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాలు సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు చిత్ర బృందానికి స్వాగతం పలికి ప్రత్యేకదర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలోపల శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన నటీనటులను చూడటానికి, ఫోటోలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. స్వయంగా నటుడు శర్వానంద్ ఆలయం ముందు శ్రీవారి సేవకులను పలకరించి వారి సేవలను అభినందించారు.



## తొమ్మిది జిల్లాల పరిధిలో విద్యుత్ సమస్యలపై నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి

**తిరుపతి,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 8712652679చిత్తూరు: 7993147979నెల్లూరు: 08612320427అన్నమయ్య: 9440817449కడప: 08562242457కర్నూలు: 7382614308నంద్యాల: 7382618976 అనంతపురం: 9154790350శ్రీసత్యసాయి: 9963707847 సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కొండపై అరకొర పార్కింగ్ స్థలాలు!

### రోడ్లపైనే భక్తుల వాహనాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి రోజుకు లక్షమంది వరకు భక్తులు...ఐదారు వేలకు పైగా యాత్రికుల వాహనాలు,ట్యాక్సీలు ఇలా తిరుమలకు వస్తున్నాయి. వచ్చిన వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేయాలనేది భక్తులకు తలనొప్పివ్యవహారంగా మారింది. తిరుమలకొండపై ప్రస్తుతం సుమారుగా నాలుగువేల వరకు వాహనాలు పార్కింగ్‌కు అవకాశం ఉంది. ఆ పై వాహనాల సంఖ్య పెరిగితే ప్రధానంగా వరాహస్వామి విశ్రాంతి గృహాలు, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి, వైకుంఠమ్ 2 ప్రాంతాల్లో రోడ్లపైనే భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడం కనిపిస్తుంది. రోజువారీగా తిరుమలకు ఐదారువేలవరకు నాలుగుచక్రవాహనాలు వస్తున్నాయనేది టిటిడి విజిలెన్స్,తిరుమల పోలీసుల సమాచారం. ఇలా వస్తున్న వారిలో అధికశాతంమంది భక్తులు తమిళ నాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, మహా రాష్ట్ర, ఒరిస్సా,కేరళ రాష్ట్రాల నుండి యాత్రికులు పుణ్యక్షేత్రాల సందర్శనపేరుతో తిరు మలకు చేరు కుంటున్నారు. తిరుమలలో ఏటిసి కార్‌పార్కింగ్, ముళ్ళగుంట, పాపవినాశనమ్ మార్గంలో, పాత డిటైప్ ప్రాంతం, కౌస్తుభం ,బాలాజీ నగర్ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఉన్నాయి. ఇక ఏదేని ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు వంటి సమయాల్లో అదనంగాపార్కింగ్ స్థలాలు గుర్తించి వాహనాలను పార్కింగ్ చేయిస్తున్నారు.

19-1 pg4.qxd:19-1 pg4.qxd 1/1/02 5:50 AM Page 1



వార్త

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.

న-ఆస్కార్ వైల్డ్ న

# పులుల సంరక్షణ గణనతో సరి!

ప్రకృతిలో ఉన్న జీవ జాతులు పర్యావరణసమతుల్యతకు దోహద పడతాయన్న విషయం తెలిసిందే. సంచార సరళిలో జీవించే జనాభా, ఎక్కడో దట్టమైన అడవుల్లో కనుచూపు మేరకు చిక్కకుండా తప్పించుకునే జంతు జాతుల లెక్కలు తేల్చాలంటే మామూలుగా అంచనాలకు అందే విషయంకాదు. దేశవ్యాప్తంగా అడవుల్లో సంచరించే పులుల సంఖ్య ఏ మేరకు ఉందో చెప్పనలవికాదు.పర్యావరణానికి పులులకు అవినాభావ సంబంధం ఉన్న విషయం తెలిసిందే. అడవులను రక్షి ంచుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటా యి. ప్రకృతి విధ్వంసంలో భాగంగా అడవులను, కొండ లను ధ్వంసం చేసేక్రమంలో అడవుల్లో దాక్కున్నపులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి!,అంటూ జనం పరుగులు పెడుతున్నారు. అడవులు చక్కగా ఉన్నంతకాలం అవి అక్కడే మనగుడ సాగించా యి. ఒక్క పులులే కాదు.సమస్త జంతుజాలం అడవులను వదిలిపెట్టి రాలేదు.వాటిని సంరక్షి ంచుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి.అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరుకోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుష్యులను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల అస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ప్రజా జీవనాన్ని భయకంపితం చేస్తున్నాయి. కాగా ఇటీవల పులుల పాదముద్రల ఆచూకీ, లేదా పులులు మైదాన ప్రాంతాలలో తిరుగుతున్నాయన్న జాడలు కన్పిస్తున్నాయి. అందుచే ఎక్కడి పులులు ఎక్కడికి వస్తున్నాయో తెలియదు.ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపాదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారం బాగా పెరిగింది.అలా అటవీ అధికారుల లెక్కల ప్రకారంఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త అవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడో బాలో పులుల సంతతి పెరిగిపోవడం. అంతర్గత సంఘ ర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగు పెడుతున్నాయని అంచనా వేసింది. అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు.సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండురాష్ట్రాల సరిహద్దులు దగ్గరగాఉండటం,అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయి.ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షి ంచడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలిక లను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. పులుల సంచా రం పెరగడంతోపాటు అప్రమత్తం అయ్యారు. ఇలా కంటి చూపుకందకుండా పారిపోయే పులుల సంగతి పసి కట్టా లన్నా అవి ఎక్కడ ఉన్నాయో,ఎన్నేసి ఉన్నాయో ఆచూకీ తెలియాల్సిందే. ఆ రోజులు రానేవచ్చాయి. ప్రతి నాలు గేళ్లకు జాతీయ పులుల సంరక్షణ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో నిర్వహించే పులుల గణన కు వేళయింది. ఏదోకాకులు లెక్కల మాదిరి కాకుండా నిర్థిష్టంగా ఎన్నిఉన్నాయో గుర్తించాలదన్న లక్ష ్యంతోపాటు వాటి అవసరాల గురించి కూడా సర్వేలోమినహాయిస్తారు. సాంకేతి కతతో పాటు అడవుల్లో ఉన్న జీవజాలం వాటికి తగిన ఆహారం, దొరకుదల వంటి అంశాలన్నీ ఇప్పటి సర్వేలో తెలుతాయి.జంతుజాలానికి ఆహార భద్రత వంటి అంశాల ప్రాముఖ్యత తదితర గమనించదగిన అన్ని విషయాలు ఇందులో ఇమిడి ఉంటాయి. ఇప్పుదున్నది కేవలం పులుల గణాంక సేకరణకే పరిమితం కాదు. ఇది ఈ ప్రపంచం లోనే అతిపెద్ద వన్యప్రాణుల సర్వే భావించాలి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తు అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతిని పరిరక్షి ం చుకునే క్రమంలో పులులనుకూడా కాపాడుకోవాల్సి ఉంది. ఈ జాతి మనుగడ సాగించేలా పరిస్థితులు కల్పించాలి. పులులను ఉచ్చులో పడేసిచంపడం, కరెంట్ తీగల పెట్ట డంలా చర్యలు తీవ్రంగా పరిగణించాలి. జాగ్రత్తలు తీసు కుంటున్నా వేటగాళ్ల రూపంలో ప్రాణాపాయ పరిస్థితుల ను ఎదుర్కొంటున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ లోప్రత్యేక పరిస్థితులను ఆకళింపు చేసుకుని సర్వే ప్రారంభిస్తున్నారు. ప్రపంచంలోనే అడవుల్లో ఉన్నపులుల జానాభాలో ఎక్కువ భారత్‌లోనే ఉన్నాయని ఇప్పటికే అంచ

పువ్వులోని సువాసన, మనిషిలోని ప్రతిభ ఎంత దాచినా దాగవు.



మెకాలే

మంచివాడు కావాలంటే మంచి మనసుండాలి. అది తనలో ఉండాలే తప్ప మరొకరు ఇచ్చేదికాదు.



సెయింట్ అగస్టిన్

# నైపుణ్యాల పోరులో యువత రాణించాలంటే!

***వికసిత్ భారత్ ప్రవేశపెట్టిన అధిష్టాన్ బిల్లు 2025 ప్రకారం ఉన్నత విద్యలో కొన్ని సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, యూనివర్సిటీలు, టెక్నికల్ సంస్థలు, ఓపెన్ లేదా దూరవిద్యనందించే విశ్వవిద్యాలయాలు ఒకే గొడుగు క్రిందకుతెచ్చి వికసిత భారత్ అధిష్టాన్ పేరుతో వివిధవిద్యా కౌన్సిళ్లను ఒకే లక్ష ్యంతో పనిచేసేలా ప్రతిపాదించింది. ఆయా విద్యా సంస్థలు స్వయంప్రతిపత్తితో వివిధ విభిన్న అంశాలను క్రోడీకరించి యువతకు ఉపకరిం చుకోర్సులను రూపొందించి అమలు చేయడం, పరిశోధనల కు పెద్ద పీట వేయడం, ప్రపంచంలో స్థానికంగా ఉన్న అత్యుత్తమ నమూనాలను ప్రదర్శించి తద్వారా గ్లోబల్, లోకల్ అనే వ్యత్యాసం లేకుండా అర్హులైన అందరికీ అనువైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్గించేలా ప్రణాళిక రచించింది. ఇది ఫలిస్తే భారత దేశం అన్ని రంగాలలోను రాణించి స్వయం సమృద్ధి దిశగా పయనించవచ్చు.***



మల్లాడి శ్రీనగేష్

సి.ఐ.ఐ నివేదిక ప్రకారం 23 దేశాలలో సుమారు 83 మిలియన్ మంది సమర్థత కలిగిన నిపుణుల కొరత ఉందని వెల్లడైంది.ఈ లోటును భర్తీ చేయగలిగితే 2028 సంవత్సరం నాటికి 11.5 ట్రిలియన్ డాలర్ల ఆదాయ వనరులను ప్రపంచ స్థూల స్థూల దేశీయోత్పత్తికి అందించే సామర్థ్యాన్ని సంతరించుకోవచ్చని నివేదిక అంచనా వేసింది. ఇండియా స్కిల్స్ రిపోర్ట్ 2025 ప్రకారం భారత దేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం. 65 శాతం దేశ జనాభా 35 సంవత్సరాల వయసు లోపు వారే.అలాగే దేశ ప్రగతికి, సంపతికి పునాదిరాళ్ళు. కానీ ఉన్న ఉద్యోగ మార్కెట్‌కు యువతకు కలిగియున్న నైపుణ్యాలకు పొంతన లేక సుమారు 45 శాతం మంది డిగ్రీ కలిగిన యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారని నివేదికలు చెబుతున్నాయి. వికసిత భారత్ 2047 నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రధాన భూమిక దేశ యువత, వారి చదువు. నైపుణ్యాల ద్వారానే ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించవచ్చునని దీనికి ప్రభుత్వం వివిధ ప్రభుత్వ ప్రభుత్వేర, ఆయా రంగాలలో రాణించిన సంస్థల భాగస్వామ్యం తప్పనిసరి అనిని మేధావుల అభిప్రాయం. నైపుణ్యం కలిగిన యువత, సిబ్బంది కోసం ప్రపంచమంతా ఎదురు చూస్తోంది. మారుతున్న కాలంతో మెరుగైన విపణిలో పయనించడానికి ప్రస్తుత యువజనం ఉర్రుతలూగుతున్నప్పటికీ కృతిమమేథయే రాబోవు కాలానికి ప్రగతి సూచికయనే మీమాంసలోను, భయంలోనూ ఉండిపోతున్నారు. దేశానికే వెన్నెముక వలె నిలబడి యున్న యువతకు అనువైన, మానవ మేధస్సును మరింత పునరుజీవింపచేయడానికి ఉపకరించే తగిన నైపుణ్యాలను, శిక్షణలు అందించడానికి దోహదపడు సంస్థలను, వ్యవస్థను, కరికుల సంస్కరణలను త్వరిత గతిన ఏర్పరచకపోతే సమర్థవంతమైన శ్రామికశక్తిని సమకూర్చుకోవడం తక్షణ కరవ్యం. గోబల్ స్థాయిలో అవసరానికి కావలసిన సమర్థవంతమైన పనితనంతో నిండివున్న జన శాతం చాలా తక్కువగా కనిపిస్తోందని గోబల్ నివేదికలు వెలడిస్తున్నాయి.సి.ఐ.ఐ నివేదిక ప్రకారం 23 దేశాలలో సుమారు 83 మిలియన్ మంది నెపుణ్యం కలిగిన వ్యక్తుల కొరత ఉందని వెలడైంది. ఈ లోటు త్వరితగతిన నివృత్తి చేయగలిగితే 2028 సంవత్సరం నాటికి 11.5 ట్రిలియన్ డాలర్ల ఆదాయ వనరులను ప్రపంచ స్థూల దేశీయోత్పతికి అందించే సామర్థ్యాన్ని సంతరించుకోవచ్చని నివేదికఅంచనా వేసింది. అంతేకాక భారత్ లాంటి యువభరిత దేశానికి సంకేతాలను అందిస్తూనే వుంది. ఈ అవకాశాలు,ఆశించిన ఫలితాల దృష్ట్యా నైపుణ్యాల మెరుగుదలయనేది అతి అత్యవసరం. ప్రస్తుత తరుణంలో ఒక ప్రత్యామ్నాయం కాదు అనివార్యంగా గుర్తెరగాలి. దీనివల్ల కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడానికి పోటీని ఎదుర్కోవడానికి, వినూత్న ఆవిష్కరణలకు తెరతీయడానికి తద్వారా సుస్థిరాభివృద్ధి దిశగా



ప్రణాళికలు రచించుకోవడానికి మార్గం సుగమమవుతుంది. ఎందుకనగా యూరప్, జపాన్,సౌత్ కొరియా లాంటి దేశాలతో పోలిస్తే భారత దేశంలో యువత శాతం 35 సంవత్సరాలలోపు వయసు కలిగిన వారు సుమారు 65 శాతంగా చెప్పొచ్చు.అంటే దేశంలో యువత నూతన నైపుణ్యాలను అందిపుచ్చుకుంటే నైపుణ్యాలతో కూడిన అనుభవాత్మక విద్య మంచి సంభాషణా చాతుర్యం, సహకారం ప్రతిపాదికతో జట్టు కార్యక్రమాలు వంటి అంశాలను జోడించి వినూత్న విద్యా వ్యవస్థను ప్రోత్సహించాలి. నూతన విద్యా విధానం 2020 ఈ విషయాలకు వెసులుబాటు కల్పించినప్పటికీ ఆచరణలో, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల అధ్యాపకుల ఎంపికలో, మౌలిక వసతుల కల్పనలో,నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లేకపోతే పోటీ ప్రపంచంలోయువత నెగ్గుకు రావడం కష్టతరమే. సాంప్రదాయ రీతి బోధనకు స్వస్తిపలికి కృత్యాధార, డిజిటల్ బోధన, పీర్ లెర్నింగ్, లైబ్రరీ వినియోగం, స్టెమ్ ఆధారిత అనుభవాత్మక విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి. ఈ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపుదలలో ప్రభుత్వాలు తగినన్ని నిధులను వెచ్చించి వారికీ వినూత్న బోధన విధానాలపై ప్రత్యేక శిక్షణలు, సేవ్ ది చిల్డ్రన్ (బాల రక్షా భారత్) వివిధ రాష్ట్రాల్లో ప్రయోగాత్మకంగా సబ్జెక్టు ఉపాధ్యాయుల నైపుణ్యాలను పంచుకోవడానికి, పెంచుకోవడానికి, ప్రయోగాత్మక విద్యను బోధించడానికి ఏర్పరచిన పెడోగోజికల్ ఫోరంలు, స్టెమ్ ఆధారిత విద్య ప్రయోగ ఫలితాల ఆధారంగా ఏర్పరచిన ఉత్సహావంతులైన సబ్జెక్టు ఆధారిత ఉపాధ్యాయుల పెడోగోజికల్ ఫోరమ్‌లను ఏర్పరచడం వారికి తగిన శిక్షణ, అదనపు కోర్సులను నేర్చుకొనే వెసులుబాటు కల్పించడం, క్షేత్ర స్థాయి. అవగాహన ద్వారా తద్వారా ఉపాధ్యాయులకు వృత్తిపరమైన నైపుణ్యాలను అందించి సంసిద్ధపరచడం తప్పనిసరి. మరొక కోణంలోపునాది నుండి నైపుణ్యాలకు తగిన కరికులం,అమలుకు కార్యాచరణ సరిపడినంత వసతుల,అధ్యాపకుల నియామకం, వారికి నిరంతర శిక్షణా తరగతులతో నైపుణ్యాల మెరుగుదల నిరంతర మూల్యాంకనం,పునఃశిక్షణ వంటి కార్యక్రమాలతో యువతకు జవసత్వాలు నింపే, గౌరవప్రదమైన ఉపాధి దొరికే అవకాశాలకు శీకారం చుట్టాలి. అంతేకాదు అందుబాటులో వున్న అవకాశాల గురించి పూర్తి సమాచారాన్ని అందించడానికి తగిన ఏర్పాట్లు చైతన్య కార్యక్రమాలతో యువతను మేల్కొల్పడం, కౌన్సిలింగ్ వంటి ప్రక్రియలతో మార్గదర్శకత్వాన్ని కూడా అందించడం ప్రభుత్వ ప్రధాన భూమికగా గుర్తించాలి.అందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రణాళికలు రచించి యువత భవితకు భరోసా కల్పించాలి.ఈ అంశాలనే పరిగణనలోకి తీసుకొని ఈమధ్యకాలంలో వికసిత్ భారత్ ప్రవేశపెట్టిన అధిష్టాన్ బిల్లు 2025ప్రకారం ఉన్నత విద్యలో కొన్ని సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, యూనివర్సిటీలు, టెక్నికల్ సంస్థలు, ఓపెన్ లేదా దూరవిద్యనందించే విశ్వ విద్యాలయాలు ఒకే గొడుగు క్రిందకుతెచ్చి వికసిత భారత్ అధిష్టాన్ పేరుతో వివిధవిద్యా కౌన్సిళ్లను ఒకే లక్ష ్యంతో పనిచేసేలా ప్రతిపాదించింది. ఆయా విద్యా సంస్థలు స్వయంప్రతిపత్తితో వివిధ విభిన్న అంశాలను క్రోడీకరించి యువతకు ఉపకరిం చుకోర్సులను రూపొందించి అమలు చేయడం, పరిశోధనల కు పెద్ద పీట వేయడం, ప్రపంచంలో స్థానికంగా ఉన్న అత్యుత్తమ నమూనాలను ప్రదర్శించి తద్వారా గ్లోబల్, లోకల్ అనే వ్యత్యాసం లేకుండా అర్హులైన అందరికీ అను వైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్గించేలా ప్రణాళిక రచించింది. ఇది ఫలిస్తే భారత దేశం అన్ని రంగాలలోను రాణించి స్వయం సమృద్ధి దిశగా పయనించవచ్చు.

# నదుల ఒడ్డునే వర్థిల్లుతున్న దేశ రాజధానులు

అన్నవరపు బ్రహ్మయ్య

ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల రాజధానులు నదుల ఒడ్డునే కొనసాగుతున్నాయి. బ్రిటన్ రాజధాని లండన్ నగరం థేమ్స్ నది ఒడ్డున, అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి. పొటమ్యాక్ నది ఒడ్డున, ఆస్ట్రేలియా రాజధాని నగరం డార్లింగ్ నది ఒడ్డున, బ్యాంకాక్ రాజధాని థాయ్‌లాండ్ దావో ఫరయా అనే నది ఒడ్డున, ఇరాక్ రాజధాని బాగ్దాద్ నగరం టిగ్రీస్ నదిఒడ్డున వున్నాయి. అంతెందుకు మనదేశ రాజధాని న్యూఢిల్లీ యమునా నది ఒడ్డున, హైదరాబాద్ నగరం మూసీ నది ఒడ్డున వున్నాయి. ఒక చారిత్రికంగా చూస్తే నైలు నది నాగరికత, సింధూనది నాగరికత, అమెజాన్ నది ప్రవాహ ప్రాంతాలలో వర్థిల్లిన నాగరికతలుఎంత ఉన్నతమైనవో చెప్పనవసరం లేదు. నిజం చెప్పాలంటేఅమరావతిలో ప్రస్తుతం సెక్రటేరియట్,హైకోర్టు భవనాలు కృష్ణా నదికి దాదాపు 8 నుంచి 10 కి.మీ. దూరంలో వున్నాయి. నదీగర్భం, నది ఒడ్డు. నదీ పరివాహక ప్రాంతం అనడానికి కూడా వీలులేదు. ఇంకా చెప్పాలంటే సెక్రటేరియట్ నిర్మిస్తున్న ప్రాంతంలో 20గ్రామాలలో ప్రజలు కొన్ని వందల సంవత్సరాలు జీవిస్తున్నారు. అసలు కాశీ నగరం గంగా నది ఒడ్డున, విజయవాడ నగరం కృష్ణానది ఒడ్డున, రాజమండ్రి గోదావరి నది ఒడ్డున వుంది. అసలు భారతదేశంలో గంగా, కృష్ణా,గోదావరి, పెన్నా వంటి నదుల పరివాహక ప్రాంతాలలో వేల గ్రామాలలో ప్రజలు జీవిస్తున్నారు. ఈస్థితిలో రాజధాని అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులుజగన్మోహన రెడ్డి 'నదీ గర్భంలో రాజధాని' అంటూ చేసిన వ్యాఖ్యాలు ఆయన అజ్ఞానాన్ని తెలియచేస్తోందా? లేక తాము బీడుపెట్టాలని భావించిన అమరావతి ప్రాంతం రోజుకో తీరుగా వృద్ధి చెందడాన్ని చూపి ఓర్వలేక చిత్తచాపల్యంతో వ్యవహారిస్తున్నట్టుగా వుంది. అయితే రాజధాని అమరావతికి జగన్మోహనరెడ్డి వ్యతిరేకం కాదంటూ ఆ పార్టీ నాయకులు ప్రజలను అమాయకులనుకొని తప్పును కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేయడం వింతగా వుంది. జగన్ రాజధానిగా అమరావతి పనికి రాదంటూ స్పష్టంగా ప్రకటించిన తర్వాత కూడా ప్రజల చెవిలో పూలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ స్థితిలో అసలు నదీ పరివాహక ప్రాంతం, నది ఒడ్డు, నది గర్భం అనే పదాలకు జగన్మోహనరెడ్డికి అవగాహన వుందో లేదో.. అర్థం కావడం లేదు. ఒకవేళ అవగాహవున్నా ప్రజలు తాను ఏదీమాట్లాడితే అదే నిజమనుకొంటారనే భావనతో వున్నారో అర్థం కావడం లేదు. ఒకవైపు జగన్మోహన్ రెడ్డి నదీ గర్భంలో నిర్మాణాలు చేయడం నిబంధనలకు విరుద్ధం, ఈ విషయంలలో సుప్రీమ్ కోర్టు కల్పించుకోవాలని, ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అక్కడే రాజధాని, అయినా రాజ్యాంగంలో రాజధాని ప్రస్తావనే లేదంటూ ఆయన స్పష్టంగా చెప్పారు. అయితే జగన్ వ్యాఖ్యలతో వైఎస్‌ఆర్ కాంగ్రెస్పట్ల ప్రజలలో పెల్లుబికిన వ్యతిరేకత గుర్తించిన ఆ పార్టీ సర్వశాఖల మంత్రిగా చెలామణి అయిన నేత తాజాగా సమర్థించడం నూతన సంవత్సరం జోక్గాఅనిపిస్తోంది. రాష్ట్రవిభజన అనంతరం నూతన రాష్ట్రంలో తొలిగా 2014లో జరిగిన అసెంబ్లీ సమావేశంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ అమరావతిలో రాజధానికి అంగీకరిస్తున్నామని, రాజధాని నిర్మాణానికి కనీసం 30 వేల ఎకరాలు కావాలని జగన్ స్వయంగా ప్రకటించారు.అంతేకాకుండా 2019లో జరిగిన ఎన్నికలకు ముందు కొందరు నేతలుతమ నాయకుడు జగన్మోహనరెడ్డి రాజధాని పరిధిలోనే ఇల్లు కట్టుకొన్నారని, తాము అధికారంలోకి వస్తే రాజధానికి భూమిలిచ్చిన రైతులకు మరింత మేలైన సదుపాయాలిస్తామని ప్రచారం చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాతఏడాది కూడా గడవకుండానే మూడు రాజధానులంటూ అసెంబ్లీలో తీర్మానం చేయడం, అమరావతి ఉసురు తీయడానికి చేసిన ప్రయత్నం, దాదాపు నాలుగేళ్లపాటు రాజధాని ప్రాంత రైతులుచేసిన ఉద్యమాలను తెలివిగా మరచిపోయినట్టుగాప్రవర్తించారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన భోగాపురం విమానాశ్రయానికి తానే శంకుస్థాపన చేశానని, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ తన వల్లనే వచ్చిందని జగన్మోహనరెడ్డి చెప్పు కొంటున్న ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడంలేదు. తాజాగా వెలిగొండప్రాజెక్ట్ చంద్రబాబు నాయుడు కారణంగానే నిర్మాణంఆగిపోయిందని చెప్పిన కొన్ని గంటలలోనే తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి మాట్లాడు తూ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా తామే కోర్టుకు వెళ్లి స్టేతీసుకు వచ్చామని ప్రకటించారు.దాంతో జగన్ అబద్ధాలు చెబుతున్నారనిసామాన్యులకు కూడా అర్థం అవుతోంది. అంతేకాకుండా కలియుగ వైకుంఠంగా భావించే తిరుమలేశుని లడ్డుప్రసాదంలోకృత్రిమ నెయ్యి వాడటం, పరకామణిలో చోరికి పాల్పడిన ఉద్యోగికి మద్దతు తెలియచేయడం వంటి కారణాలవల్ల తటస్థంగా వున్న హిందువులు వైఎస్‌ఆర్సిపికి దూరమయ్యారు, ఈ స్థితిలో పార్టీ బతికిబట్ట కట్టే అవకాశంలేదని భావిస్తున్నారు. ఇది చాలదన్నట్టుగా ప్రజారాజధాని అమరావతిపై మళ్లీవిషం కక్కడంతో ఓడిపోయిన దగ్గరనుంచి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ నేతలు అధికారుల ను బెదిరించడమే విధానంగా పెట్టుకొన్నట్టు కనిపిస్తోంది. ఇదేసమయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో ప్రజావ్యతిరేకమైన నిర్ణయాలు వుంటే వాటిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి రద్దుచేసే అధికారం సహజంగానే వుంటుంది. కానీ తాము అధికారంలోకి వస్తే అనుమతులు అన్ని రద్దుచేస్తామంటూ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చేవారిని కూడా బెదిరించడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

# సినిమా టిక్కెట్ ధరలు క్షేత్రస్థాయిలో దోపిడీలా?

దిడ్డి శ్రీకాంత్

సినిమా అంటే తెలుగు వారికి ఒక ఎమోషన్. ఆ ఎమోషన్‌ను క్యాష్ చేసుకునే క్రమంలో టిక్కెట్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సినిమా ఇప్పుడు కేవలం వినోదం మాత్రమే కాదు, అదొక ఖరీదైన వ్యసనంగా మారిపోయింది. ఒకప్పుడు సామాన్యుడికి అతి తక్కువ ఖర్చుతో దొరికే ఏకైక ఉపశమనం సినిమా. కానీ నేడు, థియేటర్ గడప తొక్కాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో సినిమా టిక్కెట్ల ధరల పెంపు, ప్రభుత్వ జీవోలు (బీవీ), పైరసీ వెబ్‌సైట్ల పట్ల ప్రజల మొగ్గు వంటి అంశాలు సమాజంలో ఒక లోతైన చర్చకు దారితీస్తున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ అంటేనే థియేటర్ల వద్ద సందడి, స్టార్ హీరోల భారీ బడ్జెట్ సినిమాల జాతర అయితే ఈ ఏడాది వినోదం సామాన్యుడికి మరింత భారం అయింది. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తెలంగాణలో ఈ సమస్య తీవ్రరూపం దాల్చింది. గతంలో సినిమా టిక్కెట్ల ధరల పెంపును, బెనిఫిట్ షోలను అడ్డుకుంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ఇటీవల డివిజన్ బెంచ్ స్టే విధించింది. ప్రభుత్వాలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సంక్రాంతి బరిలో ఉన్న భారీ చిత్రాల నిర్మాతలు టిక్కెట్ రేట్లు పెంచుకోవడానికి, స్పెషల్ షోలు వేసుకోవడానికి మార్గం సుగమమైంది. ఒక నలుగురు సభ్యులున్న మధ్య తరగతి కుటుంబం సినిమాకు వెళ్లాలంటే, టిక్కెట్ల కోసం కనీసం రెండు వేల రూపాయలు, మరి కొంత స్నాక్స్, పార్కింగ్ కోసం ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇంత మొత్తం ఖర్చును ఒక పూట వినోదం కోసం నెలవారీ బడ్జెట్‌లో కోత పెట్టాల్సి వస్తోంది. ఇది వారిపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపుతోంది. ఈ అధిక ధరల కారణంగా, చాలా కుటుంబాలు థియేటర్లకు వెళ్లడం మానేసి, పైరసీ సైట్లకు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు లేదా టీవీలకు పరిమితమవుతున్నాయి. ఓటీటీలు పైరసీ వైపు ప్రేక్షకులు మొగ్గు చూపడం వల్ల దీర్ఘకాలంలో చిత్ర పరిశ్రమకే నష్టం! ఈ బెనిఫిట్ షోల నిర్వహణ, టిక్కెట్ల ధరల వివాదానికి ఏడాది క్రితం హైదరాబాద్‌లోని ప్రముఖ థియేటర్‌వద్ద జరిగిన తొక్కిసలా ఘటన నిదర్శనంగా నిలిచింది. విడుదల సందర్భంగా నెలకొన్న పరిస్థితి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా ఉండే ధరలకు భిన్నంగా, అభిమానుల ఆనందాన్ని, హైప్‌ని సొమ్ము చేసుకునేలా టిక్కెట్ల ధరలను ఇష్టానుసారంగాపెంచేశారు. అభిమానుల అతి ఉత్సాహం, ఆనందం ఒకవైపు ఉంటే.. ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని థియేటర్ యాజమాన్యాలు, డిస్ట్రిబ్యూటర్లు చేస్తున్న వ్యాపారంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఇష్టానుసారం ప్రదర్శించిన బెనిఫిట్



షో, స్టార్ల హైప్, అభిమానుల వెర్రి ఆనందం విపరీత పరిణామాల కారణంగా జరిగిన సినిమా తొక్కిసలాట ఘటనలో ఓ మహిళా అక్కడికక్కడే మృతి చెందగా, ఆవిడ కుమారుడు తీవ్ర అస్వస్థతతో ప్రాణాల నుండి బయటపడ్డాడు. ఈ సమస్య కేవలం సినిమా పరిశ్రమకే పరిమితం కాలేదు. దీని తీవ్రత ప్రభుత్వాన్ని కూడా కదిలించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ఈ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తమ ప్రయోజనాల కోసం సినిమా టిక్కెట్ల రేట్లు పెంచి ప్రేక్షకులను దోచుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు.ముఖ్యంగా టిక్కెట్ల పెంపు, బెనిఫిట్ షోల పేరిట జరుగుతున్న దోపిడీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పిన మాటలు ఒక ఆశాజనక మార్పుగా కనిపించాయి. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ఇంకా అలాగే ఉంది. ప్రభుత్వం గతంలో రేట్లు పెంచవద్దని అసెంబ్లీ సాక్షి గా హెచ్చరించినా, తాజాగా సినిమాలకు ఇచ్చిన ధరల పెంపు ఉత్తర్వులు ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనం! ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతులు పొంది రేట్లు పెంచుతున్న క్రమంలో, అది కేవలం బడా నిర్మాతలకే లాభం చేకూరుస్తోందనే ఆరో పణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సగటు అభిమానిపైరసీ వైపు మొగ్గు చూపుతున్నారు. థియేటర్లలో టిక్కెట్ రేట్లు భరించలేనంతగా పెరగడం వల్లే సామాన్యులు ఉచితంగా సినిమాలు అందించే పైరసీ సైట్ల వైపు మొగ్గు చూపుతున్నా రు. ఇటీవల ఉచితంగా సినిమాలు అందించే అడ్మినిస్ట్రేటర్ అరెస్ట్ అయినప్పుడు, సోషల్ మీడియాలో నెటిజన్లు అతనికి మద్దతు తెలపడం చర్చనీయాంశమైంది.'వందల రూపాయల టిక్కెట్ కొనలేని మాకు ఉచిత వినోదం అందించిన వాడు నేరస్తుడా?' అనే ప్రశ్నే అక్కడ వినిపించింది. ఇది వ్యవస్థ వైఫల్యానికి ఒక సంకేతం. చట్టపరంగా పైరసీ తప్పు అయి నప్పటికీ, అధిక ధరలు సామాన్యుడిని ఆ వైపు నెడుతున్నా యనేది నగ్న సత్యం. ఇది ఒక రకంగా సినిమా పరిశ్రమకు ప్రభుత్వాలకు చెంపపెట్టు. ప్రేక్షకుడు పైరసీని ప్రేమిస్తున్నా డంటే, దానర్థం సినిమా పరిశ్రమ సామాన్యుడికి దూరం అవుతోందనే కదా?! సినిమా బెనిఫిట్ షోలు, టిక్కెట్ల ధరల సమస్యకు తక్షణమే ఒక శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉంది. పెద్ద సినిమాలు వచ్చినప్పుడు ప్రభుత్వం జీవోలు ఇచ్చి రేట్లు పెంచడానికి సహకరించడం కాకుండా, కనీస ధరలను నియంత్రించాల్సిన బాధ్యత తీసుకోవాలి.అదే సమయంలో, సినిమా పరిశ్రమ కూడా సామాన్య ప్రేక్ష కుడి జేబుకు చిల్లు పడకుండా, అందరికీ అందుబాటులో ఉండేలా టిక్కెట్ల ధరలను నిర్ణయించాలి. అప్పుడే సినిమా పరిశ్రమ మనుగడ సాగుతుంది, ప్రేక్షకుల ఆదరణ నిలబడుతుంది. కేవలం 'స్టార్‌డమ్' పేరుతో థియేటర్లలో దోపిడీ కొనసాగితే, భవిష్యత్తులో థియేటర్లు ఖాళీగా ఉండి, ప్రజలు పైరసీ వెబ్ సైట్ల వైపే చూస్తారు.ఇప్పటికైనా ప్రభుత్వం, పరిశ్రమ కలిసి కూర్చుని, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుని,

# ప్రజావాక్కు



## ఇతర దేశాల జోక్యమెందుకు?

**ఇరాన్‌లో** కొన్ని సామాజిక సమస్యల మీద అంతర్యుద్ధం కొన్ని ఏళ్ళుగా జరుగుతున్నాదిఆదేశానికి సంబంధించిన విషయం.ఇతరదేశాల జోక్యం ఎంతవరకంటే శాంతి పునరుద్ధరణ చేయుమని సలహాయివ్వడం వరకే. ఇంకా ఇతర కారణాలు చెప్పి ఇరాన్‌మీద అమెరికా కాలుదువ్వుతోంది. అక్కడ పరిపాలకుల నిరకుశత్వానికి విసిగి వేసారి బహిరంగ ప్రదేశానికి వచ్చి నిరసన తెలుపుతున్న వందలాది మందినిసైనికులు తుపాకి బుల్లెట్లకు బలియివ్వడం ఘోరమైన నేరం.అమెరికాతో యుద్ధానికైనాచర్చలకైనా సిద్ధమని ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది.నోబెల్ శాంతి బహుమతి కోసం తపించిపోతున్న ట్రంప్ రానురాను యుద్ధోన్మాదిగా రూపాంతరం చెందుతున్నారనిపిస్తోంది.

- ఎన్.రామలక్ష్మీ, సికింద్రాబాద్

## చర్యలు చేపట్టాలి

**ఇటీవల** తాజాగా సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ప్రయాణాలు విపరీతంగా పెరిగిన కారణంగా, స్లీపర్ రిజర్వేషన్ దొరకని వారు ఆర్డినరీ బోగీలలో పూర్తిగా పెట్టే నిండి ఏమాత్రంకదిలే చోటులేని పరిస్థితి ఎదుర్కొన్నారు. దక్షి ణ మధ్య రైల్వే 12 జనసాధారణ అన్రెసర్వ్ రైళ్ళను విజయవాడ నుండి విశాఖకు నడిపారు. ఇది చాలా మంచిది. తాత్కాలికంగా పెట్టిన వీటిలో కొన్ని కొనసాగితే పాసింజర్ రైళ్లతో పాటు సాధారణ ప్రయాణీకులు తక్కు వ ఖర్చుతో వారి గమ్యం చేరుకోవడానికి అదనపు అవకా శం దొరుకుతుంది. రైల్వే ఉన్నతాధికారులు వారి పరిధి లో చర్యలు చేపడితే సాధ్యం కావొచ్చు.

- బొల్లోజు మేఘానాదం, విశాఖపట్నం

## స్టార్టప్ వ్యవస్థకు కొత్త దిశ

ప్రభుత్వ ప్రధానపారిశ్రామికోత్పత్తి ప్రోత్సాహక కార్యక్రమం పదేళ్ల మైలురాయిని చేరుకున్న ఈ సమయంలో, భారతదేశంలోని నూతన వ్యాపార వ్యవస్థను తిరిగి పరిశీలించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. 2016లో కొన్నివందల నూతనసంస్థలతోమొదలైన ఈ ప్రయాణం, నేడు లక్షల సంఖ్యలో నూతన వ్యాపార యత్నాలకు విస్తరించింది. ఈవ్యవస్థ కోట్లాదిఉపాధి అవకాశాలను సృష్టించి, ప్రపంచంలో అగ్రగణ్య స్థానాన్ని సంపాదించింది. ఈ విజయంతోనే తృప్తిపడడం భవిష్యత్తుకు హానికరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## చలాన్.. ఖాతా ఖాళీ!

ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలు చర్చకు వస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన ట్రాఫిక్ చలాన్ల ఆటోడెబిట్ విధానం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వెంటనే వాహన యజమాని బ్యాంకుఖాతా నుంచి జరిమానా స్వయంచాలకంగా డెబిట్ చేయాలన్నది ఈ ఆలోచన సారాంశం.ఈ విధానానికి మద్దతు ఇచ్చేవారు, ప్రస్తుతం చలాన్లు పడినా వాటిని పట్టించుకోని పరిస్థితి ఉందని, రాయితీలు-డిస్కౌంట్ల వల్ల నిబంధనలకు విలువ తగ్గిందని అంటున్నారు. ఆటో డెబిట్ అమలైతే ఉల్లంఘనలు తగ్గుతాయనీ, ట్రాఫిక్ క్రమశిక్షణ పెరుగుతుందనీ వారు భావిస్తున్నారు.సాంకేతికత ఆధారంగాపాలనను కఠినంగా చేయాలన్న ప్రభుత్వ ఉద్దేశంలో ఇది భాగమేనని కూడా చెబుతున్నారు. అయితే ఈ ప్రతిపాదనపై అభ్యంతరాలు కూడా లేకపోలేదు. ప్రజల అనుమతి లేకుండా బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు తీసుకోవడం సరైనదేనా?

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## సామాజిక రుగ్మతలను అరికట్టాలి

**జంతు** హింస నిరోధక చట్టం 1960, ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 అమలులో ఉన్నప్పటి కోళ్ల కాళ్లకు పదునైన కత్తులు కట్టి సంక్రాంతి పండుగ దినాల్లో లక్షల్లో ఆ మాటకొస్తే కోట్లలో పందేలు కట్టి కోడి పందేలు ఆడటం కొన్ని దశాబ్దాలగా ముఖ్యంగా ఆంధ్రాజిల్లాలలో జరుగుతూ ఉంటాయి.ఈ జాడ్యం మొదట భీమవరంలో ప్రారంభమై దాదాపు అన్ని జిల్లాలకు వ్యాపించింది.ఇతర దక్షి ణాది రాష్ట్రాలవారు కూడా ఆంధ్ర జిల్లా లకు చేరి ఈ క్రూరఆటలో పాల్గొంటారు. రాజకీయ నాయ కులు పాల్గొనే ఈ ఆటలను పోలీసుల బందోబస్తుతో జరుగు తుండడం విశేషం. చట్టాలు మార్చినా అనేక సామాజిక రుగ్మతలను అరికట్టలేకపోవడం మిక్కిలి విచారకరం.

- డా.ఎన్.ఎస్.ఆర్.మూర్తి, సికింద్రాబాద్

## నూతన విద్యావిధానం అవసరం

ప్రధాన మంత్రి నరేంద్రమోడీమెకాలే విద్యా విధానాన్ని 2035 నాటికి భారతదేశం నుండి పూర్తిగా తొలగించాల నే సంకల్పం వ్యక్తం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పవచ్చు. ఇదిభారతఆత్మగౌరవాన్నిపునరుద్ధరించేసాహసోపేతప్రయత్నం. ఇప్పటి ప్రపంచం టెక్నాలజీ ఆధారంగా వేగంగా మారిపోతోంది.అందువలన ప్రపంచధోరణికి అనుగుణంగా మన విద్యా విధానాన్ని మలచడం అవసరం.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

19-1Pg5.qxd:19-1Pg5.qxd 1/1/02 5:51 AM Page 1



# ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ ఇక గద్దె దిగవలసిందే : ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 18:** ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఇరాన్ ప్రజలపై దాడులు జరుగుతున్నాయన్నారు. అక్కడ కొనసాగుతోన్న హింసకు ఖమేనీనే కారణమని ఆరోపించారు. నాయకుడి స్థానంలో ఉన్న ఖమేనీ వేలాది మంది ప్రజలను చంపుతూ.. తన దేశాన్ని తనే నాశనం చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజలు ఆయనకు నాయకత్వం కట్టబెట్టింది ఇటువంటి భయాలు, మరణాలు సృష్టించడానికి కాదని అన్నారు. ఇంతమంది ప్రాణాలు తీసిన సుప్రీం లీడర్ ఇరాన్‌ను పాలించడానికి అనర్హుడని పేర్కొన్నారు. ఇక ఆయన అధికారం నుంచి దిగిపోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇరాన్‌కు కొత్త నాయకుడిని ఎన్నుకోవాలని ఆ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్‌లో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఖమేనీ ఆరోపించిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. శనివారం ఖమేనీ మాట్లాడుతూ.. దేశంలో నిరసనలకు మద్దతిచ్చిన ట్రంప్‌ను నేరస్థుడిగా పరిగణిస్తున్నామన్నారు. నిరసనల్లో పాల్గొన్న వారు అమెరికా కోసం పనిచేసిన వారేనని తెలిపారు. ఇరాన్‌ను అణచివేయడం, ఆధిపత్యం చలాయించడమే లక్ష్యంగా ఈ కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు.

**ఆందోళనలు కొనసాగించండి : యువరాజు రెజా పహ్లావి**

ఇరాన్‌లో కొనసాగుతోన్న నిరసనలు మరింత తీవ్రం చేయాలని ప్రవాసంలో తలదాచుకున్న ఆ దేశ యువరాజు రెజా పహ్లావి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలంతా వీధుల్లోకి వచ్చి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయాలన్నారు. ఇరాన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అండగా ఉంటారని పేర్కొన్నారు. మరోవైపు ఆ దేశంలో కొనసాగుతోన్న హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకు 3 వేలకుపైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి.

# గాజా బోర్డ్ ఆఫ్‌పీస్ సభ్యత్వానికి రూ.9087కోట్ల ఫీజు!

**వాషింగ్టన్, జనవరి 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన గాజా బోర్డ్ ఆఫ్ పీస్‌లో సభ్యత్వం పొందాలంటే దేశాలు 1 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ. 9,087 కోట్లు) చెల్లించాల్సి ఉంటుందంటూ వచ్చిన వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే ఈ ఆరోపణలను వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. ఈ నివేదికలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, బోర్డులో చేరడానికి ఎలాంటి కనీస సభ్యత్వ రుసుము లేదని స్పష్టం చేసింది. ఈ బోర్డుకు సంబంధించిన ముసాయిదా చార్టర్‌లో ఈ విషయం ప్రస్తావించారు. బోర్డుకు తొలి ఛైర్మన్‌గా ట్రంప్ వ్యవహరిస్తారని, సభ్యులను ఆహ్వానించే అంశంపై ఆయనే తుది నిర్ణయం తీసుకుంటారని అందులో ఉంది. చార్టర్ అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోగా 1 బిలియన్ డాలర్లకు పైగా నగదు నిధులను అందించే దేశాలకు మూడేళ్ల సభ్యత్వ కాలపరిమితి వర్తించదని, వారికి శాశ్వత సభ్యత్వం లభిస్తుందని ఆ ముసాయిదాలో పేర్కొన్నట్టు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. ఈప్రచారంపై స్పందించిన వైట్ హౌస్ "ఇది తప్పుదోవ పట్టించేది. శాంతి బోర్డులో చేరడానికి కనీస సభ్యత్వ రుసుము లేదు" అని పేర్కొంది. "శాంతి, భద్రత, శ్రేయస్సు పట్ల లోతైన నిబద్ధతను ప్రదర్శించే భాగస్వామ్య దేశాలకు శాశ్వత సభ్యత్వం అందించేందుకే ఈ నిబంధన" అని వివరణ ఇచ్చింది. ట్రంప్ ఈ బోర్డు సభ్యుల వివరాలను ప్రకటించారు. ఇందులో తన అల్లుడు జారెడ్ కుష్నర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, వ్యాపార భాగస్వామి స్టీవ్ విట్కాఫ్ వంటి అత్యంత సన్నిహితులకు చోటు కల్పించారు. గాజాలో భద్రతను పర్యవేక్షించి, హమాస్ స్థానంలో కొత్త పోలీస్ దళాన్ని ఏర్పాటు చేసేందుకు ఖఅంతర్జాతీయ స్థిరీకరణ దళం ఏర్పాటు చేసి, దానికి యూఎస్ మేజర్ జనరల్ జాస్పర్ జెఫర్స్‌ను అధిపతిగా నియమించారు. దీంతో పాటు ఈజిప్ట్, ఖతార్, యూఏఈ, టర్కీ ప్రతినిధులతో కూడిన ఒక ప్రత్యేక సలహా మండలిని కూడా ఏర్పాటు చేశారు.

# మహారాష్ట్రలో క్యాంపు రాజకీయాలు షురూ!

## కార్పొరేటర్లు అందరినీ హోటల్‌కు తరలించిన షిండేసేన



**ముంబై, జనవరి 17:** బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ముగిసి ఫలితాలు ఇలా వెలువడ్డాయో లేదో అలా ఫైవ్‌స్టార్ హోటల్ రాజకీయాలు మొదలయ్యాయి. కూటమిగా పోటీ చేసినా వెన్నుపోటు పొడుస్తారన్న భయం ఏర్పడటంతో దేశంలోనే అతి పెద్ద కార్పొరేషన్‌పై నాయకత్వ ఆధిపత్యం కోసం ప్రయత్నాలు పారంభమయ్యాయి. కొత్తగా ఎన్నికైన తమ పార్టీ కార్పొరేటర్లందరూ బాంద్రాలోని ఫైవ్‌స్టార్ హోటల్‌కు రావాలని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే ఆదేశించారు. ఇతర పార్టీల వారు తమ కార్పొరేటర్లతో బేరసారాలు జరపకుండా, ప్రలోభాలకు గురి చేయకుండా వారందరినీ తన వద్ద ఉంచుకునేందుకు షిండే ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఎన్నికల్లో బిజెపి, శివసేన కలిసి మహాయుతి కూటమిగా పోటీ చేశాయి. అయితే కూటమిలో బిజెపి తర్వాత 29 సీట్లతో శివసేన అతిపెద్ద పార్టీగా నిలిచింది. తమ పార్టీ సహకారం లేకుండా బీఎంసీ మేయర్ స్థానం దక్కించుకునే అవకాశంబిజెపికి లేకపోవడంతో, ఆపార్టీ సహా ఇతర పార్టీల వారు ఎలాంటి అవకాశం తీసుకోకుండా ఆయన తన పార్టీ కార్పొరేటర్లందరినీ ఐక్యంగా ఉంచాలని ఫైవ్‌స్టార్ హోటల్‌కు వారిని తరలించారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పాగా వేసింది. ముంబైలో మూడు దశాబ్దాల శివసేన ఆధిపత్యానికి గండిపడింది. రాష్ట్రంలోని 29 కార్పొరేషన్లలో 25 చోట్ల బిజెపి గెలుపొందింది. ఈ ఎన్నికల్లో ఎన్సీపీ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్‌పి) తొలిసారి ఈ ఎన్నికల్లో కలిసి పోటీచేశారు. సంప్రదాయంగా తమకు పట్టున్న ప్రాంతంలో కూడా వీరు ఈ ఎన్నికల్లో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోలేకపోయారు. 24 మున్సిపాల్టీలలో ఎన్సీపీ (ఎస్పీ) కనీసం ఖాతా కూడా తెరవలేక పోయింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైనా స్వల్ప ఊరట లభించింది. రాష్ట్రంలోని నాలుగు మున్సిపాల్టీలలో ఏకైక అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించగా, ఐదు కార్పొరేషన్లలో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. మహారాష్ట్ర అంతటా మజ్లిస్ పార్టీకి 125 స్థానాలు లభించాయి. మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఐదుగురు అభ్యర్థులు జైలులోనుంచి గెలుపొందారు.

వీరు పుణె, షోలాపూర్, జల్గావ్, జాల్నా మున్సిపాలిటీల్లో పోటీచేశారు. గెలుపొందిన నేరచరితుల్లో గ్యాంగ్‌స్టర్ల బంధువులు, గౌరీలంకేశ్ హత్య కేసులో నిందితుడు కూడా ఉన్నారు. గ్యాంగ్‌స్టర్ సూర్యకాంత్ అలియాస్ బందు అందేకర్ కోడలు సోనాలి, మరదలు లక్ష్మి పుణె కార్పొరేషన్‌కు ఎన్నికయ్యారు. వీరిద్దరూ తమ మనవడి హత్య కేసులో జైలులో ఉన్నారు. జర్నలిస్ట్ గౌరీలంకేశ్ హత్య కేసులో నిందితుడు శ్రీకాంత్ పంగారర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు.



# 23న తమిళనాడులో ప్రధాని పర్యటన

### - మదురాంతకం నుంచి ఎన్నికల శంఖారావం పూరించనున్న మోడీ

**చెన్నై, జనవరి 18:** రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ జనవరి 23న మదురాంతకం నుంచి ప్రారంభించనున్నారు. ఈ సారి ఎలాగైనా తమిళనాడులో పాగా వేయాలని బిజెపి తహతహలాడుతోంది. అందులో భాగంగా ఇప్పటికే పలుమార్లు తమిళనాడులో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటించారు. అంతేగాక, ప్రతిపక్ష ఎఐఎడిఎంకెతో కలిసి ఎన్‌డిఎ కూటమిని ఏర్పాటు చేసింది. మరోవైపు సినీనటుడు విజయ్ నేతృత్వంలోని టివికెని కూడా ఎన్‌డిఎ కూటమిలోకి ఆహ్వానిస్తోంది. ఈ విషయమై పలుమార్లు ఆ పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించింది. అయితే, ఇంకా ఓ కొలిక్కిరాలేదు. ఇదిలా ఉండగా తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని బిజెపి నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈ నెల 23న మదురాంతకంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. ఈ సభకు ఎన్‌డిఎ మిత్రపక్షాల నేతలను ఆహ్వానించింది.

# నాటో నుంచి అమెరికా బయటకు!

## గ్రీన్‌లాండ్‌పై అంగీకరించకపోతే ఇదే పరిస్థితి


**వాషింగ్టన్, జనవరి 18:** నాటో నుంచి అమెరికా బయటకు వచ్చే అవకాశం ఉందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవడానికి నాటో మిత్ర దేశాలు మద్దతివ్వకపోతే, ఈ పరిణామం జరుగుతుందని బెదరించారు. గ్రీన్‌లాండ్‌పై నాటో తమతో చర్చలు జరుపుతున్నదని, దేశ భద్రత కోసం గ్రీన్‌లాండ్ తమకు చాలా అవసరమని చెప్పారు. అది తమ ఆధీనంలో లేకపోతే, దేశ భద్రత, ముఖ్యంగా గోల్డెన్ డోమ్ విషయంలో, పెద్ద లోపం ఏర్పడుతుందని తెలిపారు. ఈ విషయంలో తనకు మద్దతివ్వని దేశాలపై టారిఫ్‌లు విధిస్తానని ఇటీవల హెచ్చరించారు.

**గ్రీన్‌లాండ్‌పై మద్దతివ్వనందుకు 10 శాతం సుంకాలు : ట్రంప్**

గ్రీన్‌లాండ్‌ను తమకు అప్పగించడంలో సహకరించనందుకు డెన్మార్క్, నార్వే, స్వీడన్, ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, నెదర్లాండ్స్, ఫిన్లాండ్ వంటి యూరోపియన్ దేశాలపై 10 శాతం దిగుమతి సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ పెంపు అమలులోకి వస్తుందని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ప్రకటించారు. గ్రీన్‌లాండ్‌పై ఎటువంటి ఒప్పందం కుదరకపోతే ఈ యేడాది జూన్ 1 నుంచి ఈ సుంకాలను 25 శాతానికి పెంచుతానని ఆయన హెచ్చరించారు. గ్రీన్‌లాండ్‌పై అమెరికా నియంత్రణ కోసం తాను చేస్తున్న ప్రయత్నానికి మద్దతు ఇవ్వని దేశాలపై సుంకాలు విధిస్తానని హెచ్చరించిన మరుసటి రోజే తన మిత్రులైన యూరోపియన్ దేశాలపై ట్రంప్ సుంకాల మోత మోగించారు.

# సామాజిక రుగ్మతగా మారిన కులవ్యవస్థ అంతం కావాలి

## ముందు మన మనసులు సంస్కరించుకోవాలి: ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



**ముంబయి,జనవరి 18:** సమాజంలో పాతుకుపోయిన కులవివక్ష వ్యవస్థను ప్రక్షాళన చేయాలని, భారతీయులు ముందు తమ మనస్సుల్లోంచి కులభావాన్ని నిర్మూలించాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ కోరారు. అవిరళ కృషిచేస్తే పది పన్నెండేళ్లలో ఈ వ్యవస్థకు ముగింపు లభిస్తుందని ఆయన అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది జనసంగోష్టి సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్‌చీఫ్ కీలక ఉపన్యాసం ఇచ్చారు. సమావేశంలో ప్రాంత్ సంఘ్‌చాలక్ అనిల్‌భలేరావు కూడా పాల్గొన్నారు. కులవ్యవస్థ పరిణామాలు, సంఘ సామాజికదృక్పధాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వృత్తులనుంచి వర్గాలవైపుగా మారుతోందని, కుల మూలాలనను వృత్తిపరంగా మాత్రమే గుర్తించారని, తర్వాత రానురాను సామాజిక విభజనలుగా మారిపోయి పక్షపాతాన్ని పెంచుతున్నదని ఆందోళన వ్యక్తంచేసారు. ఈ వివక్ష అంతానికి మనస్సులనుంచి ముందు కులాన్ని పారద్రోలాలని ఆయన పిలుపునిచ్చారు. ఆచారాలపై మానసిక నిర్మూలన అవసరాన్ని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం పోటీ కాదని, వ్యక్తిత్వంద్వారా జాతినిర్మాణమని మోహనభగవత్ పేర్కొన్నారు. సామాజిక బలంకోసం వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడంతో దేశ కీర్తిని మరింత ఇనుమడింపచేయడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ధర్మం అనేది ప్రతిజీవిలోను విస్తరించి ఉందని, లౌకిక రాజ్యాలు ఉన్నప్పటికీ ఏ మానవుడు కూడా సృష్టిధర్మంనుంచి తప్పించుకోలేడని, పూర్వీకుల వారసత్వం ప్రపంచ నాయకత్వం నిర్ధారిస్తుందని కూడా ఆయన చెప్పారు. ధర్మం భారత దేశాన్ని నడిపించినంతకాలం విశ్వగురు హోదా నిలిచి ఉంటుందని, ఈ విశ్వక్రమాన్ని కొనసాగించేందుకు ఇదే ఒక కీలక మలుపు వంటిదని ఆయన హిందూ మతంగురించి ప్రస్తావించారు.



## అమెరికా పప్పుదినుసులపై భారత్ 30% ట్యారిఫ్‌లా?

## అమెరికా సెనేటర్లు ట్రంప్‌కు లేఖ

**వాషింగ్టన్, జనవరి 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపు ధోరణిలో భారత్‌పై టారిఫ్‌ల గురించి మాట్లాడుతూ ఉంటే, భారత్ అందుకు నిశ్శబ్దంగా ప్రతిస్పందిస్తోంది. అమెరికా నుంచి భారతదేశానికి దిగుమతి అవుతున్న పప్పు దినుసులపై భారత్ 30 శాతం టారిఫ్ విధించిందని, దీనిని తొలగించేవిధంగా భారత్‌పై ఒత్తిడి తేవాలని అమెరికన్ సెనెటర్లు ఇద్దరు ఇటీవల ట్రంప్‌ను కోరారు. ఈ టారిఫ్ అనుచితమని వీరు పేర్కొన్నారు. నార్త్ డకోటా సెనెటర్ కెవిన్ క్రామర్, మొంటానా సెనెటర్ స్టీవ్ డైనెస్ ఈ లేఖను ట్రంప్‌నకు రాశారు. గత ఏడాది అక్టోబర్ 30న అమెరికన్ యెల్లో పీస్ (పప్పు)పై భారత్ 30 శాతం టారిఫ్ విధించిందని, అది నిరుడు నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు.

# ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్.. - ఇయు అమెరికా వాణిజ్య ఒప్పందం నిలిపివేత!



**వాషింగ్టన్, జనవరి 18:** గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలన్న పంతంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు సమర్థించని యూరప్ దేశాలపై 10 శాతం సుంకం విధిస్తామని చేసిన ట్రంప్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో యూరోపియన్ యూనియన్ కీలక నిర్ణయం తీసుకుంది. గత ఏడాది జూలైలో ప్రకటించిన యూఎస్ - ఈయూ వాణిజ్య ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని యూరోపియన్ పీపుల్స్ పార్టీ ఉపాధ్యక్షుడు సిగ్‌ఫ్రిడ్ మురెసాన్ సోషల్‌మీడియాలో వెల్లడించారు. గత ఏడాది జూలైలో కుదిరిన యూఎస్‌ఈయూ వాణిజ్య ఒప్పందాన్ని త్వరలోనే రాటిఫై చేయాల్సి ఉంది. ఈ ఒప్పందం ద్వారా అమెరికా నుంచి ఈయూకు వచ్చే దిగుమతులపై సుంకాలను సున్నాకు తగ్గించే అవకాశం ఉండేది. కానీ తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాల్సి వస్తుందని సిగ్‌ఫ్రిడ్ మురెసాన్ తెలిపారు. గత ఏడాది అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే ఏకైక లాభం స్థిరత్వం మాత్రమేనని పేర్కొన్నారు. కానీ ట్రంప్ తాజా ప్రకటనతో ఆ స్థిరత్వం దెబ్బతిన్నదని అన్నారు. అందుకే ఈ వాణిజ్య ఒప్పంద రాటిఫికేషన్‌ను వాయిదా వేయడం సమంజసమని స్పష్టం చేశారు. అంతకుముందు గ్రీన్‌లాండ్‌పై అమెరికా నియంత్రణకు వ్యతిరేకిస్తున్న 8 దేశాలపై భారీగా సుంకాలు విధించనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ ద్వారా ప్రకటించారు. డెన్మార్క్, బ్రిటన్, ఫ్రాన్స్, నార్వే, స్వీడన్, జర్మనీ, నెదర్లాండ్స్, ఫిన్లాండ్ దేశాల ఉత్పత్తులపై 10 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇవి అమలులోకి వస్తాయని వెల్లడించారు. గ్రీన్‌లాండ్ కొనుగోలు వ్యవహారంలో సహకరించకపోయినా జూన్ 1వ తేదీ నాటికి కొనుగోలు ఒప్పందం పూర్తి కాకపోయినా ఈ 8 దేశాలపై టారిఫ్‌ను 25 శాతానికి పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా, యూరోపియన్ యూనియన్ (27 సభ్య దేశాలు) మధ్య గత ఏడాది జూలై భారీ వాణిజ్య ఒప్పందం కుదరింది. ఈ ఒప్పందం ద్వారా యూఎస్, ఈయూ మధ్య ఉన్న పలు టారిఫ్‌లు, వాణిజ్య వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అంతా భావించారు. కానీ గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలన్న పంతంతో ట్రంప్ విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో యూఎస్ - ఈయూ వాణిజ్య ఒప్పందంలో అనిశ్చిత్తి నెలకొంది.

# ఓర్సా లోయలోపడిన బస్సు

## ఐదుగురు మృతి, 25 మందికి తీవ్ర గాయాలు



**మహువాధర్(జార్ఖండ్), జనవరి 18:** జార్ఖండ్‌లోని లతేహార్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివాహ బృందం ప్రయాణిస్తున్న బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, 25 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని బలరాంపూర్ జిల్లా నుండి మహువాదర్‌కు వెళ్తున్న బస్సు మహువాదర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓర్సా లోయ వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారని, సహాయక చర్యలు ప్రారంభించామని, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు జార్ఖండ్ పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమేమిటో స్పష్టంగా తెలియదని, దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బాధితులకు తక్షణ సహాయం అందించాలని లతేహార్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. గత 24 గంటల్లో జార్ఖండ్‌లో జరిగిన మూడవ పెద్ద ప్రమాదం ఇది. శనివారం రాత్రి, డియోరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘాసిదిహ్ గ్రామం సమీపంలో కారులో ప్రయాణిస్తున్న ట్రక్కును ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరొకరు గాయపడ్డారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

# మణికర్ణిక ఘాట్‌పై డీప్‌ఫేక్ చిత్రాలు!

## సోషల్ మీడియా యూజర్లు 8 మందిపై కేసులు



**వారణాసి, జనవరి 18:** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న ప్రఖ్యాత మణికర్ణిక ఘాట్ అభివృద్ధి పనులకు సంబంధించి సోషల్ మీడియాలో కృత్రిమ మేధతో సృష్టించిన ఫేక్ చిత్రాలతో తప్పుడు ప్రచారం చేసినందుకు 8 మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. మణికర్ణిక ఘాట్‌లో జరుగుతున్న సుందరీకరణ పనులకు సంబంధించి వాస్తవాలకు విరుద్ధంగా, కల్పిత చిత్రాలను సోషల్‌మీడియా వేదికగా కొందరు ప్రచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ చిత్రాలలో హిందూ దేవతలను అవమానకరంగా చూపించారని, తద్వారా మత విశ్వాసాలను దెబ్బతీసి, ప్రజల్లో ఆగ్రహం రెచ్చగొట్టేందుకు, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నించారని అధికారులు ఆరోపించారు. ఏసీపీ అతుల్ అంజన్ మాట్లాడుతూ మణికర్ణిక ఘాట్‌లో జరుగుతున్న పనులకు సంబంధించి అనేక తప్పుడు పోస్టులు, చిత్రాలు సర్క్యులేట్ అయ్యాయి. భవిష్యత్తులో ఇలాంటివి పోస్ట్ చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వారిలో కాంగ్రెస్,

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన నేతలు కూడా ఉన్నారని ఆయన వెల్లడించారు. ఘాట్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్న సంస్థ ప్రతినిధి చౌక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2025 నవంబర్ 15 నుంచి తాము పనులు చేస్తున్నామని, జనవరి 16న రాత్రి ఒక నెటిజన్ ఏఐ జనరేటెడ్ చిత్రాలను షేర్ చేసి, ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పోస్టులకు అభ్యంతరకరమైన కామెంట్లు, రీపోస్టులు రావడంతో ఉద్రిక్తతలు పెరిగాయని పోలీసులు గుర్తించారు. వదంతులు వ్యాప్తి చేసేవారిపై చర్యలు కొనసాగుతాయని, పోస్టులు పెట్టిన వారితో పాటు వాటిని రీపోస్ట్ చేసి, కామెంట్లు చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు.

# సంక్షిప్తంగా..

## బంగ్లాలో హిందూ వ్యాపారి లిటన్‌దాస్ హత్య




**ఢాకా, జనవరి 18:** బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు ఆగడం లేదు. ఆ దేశంలో మరో హిందువును దారుణంగా కొట్టి చంపారు. కాళిగంజ్ ప్రాంతంలో హోటల్, స్వీట్ షాప్ పడిపే లిటన్ చంద్ర దాస్ అనే హిందూ వ్యాపారిని హత్య చేశారు. ఒక చిన్న వాగ్వాదం తీవ్రంగా మారి, ఆయనపై వినియోగదారుల గుంపు దాడి చేయడంతో మరణించారు. ఈ సంఘటన శనివారం ఉదయం జరిగింది. మొదట ఒక కస్టమర్ లిటన్ దాస్ షాపులో పనిచేసే అనంత్ దాస్‌తో వాగ్వాదానికి దిగాడు. పరిస్థితిని తీవ్రం కావడంతో తన ఉద్యోగిని రక్షించేందుకు లిటన్ జోక్యం చేసుకున్నాడు. అయితే, ఆయన టార్గెట్‌గా దాడికి పాల్పడటంతో ప్రాణాలు విడిచారు.

## ఇరాన్ అంతర్యుద్ధంలో 16,500 మంది మృతి



**టెహ్రాన్, జనవరి 18:** అంతర్యుద్ధంతో అట్టుడుకుతున్న ఇరాన్ లో పౌరుల ప్రాణాలు వేల సంఖ్యలో గాలిలో కలిసిపోతున్నాయి. గత మూడు వారాలుగా జరుగుతున్న ఘర్షణల్లో దాదాపు 16,500 మందికి పైగా ప్రజలు మరణించినట్లు మానవహక్కుల నివేదికలు చెపుతున్నాయి. 3.30 లక్షల మందికిపైగా ఈ ఘర్షణల్లో గాయపడ్డారు. డిసెంబర్ చివరి వారంలో ఇరాన్ లో ఘర్షణలు మొదలయ్యాయి. అక్కడ ఆర్థిక పరిస్తితి దిగజారడం, నిత్యావసరాల ధరలు పెరగడం, మరోవైపు తీవ్రమైన ఆంక్షలను వ్యతిరేకిస్తూ ప్రజలు నిరసనలు మొదలెట్టారు. నిరసనకారుల్ని అణచివేసేందుకు ప్రభుత్వం తీవ్ర చర్యలకు దిగింది. కాల్పులు, శిక్షలతో వేలాదిమంది ప్రాణాలు తీసింది.

## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు - అత్యవసర ల్యాండింగ్

**న్యూఢిల్లీ జనవరి 18:** ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా (పశ్చిమ బెంగాల్) ప్రయాణిస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో లక్నోలో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సివచ్చింది. ఈ ఘటన ఆదివారం జరిగింది. ఈ బాంబు బెదిరింపు విమానంలో ఒక నోట్ ద్వారా వచ్చింది. విమానంలో ఒక టిష్యూ పేపర్ పై గుర్తు తెలియని వ్యక్తి చేతితో ఈ బెదిరింపు పత్రం రాసినట్లు ఏసీపీ రజనీష్ వర్మ తెలిపారు. ఇండిగో విమానం ఉదయం ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా వెళ్తుండగా విమానంలో బాంబు ఉందని ఆ విమానంలోని టాయిలెట్ లో ఉన్న ఒక టిష్యూ పేపర్ పై చేతి రాతతో రాసి ఉండగా సిబ్బంది గుర్తించారు. దీంతో విమానంలోని పైలట్లు ఏటీసీకి సమాచారం అందించారు. అనంతరం ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసేందుకు అనుమతి తీసుకున్నారు.

## నీటిగుంతలో పడిన కారు.. టెకీ మృతి

**లక్నో, జనవరి 18:** అదుపుతప్పిన కారు లోతైన నీటి గుంతలోకి దూసుకెళ్లింది. ఆ కారులో ఉన్న టెకీ తన తండ్రికి ఫోన్ చేసి కాపాడాలని కోరాడు. అక్కడకు చేరుకున్న ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సహాయక చర్యల్లో ఆలస్యం జరిగి ఆ టెకీ నీట మునిగి మరణించాడు. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఈ సంఘటన జరిగింది. బీహార్‌లోని సీతామర్హికి చెందిన 27 ఏళ్ల యువరాజ్ మెహతా, గురుగ్రామ్‌లోని డన్‌హంబీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. రెండేళ్ల కిందట తల్లి మరణించింది. దీంతో తండ్రితో కలిసి నోయిడాలో నివసిస్తున్నాడు. ఈనెల 16న రాత్రి వేళ పని తర్వాత యువరాజ్ తన కారులో ఇంటికి బయలుదేరాడు. నోయిడాలోని సెక్టార్ 150 వద్ద కారును మలుపు తిప్పేందుకు ప్రయత్నించాడు. పొగమంచు కారణంగా ముందు ఏమున్నది అన్నది యువరాజ్‌కు కనిపించలేదు. దీంతో ఆ కారు చిన్న గోడను ఢీకొట్టింది. 70 అడుగుల లోతైన నీటి గుంతలోకి కారు దూసుకెళ్లింది.

## జల్లికట్టు యోధులకు ప్రభుత్వ ఉద్యోగాలిస్తాం:సిఎం స్టాలిన్

**చెన్నై,జనవరి 18:** తమిళనాడులో నిర్వహించిన జల్లికట్టుపోటీల్లో అత్యధిక సంఖ్యలో ఎద్దులను నిలువరించిన యోధులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. అళంగనల్లూరు జల్లికట్టును సందర్శించిన తర్వాత ఆయన ఈ ప్రకటన చేసారు. ఉదయం ఏడు గంటలనుంచి ప్రారంభించి, జల్లికట్టుపోటీలు ఈ సీజన్‌లో దేశవ్యాప్తంగా ఆకట్టుకుంటాయి. సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఈ క్రీడను తిలకించేందుకు ముఖ్యమంత్రి వేదికవద్దకు చేరుకుని విజేతలకు అత్యధిక సంఖ్యలో ఎద్దులను నిలువరించిన యోధులకు బహుమతులు పంపిణీచేసారు. అలాగే ఎద్దుల యజమానులను కూడా ఆయన సత్కరించారు. వారందరికీ పసిడితో చేసిన ఉంగరాలను బహూకరించారు. సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పశుసంవర్ధక ఆసుపత్రిని ఏర్పాటుచేస్తామన్నారు.

19Pg6exHMNWJQE.qxd:19Pg6exHMNWJQE.qxd 1/1/02 5:55 AM Page 1





# దావోస్‌కు కేంద్ర మంత్రి రామ్మోహన్

## - సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లతో కలసి సదస్సులో పాల్గొననున్న రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, జనవరి 18 ప్రభాతవార్త: స్విట్జర్లాండ్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సుకు మరోసారి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. దేశం తరపున కేవలం ముగ్గురు కేంద్ర మంత్రులు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనే అవకాశం ఉండగా ఇదివరకే ఈ సదస్సుకు హాజరైన రామ్మోహన్ నాయుడుకు మరోసారి అవకాశం కల్పించారు ప్రధాని మోడీ. ఈ నేపథ్యంలో ఆదివారం స్విట్జర్లాండ్‌లోని మోరిచ్‌లో జరుగుతున్న సదస్సుకు ఆయన హాజరయ్యారు. జనవరి 19 నుండి 23 వరకు ఈ సదస్సు జరగనుండగా మొత్తంగా 130 దేశాల నుండి 3000 మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ సదస్సుకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా, దేశీయ విమానయాన వ్యవస్థను మరింత వృద్ధిలోకి తీసుకువచ్చే విధంగా కీలక వ్యక్తులను కలవడం, సదస్సులో భారత దేశ వృద్ధిని, భవిష్యత్ ఆలోచనలను తెలియపరచడంలో ప్రస్తుతం రామ్మోహన్ నాయుడు కీలకంగా వ్యవహరించనున్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌తో కలసి దావోస్‌లోని తెలుగు కమ్యూనిటీతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. విమానయాన రంగంలో, రాష్ట్రంలో పెట్టుబడుల విషయంలో కీలక సంస్కరణలు సాధించే దిశగా రామ్మోహన్ నాయుడు కీలక ప్రసంగం చేయడంతో పాటు ముఖ్యమైన వ్యక్తులతో భేటీ కానున్నారు.

### అపూర్వ స్వాగతం.. అడుగడుగునా ఆత్మీయం

ఆదివారం స్విట్జర్లాండ్‌లోని జురిచ్ ప్రాంతానికి సహచర కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో కలసి రామ్మోహన్ నాయుడు చేరుకున్నారు. వారికి స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్ ఘన స్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక రాజధాని అయిన దావోస్‌లో ఈ సదస్సు 19 నుంచి 23 వరకు సాగనుంది. ఈ ఏడాది 'ఏ స్పిరిట్ ఆఫ్ డైలాగ్' థీమ్‌తో వరల్డ్ ఎకనామిక్ ఫోరం జరగనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పోటీ ప్రపంచంలో సహకారం, ఆవిష్కరణల ఆధారిత వృద్ధి, సమ్మిళిత అభివృద్ధిపై చర్చలు జరగనున్నాయి.



# శ్రీకాళహస్తీశ్వరాలయానికి పోటెత్తిన భక్తజనం

శ్రీకాళహస్తి, జనవరి 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం తై అమావాస్య సందర్భంగా భక్తజనులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ఏడాదిలో ఒక సారి వచ్చే ఆరోజు భక్తులు భోళాశంకరుని దర్శనానికి తహతహ లాడారు. రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునేందుకు భక్తులు గంటల కొద్ది నిరీక్షించారు. తై అమావాస్య ఆదివారం రావటమే అరుదు. అలాంటి పవిత్రమైన రోజు శ్రీకాళహస్తీరాలయంలో ఎటు చూసినా భక్త జనసందోహం చోటుచేసుకుంది. ఉదయం 3గంటల నుంచి స్థానికులతో పాటు తమిళనాడు, కేరళ, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు శనిశ్వరుని విగ్రహానికి అభిషేకాలు జరుపుకొనుటకు పోటీలు పడ్డారు. భక్తుల హర నామస్మరణతో దద్దరిల్లింది.



లోబావిలో షోడషాభిషేకాలు జరుపుతున్న దృశ్యం

# కన్నుల పండువగా కైలాసనాథుని లోబావి ఉత్సవం

శ్రీకాళహస్తి, జనవరి 18 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుని లోబావి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను చక్కగా అలంకరించారు. మేళతాళాలు మంగళవాయిద్యాలతో సన్నిధివీధి, శివయ్యసదన్‌ల మీదుగా స్వామి అమ్మవార్లను వేలాది మంది భక్తులు వెంటరాగా లోబావి (భరద్వాజ తీర్థం) వద్దకు చేర్చారు. అక్కడ భరద్వాజేశ్వరుని ఆలయం ఎదురుగా ఉత్సవర్లను ప్రతిష్టించి వేద పండితులు వేదమంత్రాల్ని ఘోషిస్తుండగా శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు షోడషాభిషేకాలు నిర్వహించారు. భక్తులు తనివి తీరా స్వామి అమ్మవార్ల షోడషాభిషేకాలు తిలకించారు. అనంతరం అక్కడ నుంచి స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాలంకారం జరిపి బ్రహ్మగుడి వద్దకు తీసుకువచ్చారు. అక్కడ బూడిదమిట్ట వాసులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని హారతులిచ్చారు. అక్కడ నుంచి సాయంత్రం ఆలయానికి చేర్చారు. ఈ ఉత్సవంతో పాటు అనంతరం భరద్వాజ తీర్థంలో స్వామి అమ్మవార్ల ఊరేగింపు పచ్చటి పచ్చికలు, చెట్లు మధ్య గల భరద్వాజ తీర్థంలో కైలాసనాథుడు విహరించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొట్టైసాయి ప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు పగడాల మురళి, దండి రాఘవయ్య, వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాధ్, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ప్రధానార్చకులు కరుణాగురుకుల్, వేదపండితులు అర్ధగిరి అర్చకులు గోవింద్‌శర్మ, పట్టణ ప్రముఖులు బొజ్జల బృందమ్మ సారధ్యంలో తెలుగుదేశం నాయకులు మార్కెటింగ్ కమిటి ఛైర్మన్ చెంచయ్య నాయుడు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడవాడలా ఎన్టీఆర్‌కు నివాళి

విజయవాడ, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి వ్యవస్థాపకుడు, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు నివాళి అర్పించారు. ఇక ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లోని ఊరువాడల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి.. సినీ హీరోగా, ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎన్టీఆర్ జిల్లాలో బీసీలకు మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు. రాయలసీమకు తాగునీరు సాగునీరు అందించిన భగీరథుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఎపిలో సిఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధితోపాటు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనుల్లో పురోగతితోపాటు పరిశ్రమ ఏర్పాటుతో ఎపి.. దేశంలోనే నెంబర్ వన్‌గా ఎదుగుతుందన్నారు. గొల్లపూడి, గుంటుపల్లి, కొండపల్లిలో.. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నిర్వహించారు. నందిగామ, జగ్గయ్యపేటల్లో ప్రభుత్వ విప్‌లు తంగిరాల సౌమ్య, శ్రీరాం తాతయ్యల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్య రావు, స్థానిక ఎమ్మెల్యే నసీర్, ఎపిఐడిసి ఛైర్మన్ దేగల ప్రభాకర్, ఎపిటిఐఎస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణతో పాటు పలువురు పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భీమవరంలో జిల్లా టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎపిఐఐసి ఛైర్మన్, టిడిపి జిల్లాధ్యక్షుడు మంతెన రామరాజు పూలమాల వేసి నివాళి అర్పించారు. విశాఖపట్నంలో స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు పాలనలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని



విశాఖ ఎంపి శ్రీభరత్ స్పష్టం చేశారు. అధికారం శాశ్వతం కాదు, దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మేలు జరగాలని ఎన్టీఆర్ ఆకాంక్షి ంచారు. ఆయన స్థాపించిన టిడిపిలో తాను ఎంపీగా సేవలందించడం గర్వంగా ఉందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు నగరంలోని బీచ్ రోడ్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి విశాఖ ఎంపీ భరత్‌తోపాటు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణ, ఎమ్మెల్సీ చిరంజీవి రావు, జిల్లా అధ్యక్షుడు పట్టాభితోపాటు భారీగా కార్యకర్తలు హాజరయ్యారు. చిలకలూరిపేటలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా.. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఎడ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కరిముల్లా, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపి పురందేశ్వరి, సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నివాళి అర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని ఆయన సమాధిపై పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు. లోకేశ్‌తో పాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నేతలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు. ఎన్టీఆర్ ఘాట్ వద్దకు సినీనటుడు కల్యాణ్‌రామ్ చేరుకుని నివాళి అర్పించారు. మాజీమంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, బాబుమోహన్ ఎన్టీఆర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబసభ్యులతో పాటు అభిమానులు భారీ ఎత్తున ఘాట్ వద్దకు చేరుకొని పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘాట్‌ను పూలతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని తురగా సూర్యారావు మాట్లాడుతూ ఒక్క తెలుగు వారే కాకుండా జాతీయస్థాయిలో భారతీయుల ఆదరణ పొంది స్థిరమైన కీర్తిని అర్జించిన నటుడు, రాజకీయ నేత నందమూరి తారక రామారావు అని అన్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు వడ్డెల్లి సాంబశివరావు నందిగామలో ఎన్టీఆర్ అరుదైన ఛాయా చిత్రాల ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రదర్శనను ప్రారంభించారు. నందమూరి తారక రామారావు అసాధారణ జీవితం, వారసత్వానికి గుర్తింపుగా, ఆయన దార్శనిక నాయకత్వం, కళా ప్రతిభ, తెలుగు ప్రజల పట్ల అచంచలమైన అంకితభావం ఆంధ్రప్రదేశ్‌పై చెరగని ముద్ర వేశారని అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం గుంటూరులోని అమరావతి రోడ్డులో చిల్లీస్ దాబా వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ తెలుగు జాతికి గర్వకారణమైన ఎన్.టి. రామారావు, తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలు సినిమా రంగానికి చేసిన సేవలు అజరామమన్నారు. రాముడు ఎలా ఉంటాడో కృష్ణుడు ఎలా ఉంటాడో ప్రజలకు తన నటన ద్వారా చాటిచెప్పిన ధీరుడు అన్నారు. ప్రజల హృదయాలలో ఎప్పటికీ చెరగని ముద్ర వేశారన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అనిత

# చరిత్రపుటల్లో ఎన్టీఆర్‌ది చెరగని స్థానం

విజయవాడ, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రిగా, పేదల సంక్షేమం కోసం అంకితభావంతో కృషి చేసిన మహానాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రపుటల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడిగా వెండితెరను ఏలిన కథానాయకుడిగానే కాకుండా, తిరుగులేని నేత ఆయన అన్నారు. ప్రభుత్వం అంటే ప్రజలను భయపెట్టే యంత్రం కాదని, ప్రజలకు అండగా నిలిచే వ్యవస్థ అనే భావనను నాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. అలాంటి మహానాయకుడ్ని చూస్తూ తాను ఎదిగానని, ఈ రోజు ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీలో హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించడం తన జీవితంలో దక్కిన గొప్ప గౌరవమని మంత్రి అనిత పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. తెలుగు ప్రజల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి అనిత స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

## - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

## - ఎన్టీఆర్‌కు నివాళి... రక్తదాన శిబిరం నిర్వహణ

విజయవాడ, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం, మహానాయకుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగు తేజోమూర్తికి నివాళులు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఎన్టీఆర్‌కు తమ సేవా నివాళులు అర్పించారు. రక్తదానం చేసిన ప్రతి కార్యకర్తను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించి, వారి తన చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు అని అన్నారు. తెలుగువారికి ఆత్మవిశ్వాసం, రాజకీయ చైతన్యం ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. "తెలుగుదేశం పార్టీలో ఉన్నామంటే ఒక ధైర్యం, ఒక నమ్మకం.. ఆ నమ్మకానికి పునాది వేసింది ఎన్టీఆరే" అని




స్పష్టం చేశారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాప్తి చేయాలనే లక్ష ్యంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి, సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో దేశానికి చూపించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఢిల్లీ పెద్దలను వణికించిన ధైర్యశాలి ఎన్టీఆర్ అని కొనియాడారు.

రెండు రూపా యల కిలో బియ్యం పథకం ద్వారా పేదవాడి కడుపు నింపిన నాయకుడు ఎన్టీఆర్ అని, కూడు-గుడ్డ-నీడను పేదలకు హక్కుగా అందించిన మహానుభావుడని అన్నారు. స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించి సామాజిక విప్లవానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని, బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించి రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప నేతగా ఎన్టీఆర్‌ను గుర్తు చేశారు.

రాజకీయ, సామాజిక, సంక్షేమ రంగాల్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు పేదల జీవితాలను మార్చాయని తెలిపారు. గురుకుల పాఠశాలల స్థాపనతో విద్యలో సమానత్వానికి దారి చూపిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదవాడికి రాజకీయ భిక్ష కాదు - రాజకీయ హక్కు కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ తర్వాత రాష్ట్ర పాలక పగ్గాలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు తనదైన మార్క్ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు తీసుకెళ్లడమే తెలుగుదేశం పార్టీ కర్తవ్యమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# గణనాధుని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

కాణిపాకం, జనవరి 18 ప్రభాతవార్త: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.కిరణ్మయి ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఎఇఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయ స్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట సూపరింటెండెంట్‌లు



వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవి, స్థానిక ఎస్ఐ నరసింహులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వరసిద్ధుని సేవలో సినీ హీరో శర్వానంద్

కాణిపాకం, జనవరి 18 ప్రభాతవార్త: ప్రముఖ సిని హీరో శర్వానంద్ ఇటీవల తాను నటించి విడుదలైన నారీ నారీ నడుమ మురారీ చిత్రబృందంతో కలసి ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఈమేరకు నారీనారీ నడుమ మురారీ హీరోయిన్ సాక్షి వైద్య, దర్శకుడు రామ్ అబ్బరాజులతో కలసి కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే కుటుంబసమేతంగా స్వామివారి ప్రత్యేక అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ



ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.

# అరసవల్లిలో రథసప్తమికి ముమ్మర ఏర్పాట్లు

## - ఉత్సవాల నిర్వహణలో లోటుపాట్లు ఉండకూడదు

## - దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్

శ్రీకాకుళం, జనవరి 18 ప్రభాత వార్త: అరసవల్లి రథసప్తమి ఉత్సవాల్లో స్వామివారి దర్శనం కోసం సామాన్య భక్తులకు అగ్ర తాంబూలం ఇస్తున్నామని గర్భ గుడి ఎదుట నాలుగు వరుసల్లో దర్శనం కల్పించడం ద్వారా భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తా మని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ స్పష్టం



చేశారు. ఆదివారం ఆయన రథసప్తమి ఉత్సవాల నిర్వహణపై డీఎస్పీ వివేకానందతో కలసి ఏర్పాట్లు స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో కమిషనర్‌కు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని, ప్రతి సెక్టార్‌లో కీలక శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దర్శన ఏర్పాట్లపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రముఖుల (వీఐపీ) రాక వల్ల సామాన్య భక్తుల క్యూ లైన్లకు ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రత్యేక మార్గాలను ఏర్పాట్లు చేయాలని ఇది ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. దాతల పాస్‌లు ఉన్నవారికి నేరుగా ప్రవేశం ఉంటుందన్నారు. భక్తులకు ఆహారం పంపిణీ చేసే దాతల కోసం (ఫుడ్ డోనర్స్) ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల విషయంలో రాజీ పడకూడదని దేవాదాయ శాఖ తరపున 70 ట్యాంకులు మరియు 30 వేల వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు 300 రూపాయలు 100 రూపాయల టికెట్లను రేపటి నుండి ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. క్షీరాభిషేకం టికెట్స్ ఆన్‌లైన్ ద్వారా 24వ తేదీ నుండి బుక్ చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ విధానం ద్వారా భక్తులకు సమయం కలిసి వస్తోందని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా టిక్కెట్ పైనే దర్శన సమయాన్ని కూడా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. రథసప్తమి ఏర్పాట్లలో భాగంగా దేవాదాయ శాఖ నుండి 100 మంది సిబ్బంది, 500 మంది వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. క్యూ లైన్ల వద్ద భక్తులకు ఎండ తగలకుండా షేడ్ నెట్లు, చల్లని మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యవేక్షణలో డీఎస్పీ వివేకానంద, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరామప్రసాద్ (హరి), ప్రత్యేక అధికారి శోభారాణి, సింహాచలం దేవస్థానం సూపరిండెంట్ కంచమూర్తి, దేవస్థానం ఈ.వో. ప్రసాదరావు, అరసవల్లి ఆలయ సిబ్బంది, వివిధ స్థాయిల అధికారులు పాల్గొన్నారు.

# శవరాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి

## మంత్రి అనగాని సత్యప్రసాద్

విజయవాడ, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పండగను వైభవంగా జరుపుకున్నారని, కానీ వైసిపి నేతలు మాత్రం ఇంకా సైకో ఆలోచనల్లోనే ఉన్నారని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాజధాని అమరావతిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

చిత్రసీమతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా ఎన్టీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ఈ సందన్భంగా మాట్లాడుతూ.. వైసిపి నేతల వైఖరిని ఎండగట్టారు. శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైసిపి మారిందంటూ ఆ పార్టీపై నిప్పులు చెరిగారు. సిఎం చంద్రబాబు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు. సిఎం చంద్రబాబు ఆలోచనలు ఎపుడు రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమంపైనే ఉంటాయని అనగాని అన్నారు. వైఎస్ జగన్ జన్మదినం



సందర్భంగా.. జంతు బలులు చేశారని మంత్రి వివరించారు. నాయకుడికి ఏది నచ్చుతుందో అదే వైసిపి వాళ్ల చేశారని.. అది వారి నైజమని అభివర్ణించారు. గత ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తీసి వేశారన్నారు. బలహీనవర్గాల వారిని నాశనం చేశాడంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు.

మహిళలను జగన్ ప్రభుత్వం కించపరిచిందంటూ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తోందని కుండబద్దలు కొట్టారు. పల్నాడులో రెండు కుటుంబాల మధ్య జరిగిన వివాదాన్ని పార్టీకి అంటగట్టేందుకు వైసిపి పాకులాడిందని చెప్పారు. తప్పుచేసిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని స్పష్టం చేశారు.

# పద్మశ్రీ డా. ఆదినారాయణ రావు మరణం తీరని లోటు

## మాజీ సిఎం వైఎస్ జగన్

విజయవాడ, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. సుంకర వెంకట ఆదినారాయణ రావు (విశాఖపట్నం) మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు వైయస్ జగన్ సంతాపం వ్యక్తంచేశారు. పోలియో రోగులకు లక్షలాది శస్త్రచికిత్సలు చేసి, వేలాది మందికి నడక నేర్పిన ఆయన సేవలకు గుర్తింపుగా 2022లో పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. పోలియో బాధితులు, వికలాంగుల కోసం లక్షకు పైగా ఉచిత శస్త్రచికిత్సలు చేశారు, దేశవ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహించారు. అలాంటి గొప్ప వైద్యుడి మరణం తీరని లోటు అన్నారు. ఆదినారాయణరావు పోలియో రహిత భారత దేశం



కలలను సాకారం చేయడం లక్ష ్యంగా ఆయన వైద్యరంగంలో సేవలందించారని వైయస్ జగన్ కొనియాడారు. ఆదినారాయణ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వైయస్ జగన్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు వైయస్ జగన్ తెలియజేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం 19, జనవరి 2026


## తెలుగు వారి ఆత్మగౌరవానికి,
# నర్సీపట్నం అభివృద్ధికి ప్రతీక ఎన్టీఆర్




**రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహనీయుడు**
**-నర్సీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి**
**-నివాళులర్పించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



నర్సీపట్నం, జనవరి 18, ప్రభాతవార్త


తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నర్సీపట్నంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. తొలుత పీనారిపాలెం సెంటర్‌లో పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో, అనంతరం ఎన్టీఆర్ స్టేడియం లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి చింతకాయల విజయ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక వ్యవస్థ అని అభివర్ణించారు. కిలో బియ్యం రూ. 2కే అందించడం, పేదలకు పక్కా ఇళు నిర్మించడం, పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకురావడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఆయనకే సాధ్యమయ్యాయని అన్నారు. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సైతం.. చైతన్య రథం ద్వారా 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించిన ఎన్టీఆరే 8వ పేజీలో

# నేత్రపర్వం.. సింహాద్రీశుని తెప్పోత్సవం

**విద్యుత్ కాంతుల నడుమ వరాహ పుష్కరిణిలో**
**హంసవాహనంపై విహరించిన శ్రీవరాహ లక్ష్మీనరసింహుడు**




# ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. మహా శక్తి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు




8లో

**నర్సీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి.. విగ్రహావిష్కరణ**
**-రూ.7.95 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



8లో

# గొప్ప నాయకుడు ఎన్టీఆర్

**ఘనంగా హోం మంత్రి అనిత నివాళులు**



8లో




అనకాపల్లి జిల్లా.. ఎలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలంలోని మామిడివాడ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ పైడితల్లి అమ్మవారి దర్శించుకున్న ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రత్యేక కుంకుమ పూజ, అభిషేకములతో అర్చనా చేశారు. కూటమి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

# మునగపాకలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



అనకాపల్లి, జనవరి 18:( ప్రభాతవార్త)

యలమంచిలి నియోజక వర్గం పరిదిలోని మునగపాకలో మండలపార్టీ అద్యక్షులు పెంటకోట విజయ్ ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ సహకారంతో ఎన్టీఆర్ వర్దంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. యలమంచిలి అసెంబ్లీ ఇన్‌చార్జి 8వ పేజీలో

**పేదలకు బట్టలు పంపిణీ**



# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పిజిఆర్ఎస్) సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు పిజిఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ఎస్‌కు హాజరు కాని అర్జీదారులు(మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్‌లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.

# నేడు ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక తిరు కళ్యాణానికి పెండ్లిరాట

**ఘనంగా ఏర్పాట్లు**




(నక్కపల్లి, ప్రభాతవార్త)

తిరుమల తిరుపతి దేవస్థానముల అనుబంద దేవాలయమైన అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవములలో భాగంగా సోమవారం ఉదయం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే పెండ్లి రాట ఉత్సవమునకు సంబంధించి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మాఘ శుద్ధ పాడ్యమి ఉత్తరాషాడ నక్షత్ర యుక్త మీన లగ్నముందు ముహూర్తాన్ని అనుసరించి ఉదయం 11 గంటలకు స్వామివారి ఆలయంలో పెండ్లిరాట ఉత్సవాన్ని దేవస్థానం వైదిక సిబ్బంది నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8వ పేజీలో

# సంక్షేమ పథకాల సంస్కర్త ఎన్టీఆర్

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:

పేదలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన సంస్కర్త ఎన్టీఆర్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 30వ వర్ధంతి పురస్కరించుకుని ఆర్కే బీచ్ జంక్షన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.2 కిలో బియ్యం, సామాజిక పెన్షన్లు, పక్కా ఇళ్లు, ఉచిత వస్త్రాలు వంటి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం ద్వారా పేద ప్రజల మనసు గెలుచు కున్నారని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన వాటాతో పాటు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారన్నారు. తెలుగు జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజెప్పిన కారణజన్ముడు ఎన్టీఆర్ అని తెలిపారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే, వందేళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో సహా పెకిలించిన ఘనత ఎన్టీఆర్‌దేనని ఉద్ఘాటించారు. తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని చెప్పారు. 30వ వర్ధంతి సందర్భంగా ఆయన్ను స్మరించుకోవడం ప్రతి తెలుగు వాడి బాధ్యతన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు 8వ పేజీలో

# తెలుగు వారి ఆత్మగౌరవానికి..

7వ పేజీ తరువాయి ..

దేశంలోనే 'మొట్టమొదటి పొలిటికల్ స్ట్రాటజిస్ట అని కీర్తించారని గుర్తు చేశారు. నర్సీపట్నం ప్రాంతానికి ఎన్టీఆర్ చేసిన సేవలను విజయ్ గారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 1983కి ముందు ఇక్కడ డిగ్రీ చదువుకునే సౌకర్యం లేదని, అయ్యన్నపాత్రుడు అభ్యర్థన మేరకు వెంటనే డిగ్రీ కళాశాలను ఎన్టీఆర్ మంజూరు చేశారని తెలిపారు. అలాగే పెంకుటింట్లో ఉన్న 40 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చడంతో పాటు, పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసి ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నానికి గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు నాయుడు భుజాన వేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురవేసి, ఘన విజయం సాధించడమే ఎన్టీఆర్ కు మనం అర్పించే నిజమైన నివాళి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమణమ్మ, టీడీపీ మండల నాయకులు, కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక..

7వ పేజీ తరువాయి ..

27వ తేదీ శుక్రవారం స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో ముందుగా ఈ పెండ్లి రాట ఉత్సవాన్ని నిర్వహించడం పూర్వం నుంచి వస్తున్న ఒక సాంప్రదాయమని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు చెప్పారు. స్వామివారి ఆలయంలో జరిగే ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించ వలసిందిగా ఆయన కోరారు. ఈ పెండ్లిరాట ఉత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ ఈవో భక్తులకు పిలుపునిచ్చారు.

## గొప్ప నాయకుడు ఎన్టీఆర్

( నక్కపల్లి–ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా వెండితెరను ఏలిన కథానాయకుడిగానే కాకుండా, ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రిగా, పేదల సంక్షేమం కోసం అంకితభావంతో కృషి చేసిన మహానాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రపుటల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ప్రభుత్వం అంటే ప్రజలను భయపెట్టే యంత్రం కాదని, ప్రజలకు అండగా నిలిచే వ్యవస్థ అనే భావనను నాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. అలాంటి మహానాయకుడ్ని చూస్తూ తాను ఎదిగానని, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీలో హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించడం తన జీవితంలో దక్కిన గొప్ప గౌరవమని మంత్రి అనిత పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. తెలుగు ప్రజల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి అనిత స్పష్టం చేశారు.

## మునగపాకలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

7వ పేజీ తరువాయి ..

ప్రగడ నాగేశ్వరరావు ప్రధాన అతిదిగా విచ్చేసి పేదలకు బట్టలు పంపిణీ చేశారు.తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాస రావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆదారి మంజు, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, మునగపాక పిఎస్ఎస్ అధ్యక్షులు విల్లూరు నూకనరసింగరావు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూతు ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి పురస్కారాలు అందించడం అభినందనీయం

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామ కృష్ణ ప్రసాద్

### ఘనంగా లోక్ నాయక్ ఫౌండేషన్ వార్షిక పురస్కార ప్రధానోత్సవ వేడుకలు



విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రతి ఏడాది పురస్కారాలు అందించి సత్కరించడం అభినందనీ యమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామ కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎన్.టి.ఆర్, హరివంశరాయ్ బచ్చన్‌ల పుణ్యతిథి లోక్ నాయక్ ఫౌండేషన్ వార్షిక పురస్కార ప్రధానోత్సవ వేడుకలు ఆదివారం లోక్ నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య యార్లగడ్డ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం హోటల్ దసపల్లాలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ సభలో ప్రసంగిస్తూ ఐదు వరకు తాను తెలుగు మీడియంలో చదివాక, తర్వాత ఆంగ్ల మీడియాలో చదువు కొనసాగించానని తెలిపారు. సాహిత్యంపై ఆసక్తి ఉన్న తీరిక లేకపోవడం వలన దృష్టి కేంద్రీకరించక లేకపోయానన్నారు. ఇంగ్లీషు భాష వ్యామోహంలో తెలుగు భాషను పక్కన పెట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ భాషకు ప్రాధాన్యతనిస్తూ, అంతర్జాతీయ ఇంగ్లీషు భాషను కూడా అలవర్చు కోవాలని సూచించారు. బహుభాషలు తెలిసినవారు భాషల మీద పట్టుతో పాటు అన్ని రంగాల్లో దూసుకు పోతుండడం తాను గమనించానని తెలిపారు. ఇంట్లో మాతృభాష మాట్లాడే పిల్లలు చదువులో బాగా రాణిస్తు న్నారని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ తమ మూలాలు తెలుసు కోవడం ఎంతో అవసరం అన్నారు. భాషా విషయంలో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. సభాధ్యక్షులు ఏపీ ఉప సభాపతి రఘు రామకృష్ణంరాజు మాట్లాడుతూ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సరస్వతి వరపుత్రుడని కొనియాడారు. పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి విశిష్ట అవార్డులు యార్లగడ్డ అందుకున్నారని, యార్లగడ్డ సేవలకు పిలిచి అవార్డులు ఇస్తుంటారని తెలిపారు. ఉన్నది ఉన్నట్లు సూటిగా మాట్లాడే వ్యక్తి యార్లగడ్డ అన్నారు. ఆయన లాగా ఆదర్శంగా కొనసాగించాలని తాను ప్రయత్నిస్తున్నానని తెలిపారు. 22ఏళ్లుగా బ్రేక్ లేకుండా పురస్కా రాల కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. సమయపాలన పాటించడం మామూలు విషయం కాదని, యార్లగడ్డ సమయానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తారన్నారు. తెలుగు భాషలో నిష్ణాతులైన ఎన్టీఆర్ చేత హిందీ పలికించారని గుర్తు చేశారు. ఆత్మీయ అతిథులు గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ లోకనాయక్ ఫౌండేషన్ సంస్థను ఇద్దరు ప్రముఖుల పేరుతో ప్రారంభించి నిర్విరామంగా నిర్వహించడం అభినందనీ యమన్నారు. వివిధ రంగాల్లో సేవలు అందించిన నిష్ణాతీయులను నగదుతో సత్కరించడం గర్వనీయమన్నా రు. దిగువ మధ్యతరగతిలో ఉన్న వ్యక్తి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రపంచ పేరు ప్రఖ్యాతులను యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సాధించడం గొప్ప విషయం అన్నారు. విలువలను పాటిస్తూ ఆచరించే వ్యక్తి యార్లగడ్డ అని కొనియాడారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మారుస్తున్నారనగానే తన పదవికి రాజీనామా చేశారని గంటా గుర్తు చేశారు. ఆత్మీయ అతిథి, సినీనటి ప్రభ మాట్లాడుతూ పుట్టింది తెనాలి అయినా, నటిగా జన్మనిచ్చింది అమ్మ ఊరు విశాఖ అని చెబుతూ తన తొలి సినిమా నీడలేని ఆడది వైజాగ్ బీచ్ లో షూటింగ్ జరిగిందని గుర్తు చేసుకున్నారు. మహనీయులు లేనప్పుడు గుర్తు చేసుకుంటూ లోక నాయక ఫౌండేషన్ ద్వారా పురస్కారాల ప్రధానం నిర్వహించడం అభినందనీయమన్నారు. బ్రదర్ అంటూ పిలుపు, సంస్కారం, సమయానికి షూటింగ్ కి రావడం వంటి క్రమశిక్షణ ఎన్టీఆర్ నుండే నేర్చుకున్నామన్నారు. తోటి ఆర్టిస్టులను ఎన్టీఆర్ ఎంతో గౌరవించే వారన్నారు. దాన వీర శూరకర్ణలో దుర్యోధనుడు, కర్ణుడు, శ్రీకృష్ణుడిగా మూడు పాత్రలలో ఎన్టీఆర్ పరకాయ ప్రవేశం చేశారని తెలిపారు. ఎన్టీఆర్ ఒకరకంగా కారణజన్ముడని, అటువంటి నటులు పక్కన నటించడం తన అదృష్టమన్నారు. దీక్ష, పట్టుదల, సంస్కారం, సాహసం ఎన్టీఆర్‌లో చూశామ న్నారు. ప్రతి పేదవాడు సుఖంగా ఉండాలని ఎన్టీఆర్ భావించే వారని, ఆ ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి ప్రవేశించారన్నారు. ప్రతి ఏడాది నిష్ణాయుతులైన వారిని ఎంపిక చేసి పురస్కారాలు కనిపిస్తూ యార్లగడ్డ, భార్య సౌజన్యతో కలిసి పార్వతి పరమేశ్వరుల్లాగా చక్కని కార్యక్రమం నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. చక్కని సభకు ఆహ్వానించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులు రియాన్స్, ఆళ్ల అవన్ అభినయం ప్రశంసిస్తూ ఆశిత భక్త ప్రహ్లాద పాత్రను అద్భుతంగా చేసిందని కొనియాడారు. లోక్ నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం లోక నాయక ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ పేరు మీద స్థాపించామన్నారు. భాషా సాహి త్యల సేవకు గుర్తింపుగా రెండు లక్షల బహుమతి, విశిష్ట వ్యక్తులకు లక్ష రూపాయలు జీవన సాఫల్య పుం˘స్కారం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ఇంకా ఈ పురస్కారాల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మేడ మస్తాన్ రెడ్డి, అమెరికా నుండి డా.ముక్కామల అప్పారావు, కంచర్ల రామకృష్ణ, పెద్దిబోయిన జోగేశ్వరరావు, వల్లేపల్లి శశి కాంత్, ఆళ్ళ శ్రీని వాసరెడ్డి, హాంగ్ కాంగ్ తెలుగు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పీసపాటి జయ, ప్రముఖులు పాల్గొన్నారు.

# నేత్రపర్వం.. సింహాద్రీశుని తెప్పోత్సవం

విశాఖపట్నం, జనవరి 18 ప్రభాతవార్త

"కలియుగ వైకుంఠం"గా భాసిల్లుతున్న సింహాచల పుణ్యక్షేత్రం ఆదివారం సాయంత్రం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. పుష్య బహుళ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి "తెప్పోత్సవం" అంగరంగ వైభవంగా జరిగింది. పాలకడలిపై శేషతల్పంపై విహరించే ఆ వైకుంఠవాసుని తరహాలో, కొండ దిగువన ఉన్న పవిత్ర వరాహ పుష్కరిణిలో విద్యుత్ కాంతులతో ధగధగలాడే హంసవాహనంపై స్వామివారు అమ్మవార్లతో కలిసి విహరించి భక్తులకు కనువిందు చేశారు. ఆలయ స్థానాచార్యులు డా.టి.పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు అర్చక బృందం వేదమంత్రాల నడుమ, నాదస్వర మంగళ వాయిద్యాల మధ్య ఈ ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 4:30 గంటలకు కొండపై నుండి మెట్ల మార్గం ద్వారా వైభవోపేతంగా ఊరేగింపుగా బయలుదేరిన స్వామివారు, 5:00 గంటలకు తొలి పావంచకు చేరుకున్నారు. అనంతరం 5:30 గంటల వరకు పుష్కరిణి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కొలువుదీరి భక్తులకు దర్శన మిచ్చారు. సాయంత్రం 6:30 గంటలకు, లోకకల్యాణార్థం పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ, సుందరంగా అలంకరించిన "హంసవాహనం"పై స్వామివారిని, అమ్మవార్లను అర్చక స్వాములు ఆశీనులను గావించారు. దేవస్థానం ఈవో ఎన్. సుజాత పర్యవేక్షణలో జరిగిన ఈ క్రతువులో స్వామివారు పుష్కరిణిలో మూడుసార్లు (ముమ్మార్లు) విహరించారు. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులు, నీటిలో స్వామివారి ప్రతిబింబం, ఆకాశంలో మిరుమిట్లు గొలిపే బాణాసంచా వెలుగుల మధ్య జరిగిన ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించి భక్తులు తరించారు. సింహగిరి దిగువ ప్రాంతం "గోవింద నామస్మరణ"తో మార్మోగింది. ఈ కన్నుల పండుగకు ముఖ్య అతిథులుగా భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వీరితో పాటు కార్పొరేటర్ పిసిని వరాహనరసింహం, ఆర్.డి.ఓ సంగీత్ మధుర్ పాల్గొన్నారు. వేదమంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, "లోకకల్యాణం కోసం జరిగిన ఈ పవిత్ర క్రతువులో పాల్గొనడం ఎంతో సంతోషదాయకం" అని పేర్కొన్నారు. తెప్పోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ "ఈషా డాన్స్ అకాడమీ" వారిచే ప్రదర్శించబడిన నృత్య రూపకాలు హైలైట్‌గా నిలిచాయి. కళాకారులు తమ అద్భుతమైన అభినయంతో స్వామివారి లీలలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శిస్తుంటే, వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఆ నృత్య ప్రదర్శనను వీక్షిస్తూ ఆధ్యాత్మిక ఆనందంలో మైమరచిపోయారు. తెప్పోత్సవం అనంతరం రాత్రి 7:15 గంటలకు కోనేరు మండపంలో పూజా కార్యక్రమాలు, అనంతరం ఉద్యాన మండపంలో ఆరాధన జరిగాయి. రాత్రి 8:15 గంటలకు "సర్వజన మనోరంజని వాహనం"పై స్వామివారు అధిష్టించి, సింహాచలం మాడవీధులలో గ్రామ తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. పైడితల్లి అమ్మవారి ఆలయం మీదుగా సాగిన ఈ ఊరేగింపు అనంతరం స్వామివారు తొలి పావంచ మార్గం ద్వారా తిరిగి కొండపైకి చేరుకున్నారు. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు, మంచినీటి సౌకర్యం, శానిటరీ ఏర్పాట్లను దేవస్థాన యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహించింది. గోపాలపట్నం సీఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ రామారావు, ట్రాఫిక్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను ఫైర్ ఇంజన్లను సిద్ధంగా ఉంచారు. ?ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, ఏఈఓలు, పర్యవేక్షక అధికారులు, పి.ఆర్.ఓ మరియు ఆలయ సిబ్బంది, వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

### పేదలకు పండ్లు, దుప్పట్ల పంపిణీ -తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ -జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత

పీఎం పాలెం, ప్రభాతవార్త



తెలుగువారి ఆత్మ బంధువు, యుగపురుషుడు స్వర్గీయ నంద మూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు మధురవాడ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఆది వారం పరదేశిపాలెం కూడలి, వైఎస్సార్ కాలనీల లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహాలకు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, టీడీపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు గజమాలలతో ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకుని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదలకు కూడు,గూడు,గుడ్డ అందించాలనే సంకల్పంతో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. రాజకీయాల్లో యువతకు, మహిళలకు సమున్నత గౌరవం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా,ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో జనరంజక పాలన సాగిస్తోందని వివరించారు. అనంతరం వర్ధంతిని పురస్కరించుకుని నిరుపేదల కు పండ్లు,రొట్టెలు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు వాంద్రాశి అప్పలరాజు, బోయి వెంకటరమణ,నమ్మి శ్రీను, నగరాల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి అనిత, బోయి రమాదేవి,ఈగల రవికుమార్, యువత అధ్యక్షులు కొండపురాజు, మద్దుల వీరభద్రరావు, వియ్యపు నాయుడు,టిడిపి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోర అప్పలసూరిబాబు రెడ్డి, ముచ్చి రామనాయుడు, కొత్తల శ్రీనివాసరావు, జోగేశ్వరపాత్రో, చలుమూరు శ్రీనివాసరావు(గడ్డి శ్రీను), ఈశ్వర రెడ్డి,నాగోతి అప్పలరాజు,అచ్యుతరావు, శ్రావణ్,ఇమంది రాజు,నూకరాజు, కంబపు కామరాజు,రాంబాబు, గీతవాసు, సోదిపిల్లి నారాయణరావు, కురుమోజు శ్రీను,గురయ్యారెడ్డి, మురుపిల్లి చిన్నారావు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆరాధ్య దైవం.. మహనీయుడు ఎన్టీఆర్

పీఎం పాలెం, ప్రభాతవార్త





తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసిన, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని జీవీఎంసీ 7వ వార్డు పరిధి మధురవాడ, ప్రాథమికఆరోగ్య కేంద్రం స్వతంత్ర నగర్ రోడ్డులో టిడిపి సీనియర్ నాయకులు నాగోతి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, సీనియర్ టిడిపి నాయకులు పిల్లావెంకట్రావు,వార్డ్ అధ్యక్షులు కానూరు అచ్యుతరావు, పిళ్ళా నర్సింగరావు.. హాజరై స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..పిల్లా మంగమ్మ, పిల్లా వెంకట్రావు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దశ దిశల వ్యాపిం పజేసిన, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు పిళ్ళా నరసింహారావు ఆర్థిక సాయంతో వృద్ధులకు పేదలకు చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు నాగోతి సూర్య ప్రకాష్, మామిడి దుర్గారావు, పిళ్ళారాము, పిళ్ళామోహన్ కృష్ణ, నాగోతి శివాజీ, పోతిన నాయుడు, పోతిన ప్రసాద్, కలివెలుపు బుజ్జి, పోతిన బుజ్జి, పిల్లా చిన్నారావు, నోడగల భవాని, దాసరి కాంతమ్మ, మణిగం కుమార్, గణపతి, వాసిపల్లి బండయ్యా, తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఆరో వార్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల అలంకృతం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ (పీఎం పాలెం, ప్రభాతవార్త)

# సంక్షేమ సంస్కర్త ఎన్టీఆర్

### ఘనంగా నివాళులర్పించిన ఆరో వార్డు టిడిపి అధ్యక్షుడు గరే గురునాథ్



పీఎం పాలెం, ప్రభాతవార్త

పేదలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన సంస్కర్త అన్న ఎన్టీఆర్ అని టిడిపి ఆరో వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ పేర్కొన్నారు. 30 వ వర్ధంతి సందర్భంగా వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ ఆధ్వర్యంలో ఆదివారం పిఎం జాతీయ రహదారి క్రికెట్ స్టేడియం దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి వార్డు నాయకులతో పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో వార్డులో ఘనంగా ఎన్ టి ఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళ్లు అర్పించమన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో రాజకీయ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే 100 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో సహా పెకిలించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని చెప్పారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలకు ప్రసరింపజేసిన ఎన్టీఆర్ కారణజన్ముడని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు కోటి పార్టీ సభ్యత్వాలతో ప్రభంజనం సృష్టించారని చెప్పారు. పార్టీకి వెన్నెముకగా నిలిచిన కార్యకర్తల కోసం ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్ కు దక్కుతుందన్నారు. తెలుగువారి ఆరాధ్య దైవంగా, ఆపదలో ఆదుకున్న అన్నలా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ఎన్టీఆర్ విగ్రహా దాత గొల్లంగి ఆనందబాబు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్, యార్ల గడ్డ జీవన్ కుమార్, వార్డు మాజీ కార్పొరేటర్ మాన్యాల సొంబబు, వార్డు ఉపాధ్యక్షులు మరుపిల్లి రమేష్,వార్డు సెక్రటరీ లొడగల జానకి రామ్, వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ,నక్క రమణ,ప్రసాద్,పోలిశెట్టి నాగేశ్వర రావు, కొప్పాక రామకృష్ణ, పోతిన నాయుడు,సర్వదేవుళ్ళు, షేక్ సుభాని,అప్పలరెడ్డి, భారత్,ఉమ, బలరాం, ఉమ శంకర్ వర్మ, పిళ్ళా అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిరోమణి డాక్టర్ ఆదినారాయణకు ఘననివాళి

### శ్రద్ధాంజలి ఘటించిన ప్రముఖులు

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త



పోలియో బాధితులకు కొండంత అండగా నిలిచి చేయూతను ఇచ్చి నిలబెట్టిన వైద్య శిరోమణి, ప్రజా సేవకుడు డాక్టర్ సుంకర వెంకట ఆది నారాయణరావు మృతికి దిగ్భాంతి చెందిన పలు వురు నివాళులర్పించారు. నాలుగు రోజుల క్రితం అనారోగ్యం బారినపడ్డ ఆయన శనివారం మృతి చెందారు. దీంతో ఆదివారం ఆయన భౌతికకాయానికి ప్రభుత్వలాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న వారంతా పెద్ద ఎత్తున తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. పోలియో వైద్య సహాయ ఉపశమనం పొందిన వారు, వారి కుటుంబీకులు పెద్ద సంఖ్యలో వచ్చి పార్థివదేహాన్ని సందర్శించి కన్నీటిమయం అయ్యారు. ఆదినారాయణ రావు వైద్య సేవలు గుర్తుకు తెచ్చుకుని నగర వాసులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు అంజలి ఘటించారు. గంభీరంలో వారి ఆధ్వర్యంలో స్థాపించిన ప్రేమ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రాంగణంలో కార్యక్రమం చేపట్టారు. అంత్యక్రియలకు ముందు గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పలువురు రాజకీయ నాయకులు, వైద్యులు, ఇతర అధికార, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ డాక్టర్ ఆదినారాయణ రావు అందించిన సేవలు సమాజానికి చిరస్మరణీయమైనవన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు, వైద్యులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ ఆది నారాయణ రావుకి కడసారి వీడ్కోలు పలికారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదినారాయణరావు పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధిగ్రస్తుల జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ ఆదినారాయణ రావు మరణం సమాజానికి తీరని లోటన్నారు. డాక్టర్ గా అయిదున్నర దశాబ్దాల కాలంలో 3 లక్షలకు పైగా ఆపరేషన్లు చేసిన ఆదినారాయణను పోలియో వ్యాధిగ్రస్తులకు దైవంగా భావిస్తారని పేర్కొన్నారు. పెందుర్తి శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు నివాళులర్పించారు. జిల్లాపరిషత్ అంకోసా వద్ద ప్రముఖ డాక్టర్ ఆర్థోపెడిక్ సర్జన్, పద్మశ్రీ పురస్కార గ్రహీత సుంకర వెంకట ఆదినారాయణ రావు అకాల మరణానికి చింతిస్తూ పార్థివ దేహానికి పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రోగులకు లక్షలాది శస్త్రచికిత్సలు చేసి, ఎంతోమందికి నడక నేర్పిన డా.ఆదినారాయణ అన్నారు. ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. వైద్యరంగంలో అనేక సేవలు అందించిన డాక్టర్ ఆదినారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని పేర్కొన్నారు. విశాఖ జనసేన పార్టీ అధ్యక్షులు సౌత్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గొప్ప సామాజిక వైద్య సేవాతత్పరులు డా.ఆదినారాయణరావు అన్నారు. స్థానిక వార్డు అధ్యక్షులు శ్రావణ్, 34 వార్డు అధ్యక్షులు నీలం రాజు తదితర ముఖ్య నాయకులు ఆదినారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## సంక్షేమ పథకాల సంస్కర్త ఎన్టీఆర్

7వ పేజీ తరువాయి ..

కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు కోటికి పైగా పార్టీ సభ్యత్వాలతో రికార్డు సృష్టించారన్నారు. పార్టీకి వెన్నెముకగా నిలిచే సాధారణ కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన లోకేష్ యువతరానికి దిక్సూచిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పీజీవీఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పార్టీ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్, కార్యదర్శి లొడగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. మహా శక్తి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు కేవలం ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక మహా శక్తి అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరుకాగా, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, వి.ఎం.ఆర్.డి.ఏ. చైర్మన్ ప్రణవ్ గోపాల్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు.

### రూ. 7.95 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రం నుంచి నాతవరం మండలం గన్నవరపు మెట్ట వరకు సుమారు 17 కిలోమీటర్ల మేర రోడ్ల మరమ్మతుల కోసం రూ.7.2 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, ఉత్తర వాహిని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణ మండపం నిర్మాణానికి వి.ఎం.ఆర్.డి.ఏ నిధులు రూ.75 లక్షలు మంజూరు కావడంతో, ఆ పనుల పునఃప్రారంభానికి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నర్సీపట్నంలో ఆసుపత్రి, డిగ్రీ కళాశాల వంటి ఎన్నో అభివృద్ధి పనులకు ఎన్టీఆర్ ఎంతగానో సహకరించారని గుర్తుచేసుకున్నారు. పౌరాణికమైనా, సాంఘికమైనా ఏ పాత్ర వేసినా అందులో పరకాయ ప్రవేశం చేసి మెప్పించిన గొప్ప నటుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే (అతి తక్కువ సమయంలోనే) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ప్రపంచ చరిత్రలో ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, ఆస్తిలో సగభాగం హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రూ.400 కోట్లతో నర్సీపట్నాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్పీకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, కార్యదర్శి లాలం కాశీ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జడ్పీటీసీ రమణమ్మ, స్థానిక మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోనల్ ఆఫీస్‌లో నేడు గంటా గ్రీవెన్స్

మధురవాడ, జనవరి 18, ప్రభాతవార్త

మధురవాడ జోనల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే పబ్లిక్ గ్రీవెన్స్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. మధురవాడ జోన్ పరిధిలోని 5, 6, 7, 8, 98 వార్డుల సమస్యలపై ప్రజల నుంచి ఎమ్మెల్యే వినతులు స్వీకరిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరింది.

## ఎన్టీఆర్‌కు నాయకుల ఘన నివాళి



అనందపురం, జనవరి 18, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందపురం పూల మార్కెట్, ప్రభుత్వ అస్పత్రి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లొడగల వెంకట్రావు, ఉపాధ్యక్షులు సురాల సత్య వరప్రసాద్, నాయకులు మీసాల సత్యనారాయణ, బిఆర్ బి నాయుడు, బమ్మిడి సూర్య నారాయణ, లొడగల రమణ, పాండ్రంకి అప్పలరాజు, ఎంపీటీసీలు కొట్యాడ రెడ్డి బాబు, రౌతు వెంకట్రావు, బంటుపల్లి శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీహరిపురంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

గాజువాక,జనవరి 18,ప్రభాతవార్త



జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురంలో ఉమ్మడి ఏపీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, నటరత్న నంద మూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల నిరుపేదలకు చీరల పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు ఆలపాటి సుబ్బారావు, వియ్యపు సన్యాసిరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల పక్షాన నిలిచిన మహానేత అని కొనియాడారు. బోయిదాపు అప్పలరాజు అధ్యక్షత వహించగా, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తుంగలాంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి



గాజువాక,జనవరి 18,ప్రభాతవార్త

దివంగత నటరత్న, మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా తుంగలాంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నావన సింహాచలం, సలాది అచ్చిబాబు, పెట్ల అర్జున్, బల్లంకి అప్పారావు, నావన వెంకట అప్పారావు, ఉప్పాడ రామచంద్రరావు, విరోతి వరహాలు, డాక్టర్ అనుపోజు శ్రీనివాస్ ఆచారి, గిడితూరి అప్పారావు, పెట్ల శ్రీను, పట్నాల కనకరాజు, ఎంఎల్‌పి రాజు, వై.ఎస్. జయప్రకాశం, విరోతి భవానీ శంకర్‌తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కేజీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## గాజువాకలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

గాజువాక, జనవరి 18,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా స్టీల్ టీఎన్‌టీ యూసీ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, రాష్ట్ర టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు పాల్గొన్నారు. అలాగే స్టీల్ టీఎన్‌టీయూసీ నాయకులు పెద్దాడ సోమినాయుడు, మొల్లి చిన్నోడు, వియ్యపు అప్పలనాయుడు, నంబారు చిన్న దేముడు, నంబారు పెద్ద దేముడు, గాజువాక టీఎన్‌టీయూసీ అధ్యక్షులు జి.అంజిబాబు, పల్లా యువతేజ, వియ్యపు కొండబాబు, మొల్లి రాధా ప్రకాష్, వెంకటేశ్వరావు, పంచదార్ల రారాజు పాల్గొన్నారు.

## నేటి నుంచి మాధవ స్వామి ఆలయంలో మాఘమాస ఉత్సవాలు



మాధవధార, జనవరి 18,ప్రభాతవార్త

మాధవధారలో గల లీలా మాధవస్వామి ఆలయంలో నేటి నుంచి మాఘమాస మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.జనవరి 19 నుంచి ఫిబ్రవరి 17వరకు విశేష పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మాఘ మాసం లో నాలుగు ఆదివారాలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 25న రథ సప్తమి,మాఘ మాసశీ మొదటి ఆదివారం,జనవరి 29న భీష్మ ఏకాదశి రోజున స్వామి వారి వార్షిక కళ్యాణం సాయంత్రం 6గంటల కు వైఖానస ఆగమ శాస్త్ర పండితులుచే నిర్వహించి,అనంతరం మాధవదార గ్రామంలో తిరువీధి నిర్వహిస్తారు.జనవరి 31న సదస్యం,ఫిబ్రవరి 1న నాగవెల్లి,మాఘ పౌర్ణమి, మాఘ మాసం రెండవ ఆది వారం, ఫిబ్రవరి 8న మాఘ మాసం మూడవ ఆదివారం, ఫిబ్రవరి 15న మాఘ మాసం నాల్గవ ఆదివారం, మహా శివరాత్రి, ఫిబ్రవరి 17న మాఘ మాస అమావాస్యతో మాఘా అమావాస్య నిర్వహించనున్నారు. మాఘమాసంలో ప్రతి ఆదివారం దాతల సహాయంతో నారాయణ సేవ నిర్వహించనున్నారు.

## పేదల పెన్నిధి మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీఆర్

గాజువాక,జనవరి 18,ప్రభాతవార్త



పెదగంట్యాడలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని తట్టిలేపిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన దూరదర్శి నాయకుడిగా, సంక్షేమ పాలనకు ఆద్యుడిగా దేశ చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సేసెట్టి అప్పారావు, వానపల్లి జగ్గారావు, మనోజ్, కొరికిన చంద్రరావు, మొల్లి రమణబాబు, మొల్లి సింహాద్రి, ఊరుకూటి అప్పారావుతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి కీర్తిప్రతిష్టలను చాటిచెప్పిన ఎన్‌టి రామారావు

పద్మనాభం, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగువారి కీర్తి ప్రతిష్టలను ప్రపం చానికి చాటిచెప్పిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కు తుందని మండల టీడీపీ అధ్యక్షులు కోరాడ రమణ అన్నారు. ఆదివారం పద్మనాభం జంక్షనులో ఎన్‌టిఆర్ 30వ వర్ధంతిని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి ఆయనతో పాటు ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, సీనియర్ నాయకులు గంగరాజు, నందీష్, మహేష, విజయబాబు,నాగు, రామరాజు,బుచ్చిపంతులు,పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం రమణ మాట్లాడుతూ ఎన్ టి ఆర్ ఆంధ్రుల ఆరాధ్య దైవం, కళామతల్లి ముద్దుబిడ్డని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రినాయుడు, ఎర్రిబాబు,ప్రసాదు,సిద్దనపు వెంకట్రావు, అచ్చంనాయుడు, గోవింద్, చైర్మెనులు కృష్ణంరాజు, అన్నమయ్య పాల్గొన్నారు.

## రాళ్లుతేలిన రేవిడి రెడ్డివారి కళ్లాల రోడ్డుతో అవస్థలు పడుతున్న ప్రజలు



పద్మనాభం, జనవరి 18,ప్రభాతవార్త

మండలంలో రేవిడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రెడ్డివారి కళ్లాల రోడ్డు పూర్తిగా శిధిలమైంది. దీంతో ఈ రోడ్డులో అడుగడు గున రాళ్లు తేలడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అయితే ఈ రోడ్డు తగరపువలస, పద్మనాభం రోడ్డు నుండి యానాద్రి చెరువు మీదుగా రెడ్డివారి కళ్లాల వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల పొడవన ఉంది. ఈ కళ్లాలలో ఏభై కుటుంబాలు నివాసం ఉంటున్నారు. అయితే గత ప్రభుత్వ హయామాలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు ఈ రోడ్డు అభివృద్ధికి 2019లో సుమారు 22 లక్షల రూపాయలతో శంఖుస్థాపన చేసారు.పదవీ కాలం పూర్తయిన వరకు ఆయన ఈ రోడ్డు ఊసెత్తలేదు. ప్రజల మెప్పుకొసం ఈ శిలాఫలకం వేసారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రెండు సంవత్సరాలైన ఈ రోడ్డును పట్టించుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా ఉన్నతి అధికారులు స్పందించి తమ రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 11వ వార్డులో ఎన్టీఆర్ 30వ వర్ధంతి

ఆరిలోవ, జనవరి 18, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డులో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఆదివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. అయనతో పాటు రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాకి గంగ రాజు తన సొంత నిధులతో 300 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి సేవా కార్యక్రమంలు చేసినందుకు ఎమ్మెల్యే గంగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూది అప్పారావు, గాడి సత్యం, పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె.కలిశా,పేపర్ నాయుడు రేఖా జ్యోతి, బోయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కోలాట శంకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గణబాబు



గాజువాక,జనవరి 18,ప్రభాతవార్త

ప్రమాదంలో గాయపడి కాళ్లకు శస్త్రచికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న 60వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కోలాట శంకర్‌ను ప్రభుత్వ విప్ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. శంకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న గణబాబు, త్వరితగతిన పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, పార్టీ అండ ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట 60వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మాత శ్రీనివాస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దండూరు రమేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

గాజువాక జనవరి 18,ప్రభాతవార్త



జీవీఎంసీ 58వ వార్డు ఉప్పర కాలనీ గ్రామానికి చెందిన దండూరు రమేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.47,390 చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు బాధిత కుటుంబానికి అందజేశారు. గణబాబు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వ సహాయం తక్షణమే అందేలా కృషి చేస్తామని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జింక్ ఆంజనేయ స్వామి ఆలయ మాజీ ట్రస్టీ, టీడీపీ జిల్లా నాయకులు కాకి పోలిరెడ్డి, టీడీపీ నాయకులు ఊరుకూటి పైడి రాజు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా పేదలకు చీరల పంపిణీ

గాజువాక,జనవరి 18,ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం రామకృష్ణాపురం, మల్కాపురం వద్ద ఉన్న అన్న ఎన్.టి.ఆర్. నంద మూరి తారక రామారావు విగ్రహానికి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి గణబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి, అన్న ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాక టీడీపీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం

గాజువాక,జనవరి 18,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదానశిబిరం విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి వార్డు నుంచి పార్టీ అభిమానులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలను కార్యరూపంలో పెట్టేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రౌతు శ్రీను, రాజాన రామారావు, మొల్లి ముత్యాల నాయుడు వివిధ వార్డుల ఇన్చార్జీలు, తెలుగు యువత, బీసీ విభాగం, టీఎన్‌టీసీ, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు బియ్యం పంపిణీ

గాజువాక, జనవరి 18 ప్రభాతవార్త:

జీవీఎంసీ 76వ వార్డులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు ప్రజల గళాన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్లిన నేతగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార కమిషనర్‌గా పి.ఎస్. నాయుడు నియామకం

అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం -2005 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్‌గా విశాఖపట్నం జిల్లా ప్రముఖ న్యాయవాది పరవాడ సింహాచలం నాయుడు (పి.ఎస్.నాయుడు)ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం, బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి మూడేళ్ల పాటు లేదా 65 ఏళ్ల వయస్సు పూర్తి అయ్యే వరకు (ఏది ముందుగా జరిగితే అది) ఆయన పదవిలో కొనసాగనున్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్‌కు వర్తించే వేతనాలు, అలవెన్సులు, సేవా నిబంధనలు సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం అమలులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నియామకానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ త్వరలో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పి.ఎస్. నాయుడు, కష్టపడి చదువుకుని న్యాయరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి, పట్టుదల, క్రమశిక్షణ, సేవాభావంతో అంచలంచెలుగా ఎదుగుతూ ఈ ఉన్నత స్థాయికి చేరుకోవడం విశేషమని న్యాయవర్గాలు కొనియాడుతున్నాయి. గతంలో ఆయన ఆంధ్రప్రదేశ్ టూరిజం బోర్డు డైరెక్టర్‌గా, విశాఖపట్నం ప్రధాన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారు. న్యాయపరమైన నైపుణ్యం, ప్రజల సమస్యల పట్ల స్పందించే మనస్తత్వం, నిష్పక్షపాత దృక్పథం ఆయనను ఈ స్థాయికి చేర్చిన ప్రధాన కారణాలుగా నిలిచాయి. పి.ఎస్. నాయుడు కుమారుడు హైకోర్టు అడ్వకేట్‌గా న్యాయరంగంలో సేవలందిస్తుండగా, కుమార్తె వైద్యురాలిగా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. ఆయన సతీమణి వ్యవసాయ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. ఈ విధంగా ఆయన కుటుంబమంతా సమాజ సేవకే అంకితమై ఉండడం విశేషం. ఈ అత్యున్నత బాధ్యతను స్వీకరించిన పి.ఎస్. నాయుడు, సమాచార హక్కు చట్టం అమలులో మరింత పారదర్శకత, న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తారనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో, ఆయన తన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాజీనామా చేసినట్లు అధికారికంగా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉమ్మడి విశాఖపట్నం ప్రజా ప్రతినిధులు, విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.కే. శ్రీనివాస్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎస్. కృష్ణమోహన్, పి. నర్సింగరావు, కేజేఆర్ మురళి, బైపా అరుణ్ కుమార్, ఏజీపీ కన్నూరు అప్పలనాయుడు, పైన సన్న బాబు తదితరులు పి.ఎస్. నాయుడుకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన సేవలు రాష్ట్ర ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు.

## జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### పునర్వ్యవస్థీకరణ చెందిన 10 జోన్లలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ : విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:





మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధుర వాడ, ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్, పెందుర్తి, గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం' సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యుసిడి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## పలు వార్డులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



అగనంపూడి ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామా రావు 30వ వర్ధంతి కార్యక్రమం 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్రఆధ్వర్యంలో మినీ జగదాంబ, శివాలయం వెనకాల హైవేలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దశేంద్ర, ఇల్లపు వరలక్ష్మి ప్రసాద మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవానికి నిదర్శనంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ప్రతి ఒక్కరికి అందాల ని ఆశయాలతో పార్టీని ప్రజల్లోకి నడిపించడం జరిగిందని, ఎన్టీ రామారావు మరణించిన తెలుగు ప్రజల గుండెలలో స్థిరస్తాయిగా జీవిస్తూనే ఉంటారని, ఆయన ఆశయాలు సిద్ధాంతాలను ప్రతి ఒక్క కార్యకర్త క్రమ శిక్షణతో తూచా తప్పకుండా ప్రజలకు సేవలు చేయాలని తెలియజేశారు. సేవలు మర నెల్లి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు, విందుల రాజు, గంత కోరు అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ, డొక్కా రమేష్, బేత హనుమంతరావు, కొర్రాయి నాగార్జున, మాడిస వెంకటరావు, ఈగల నర్సింగరావు, మొల్లికోటి, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, కొర్రాయి జగదీష్, గుదే శంకర్, గొల్లవిల్లి నూకరాజు కమాండో, కడవల రమణ, గజ్జల నూకరాజు, పొన్నగంటి వెంకటరమణ, కత్తి తిలక్, తలారి వెంకటరమణ, ఏదూరి గౌరి,దొప్ప చిన వెంకటరమణ, తలారి శ్రీను, దానబాల పైడికొండ, వంకర రాము, దుల్ల చెల్లారావు, పూడి సత్యారావు,అలమండ శ్రీను, పలక రాము, కందేపల్లి శ్రీను, ఎలమంచిలి రమణ, ఏదూరు శ్రీను,గంతకోరు సత్యవతి, గోపిశెట్టి పద్మ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**79వ వార్డులో......**

79వ వార్డు పరిధి స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అగనంపూడి, శివాజీ నగర్ పైలాన్ దగ్గర కీర్తిశేషులు నటసార్వభౌమ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి గాజువాక పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొని పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణం సత్యారావు, మాడిస వెంకట్రావు, వార్డు అధ్యక్షులు కరణం జగదీష్, కర్రీ దసేంద్ర, పివిఎన్ మూర్తి, మామిడి అప్పారావు, తైడా లక్షణరావు, జగదీష్, కొరాయి నాగార్జున, గంతకూర అప్పారావు, రేవతి, పల్లెల నాగేశ్వరరావు, గల్ల రాజు, సిహెచ్ రామనాయుడు గల్లా నర్సింగరావు, పప్పల సూర్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

**మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో....**

79వ వార్డు పరిధి...అగనంపూడిలో జూబ్లీహిల్స్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె అన్న ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని అన్నారు., అన్న ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరుకొను నెరవేర్చాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొల్లవిల్లి వెంకటరావు, రేవతి,శ్రీను, మురళి, స్నేహ, కుమారి, శంకర్రావు, అప్పలరాజు, లక్ష్మణరావు, సాయిరాం, కనకారావు, దేవి, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ఆరిలోవ, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక 12,13వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. 12వ వార్డు తోటగరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, పోతిన భరత్ తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డులో... వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మ గౌరవానికి భంగం కలిగిందని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదిరించి తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. అనంతరం వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఏర్పాటు చేసినటువంటి పండ్లు, రొట్టెలను వృద్ధులకు, పిల్లలకు అందజేశారు. పార్టీ నాయకులు తురకపూడి బాలస్వామి, పాత్రకొండ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు ప్రజల గర్వించు తగ్గనేత స్వర్గీయ నందమూరి తారక రామారావు

**అనకాపల్లి జనవరి 18:( ప్రభాత వార్త)**

తెలుగు ప్రజలు గర్వించదగ్గ నేత విశ్వ విఖ్యాత నటసార్వభౌమ పేద బడుగ బలహీన వర్గాల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి అనకాపల్లిలో వాడవాడలా ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించారు . స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్‌వద్దఉన్న ఎన్టీ రామారావువిగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో మాజీ శాసనసభ్యులు చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 30వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రపంచ చరిత్రలోనే ఒక సంచల నాత్మకమైన నటుడే కాకుండా విలక్షణమైనటువంటి రాజకీయ నాయ కుడిగా ప్రవేశించి అనతి కాలంలోనే ప్రపంచ రికార్డు స్థాపించి ఈ రాష్ట్రంలో తెలుగువారి ఆత్మ గౌరవం అనే నిదానంతా మొదలుపెట్టి అప్పటికి ఇప్పటికీ ఒక సుస్థిర స్థానాన్ని ఈ దేశ రాజకీయాల్లో భద్రపరుచున్నటువంటి మహనీడని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల



మాల వేసి నివాళులర్పించి, రక్తదానం చేసిన వారిని అభినందించి రక్తదాన సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు రొట్టెలు, పళ్ళు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో అనకాపల్లి లోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి, ఎన్టీఆర్ రింగ్ రోడ్డు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి, ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ వద్దు గల ఎన్టీఆర్



విగ్రహానికి, పార్క్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి, లక్ష్మీనారాయణ నగర్ లో గల పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహానికి కార్యకర్తలు, నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఎన్టీఆర్ పూర్వపు అభిమానులను సాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు వ్యక్తిగతంగా ఎంతో గొప్ప వ్యక్తి అని, రాజకీయాల్లోకి రాక ముందు నుండి దేశమంతటా ఎంతో గౌరవం మర్యాదలు పొందే వారని అన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ఎలమంచిలి, జనవరి 18, ప్రభాతవార్త:**



రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొంతిన హరీష్.ఈ సందర్భంగా గొంతిన హరీష్ మాట్లాడుతూ మనం ఈరోజు తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానటుడు, మహా నాయకుడు అయినటువంటి స్వర్గేయ నందమూరి తారక రామారావు 30వవర్ధంతిని స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామని, ఎన్టీఆర్ కేవలం ఒక నటుడు మాత్రమే కాదు ఆయన ఒక యుగం, పౌరాణిక పాత్రలో ఆయన నటించిన, పలికిన ,మాట ఆత్మవిశ్వాసం, తెలుగువారి ఆత్మగౌరానికి ప్రత్యేకంగా నిలిచాయని, అన్నారు. ఈ 30వ వర్ధంతి సందర్భంగా మనం చేయవలసింది ఎన్టీఆర్ ఆశయాలను గుర్తుపెట్టుకుని నిజాయితీగా జీవించడం సమాజానికి ఉపయోగపడేలాగా ముందుకు సాగడం అని అన్నారు. మహా నటుడు మహా నాయకుడు అయినటువంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు శారీరకంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు ఆశయాలు ఇప్పటికీ మనతోనే ఉంటాయని అన్నారు. వాడ నరసాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండల పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు లాలం భరత్ , మాజీ అధ్యక్షులు వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళులు

**పాయకరావుపేట జనవరి 18 ప్రభాతవార్త**



పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు మిఠాయిలు పంచారు తెలుగుదేశం పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు దేవవరపు వెంకటరమణ మాజీ ఎంపీటీసీ దాసరి అప్పారావు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రసంగించారు హోం మంత్రి వంగలపూడి అనిత మండల పార్టీ అధ్యక్షుడు చింతలపు వద్దు ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు దేవవరపు రాము దేవవరపు శ్రీనివాసరావు ఉండ్రాని లోవతల్లజిల్లి విశ్వనాధుని వెంకటేష్ విశ్వనాధుని చంద్రబాబు గోపాలరావు కొండబాబు బుద్దాల దావీద్ ఈసరపు సింహచలం కోన నాగేశ్వరరావు పక్కుర్తి రమణ చందక రాంబాబు కడియపల్లి సత్తిబాబు శెట్టిబలిజ సంఘం యూత్ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు ఏడుగురు వ్యక్తులు అరెస్ట్

**అనకాపల్లి, జనవరి 18: (ప్రభాతవార్త)**



జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలపై పటిష్ఠ చర్యల్లో భాగంగా అనకాపల్లి మండలంలో గోపాలపురం గ్రామంలో జూదం ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు అనకాపల్లి రూరల్ ఎస్.ఐ. జి.రవికుమార్ తన సిబ్బందితో కలిసి (పేకాట) ఆడుతున్న స్థావరంపై ఆదివారం మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో 7 గురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.7,150/ నగదు మరియు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ రవికుమార్ తెలిపారు.

## ఎస్ నరసాపురం పూర్వ విద్యార్థుల కలయిక


**పాయకరావుపేట జనవరి 18 ప్రభాత వార్త**



ఉపాధ్యాయులే తల్లిదండ్రు లుగా విద్యార్థులే కన్న పిల్లలుగా మారిన వేళ ఆప్యాయత ఆనందం అభినందనలతో కూడిన ప్రత్యేకతలను సంతరించుకొని ఎస్ నరసాపురం హైస్కూల్లో పూర్వ విద్యార్థుల కలయిక ఉపాధ్యాయులు విద్యార్థుల మనసులలో చెరగని ముద్రను వేసింది 1998 99 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు ఆదివారం హై స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు గత స్మృతులను నెమరు వేసుకున్నారు గతంలో విద్యార్థులను కొట్టి క్రమశిక్షణలో పెట్టి విద్యాబుద్ధులు నేర్పిందే వాళ్ళమన్నారు ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులను ఏమీ అనలేక విధులను యాంత్రికంగా నిర్వహిస్తున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల పాదాలు కడిగి గురువుల పట్ల తమకు గల శ్రద్ధా భక్తులను చాటి చెప్పారు అందరూ కలిసి భోజనాలు చేశారు అల్లరి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు నిండు జీవితానికి సరిపడా మెండైన జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలికి ఆనందంగా సాగనంపారు

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు

**(రాంబిల్లి జనవరి 18 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం చిన్న కలవలపల్లి, వాడ నరసాపురం, రాంబిల్లి, హరిపురం, దిమిలి, మూలజంప, మర్రిపాలెం గ్రామాలలో నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, వేడుకల్లో పాల్గొన్న యువ నాయకులు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్, గొంతిన వెంకట హరీష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని భారత రాజధాని ఢిల్లీకి చాటి చెప్పిన ఘనత దివంగత ఎన్టీఆర్ కి మాత్రమే దక్కుతుంది అన్నారు, సినీ రంగ ప్రవేశంలో తనకు తానే పోటీగా నటనను చూపించిన ఎన్టీఆర్ రాజకీయాలలో కూడా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు అగ్రగామిగా నిల్చున్న ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు , ఇంత ఘనత సాధించిన వ్యక్తి స్థాపించిన పార్టీకి మన వంతుగా అందరం కలిసికట్టుగా పార్టీని తెలుగు రాష్ట్రాలకు చాటి చెప్పాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి పార్టీ అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వర్లు (దినుబాబు), యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి. రంగనాయకులు, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షుడు ఎరిపల్లి చిట్టిబాబు,మాజీ సర్పంచ్ చోడిపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ చెల్లూరు దేవుడు, మండల కమిటీ మాజీ అధ్యక్ష కార్యదర్శి లాలం తాతబాబు, రవిరాజు, రఘురాజు, కోడ. శ్రీనివాసురావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు సూరాడా అప్పలరాజు, పైడి రెడ్డి ,జనసేన నాయకులు పప్పల నూకన్న దొర, చింతకాయల అప్పలరాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్దండపురంలో సందడి చేసిన పూర్వ విద్యార్థులు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలో ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 20042005 విద్యాసంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఉద్దండపురం సందడి చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఏఎల్ పురంలో చీరల పంపిణీ

**గొలుగొండ జనవరి 18 ప్రభాతవార్త**



తెలుగు జాతిని విశ్వవిఖ్యాతం చేసిన మహానటుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుక మండలంలో గ్రామ గ్రామాన నిర్వహించారు. మండల కేంద్రంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్య క్షుడు అడిగర్ల అప్పలనాయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణు గోపాల్ బీసీ కాలనీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పేదలకు బట్టలు పంపిణీ చేశారు. నాగాపురం, కొంగ సింగి, చోద్యం, లింగంపేట, చీడిగుమ్మల, పాకలపాడు, కొత్త ఎల్లవరం తోపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవిఖ్యాతం చేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నేతాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చోద్యం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చిటికెల సాంమూర్తి, ఆదపురెడ్డి గోపాలకృష్ణ, కొల్లు రాంబాబు, కొల్లు సత్యనారాయణ,గొలుగొండ మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరావు జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు గండేపల్లి రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి లావరాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు పోతిన లావరాజు, బొడ్డు జమీలు,నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మజ్జి రాజేశ్వరి, ఆయాగ్రామ పార్టీ అధ్

## కసింకోటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**కసింకోట, జనవరి 18, ప్రభాతవార్త;**



మండ కేంద్రమైన కసింకోటలో మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఆదివారం ఘన ఘన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనకాపల్లి టిడిపి ఇన్చార్జ్ సత్యనారాయణ తెలుగుదేశం నాయకులు వేగి గోపికృష్ణ, కాండ్రేగుల సతీష్, పెంటకోట రాము, ఉగ్గిన రమణమూర్తి, తదితరులు పాల్గొనీ ఎన్టీఆర్ బసవ తారకం విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం గర్వించదగ్గ ముద్దుబిడ్డ స్వర్గీయ ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వీరాభిమాని దివాకర్ కు ఘన సత్కారం

**అనకాపల్లి,జనవరి 18:( ప్రభాత వార్త)**



ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు అనకాపల్లి లోని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కేంప్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ లిటరేట్స్ కౌన్సిల్ గౌరవాధ్యక్షులు కర్రి దివాకర్ ను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి వీరబద్రరావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం లో దివాకర్ ఎన్టీఆర్ పట్ల అబిమానంతో అత్యున్నతమైన సేవలను దివాకర్ పార్టీకి అందించారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఇతర పార్టీ ప్రముఖులు పలువురు ఎన్టీఆర్ వీరాబిమానులను సత్కరించారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అనకాపల్లి జనవరి 18, ప్రభాతవార్త**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారు లు(మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.

## దివంగత నేత ఎన్ టి ఆర్ ఘన నివాళి

**మాకవరపాలెం జనవరి 18 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి దివంగిత నేత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి అర్పించారు.ఈమేరకు ఆదివారం మండలంలోని లచ్చన్నపాలెం, తూటిపాల,కొత్త తూటిపాల, తదితర గ్రామాల్లో ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. లచ్చన్నపాలెంలో టిడిపి సీనియర్ నాయకులు పోతల రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు నందమూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అదే విధంగా తూటిపాలలో టిడిపి నాయకులు వబ్బులరెడ్డి గోవింద,శీరంరెడ్డి రమణ ఆధ్వర్యంలో దివంగిత నేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

## గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించాలి: టీడీపీ నాయకులు శ్రీను

**కశింకోట,జనవరి 18, ప్రభాతవార్త:**



సంక్రాంతికి ప్రతి గ్రామంలో క్రీడలను ప్రోత్సహించాలని మోసయ్యపేట గ్రామ టీడీపీ అధ్యక్షుడు దుద్దెట్టి శ్రీను అన్నారు. ఆదివారం మండలంలోని మోసయ్యపేట గ్రామంలో సీతారాముల వారి తీర్థ మహోత్సవం శ్రీను ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఆటల్లో రాణించడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆణిముత్యాలను వెలికి తీయడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కరుణి గంగరాజు, సర్వసిద్ధి నాగేశ్వరరావు,అల్లు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## పేదల పెన్నిధి స్వర్గీయ నందమూరి తారక రామారావు

**ఎలమంచిలి జనవరి 18, ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తలి, కృష్ణాపురం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి పేదల పాలిటి పెన్నిధి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీ రామారావు విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు ఇతంశెట్టి సన్యా సినాయుడు, సీనియర్ తెలుగుదేశం నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కొలుకులూరు విజయబాబు పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారిని గుర్తించే విధముగా తెలుగువారి కోసం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషిచేసిన నందమూరి తారకరామారావు సేవలు మరువలేవని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కాండ్రకోట చిరంజీవి, రాజు, గెంజి శ్రీను, కంబాల శ్రీను, పులి దేవుళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్. దాడి రమేష్

**ఎలమంచిలి ,జనవరి 18, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాడి రమేష్. ఈ సందర్భంగా దాడి రమేష్ మాట్లాడుతూ తెలుగువారిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని, పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహా నాయకుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో పిల్లా శ్రీను, ఆడారి భాస్కర్, దాడి జగన్నాథరావు, అచ్చి నాయుడు, రమేష్, మంగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరిపురం, వాడ నరసాపురం, మర్రిపాలెం గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతి

**ఎలమంచిలి ,జనవరి 18, ప్రభాతవార్త:**

నియోజకవర్గం రాంబిల్లి మండలం హరిపురం, వాడ నరసాపురం, మర్రిపాలెం గ్రామాలలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లాలం భరత్. ఈ సందర్భంగా దూళి రంగనాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారికి ప్రపంచానికి చాటి చెప్పిన స్వర్గీయ నందమూరి తారక రామారావు నీ పేదవారికి అండగా నిలిచిన ఏకైక వ్యక్తిని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు ఎర్రిపెల్లి చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ప్రధాన కార్యదర్శి లాలం తాతబాబు, రవిరాజు, అజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సినీ సంగీత విభావరి కరపత్రం ఆవిష్కరణ..

**ఎలమంచిలి, జనవరి 18, ప్రభాతవార్త**



స్వరఘురి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తారీఖున నిర్వహించిన ఎన్టీఆర్ సినీ సంగీత విభావరి కరపత్రాన్ని ముత్తుర్తి రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్తుర్తి రామారావు మాట్లాడుతూ నటరత్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఈ నెల 25వ తారీకు సాయంత్రం మూడు గంటలకు పట్టణంలోని పెట్రోల్ బంక్ వెనుక స్వర ఘురి వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘ అధ్యక్షులు ఆవుపాటి సుబ్బారావు, రిటైర్డ్ విఆర్ఓ భీముని సత్యనారాయణ, ఎల్లపు పైడికొండ, సూరిబాబు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు అబ్దుల్లా, సుంకర కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్ల పంపిణీ

**అనకాపల్లి జనవరి 18, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి కార్యక్ర మం పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవ అధ్య క్షులు పులిమేర నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వ రావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు రాజకీయం అంటే పేదలకు తెలిసే విధంగా చాటిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రిగా ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చి దేశంలో మొట్టమొదటి ముఖ్యమంత్రిగా, దేశంలో ప్రతిపక్ష పార్టీలు అన్నింటిని ఒక తాటిపై తీసుకువచ్చి నేషనల్ ఫ్రంట్ కన్వీనర్ గా దేశ రాజకీయాలు నడిపిన వ్యక్తి ఎన్టీఆర్ అని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫ్యాన్స్ దూలం ప్రసాద్ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, సత్యనారాయణ స్వామి దేవస్థానం డైరెక్టర్ సూరిశెట్టి బల్లమ్మ పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి..

**ఎలమంచిలి జనవరి 18, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రుల ఆరాధ్యులు మాజీ ముఖ్యమంత్రివర్యులు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ , జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్ధపు శ్రీనివాస్, పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బోద్దపు నాగేశ్వరరావు, బోద్ధపు రమణ, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, నమ్మి రమణ, మమ్మున శ్రీను, జెర్రిపోతులఅప్పారావు, దంట్ల విజయ్, ఎం సత్తిబాబు తదితరులు పాల్గొని ఎన్టీఆర్ నివాళులర్పించారు.

## ఘనంగా పెద్ద రామస్వామి తీర్థ మహోత్సవం

**అనకాపల్లి జనవరి 18, ప్రభాతవార్త**

స్థానిక గవరపాలెం, శ్రీ పదరామస్వామి తీర్థ మహోత్సవము శనివారం రాత్రి ఘనంగా జరిగింది. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ప్రోద్బలంతో దాడి రత్నాకర్ సారధ్యంలో అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాడి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా తీర్థ మహోత్సవాన్ని తిలకించారు. ఈ తీర్థ మహోత్సవంలో రంగుల రాట్నాలు, చిన్నపిల్లలకు బొమ్మల దుకాణాలు, వివిధ రకాల తిరుబండారాలు, కోలాటాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి.




## గిరిజన ప్రాంత ప్రజలు మర్చిపోని మహోన్నతులు ఎన్.టి.ఆర్ : ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాత వార్త**

గిరిజన ప్రాంత ప్రజలు ఏప్పటికీ మర్చిపోని మహోన్నతులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి మండలకేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు, ఏ. పి. ఐ. ఐ. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన తెదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ని స్థాపించి ఆనతికాలంలోనే పసుపు జెండాను రెప రెపలాడించిన చరిత్ర ఆయనకే సొంతం అన్నారు. గిరిజన ప్రాంతంలో విద్యను అందుబాటులోకి తీసుకొని వచ్చారన్నారు. గిరిజనులకు ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలను మొట్ట మొదటిగా ఎన్టీఆర్ కల్పించారన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు, జీడిమామిడి తోటలు ద్వారా గిరిజనులు జీవనోపాదుల మెరుగుదలకు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్టీఆర్ కన్నుమూసి ముప్పై ఏళ్ల తరువాత కూడా, ఆయన చేపట్టిన అనేక చిరస్థాయి సంస్కరణలు శాశ్వతముగా చరిత్రలో నిలిచి పోయాయన్నారు. తెదేపా జాతీయ కార్యదర్శి, విద్య, ఐ. టి. శాఖల మంత్రి నారా లోకేష్ ద్వారా ఉత్తమ కార్యకర్తగా అవార్డు అందుకున్న అద్దేపల్లి చిన్నారావుకి ప్రశంసాపత్రం ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఇంటి వద్దే ఉంటున్న రాజవొమ్మంగి మండల టిడిపి సీనియర్ నాయకులు జెట్టి అప్పారావును పరామర్శించారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టిలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏ. పి. ఐ. ఐ. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏ. యం. సి. చైర్మన్ లోతా లక్ష్మణరావు, పి. ఏ. సి. ఎస్. సొసైటీ చైర్మన్ ముప్పన డింబ కేశవ్, ఏ. యం. సి.డైరెక్టర్ గట్టి మాణిక్యం, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, మండల టిడిపి ఉపాధ్యక్షులు జెట్టి మధు శేఖర్, సూరిశెట్టి సురేష్, కాళ్ళకూరి సత్యసుందరం, మరిచర్ల శ్రీనివాస్, చెక్కా పండు బాబు విశ్రాంత ఉపాధ్యాయులు వజ్రపు అప్పారావు, ముప్పన మోహన్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.





## కూనవరంలో ఘనంగా 30వ ఎన్టీఆర్ వర్ధంతి

**కూనవరం, జనవరి 18, (ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని కూనవరంలో టిడిపి పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు మాట్లాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న స్ఫూర్తిని రాజకీయాలకు పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. యుగ పురుషుడిగా కీర్తిగాంచిన మహా మనిషి అని అన్నారు.పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టడం జరిగిందని కూడా అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో శ్రీకారం చుట్టిన మహా నాయకుడిగా కీర్తి ఆర్జించారని గుర్తు చేశారు. అనంతరం కోతులగుట్ట వద్ద నున్న ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడిపి మండల ఉపాధ్యక్షులు వెలకాని ఉమ, సొసైటీ చైర్మన్ తోటకూరి వెంకటేశ్వరరావు, ఇంటి భాస్కరరావు, మోసం రాము, గడ్డిపాటి ప్రసాద్, సోములు సత్యనారాయణ, గడేసుల ప్రేమ్చంద్, కరక సర్వేశ్వరరావు, సోమన సత్యనారాయణ, హెచ్ రవి, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ

**రంపచోడవరం, జనవరి 18, (ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రంపచోడ వరం సిఐ సన్యాసినాయుడు తెలిపారు. ఆదివారం సాయంత్రం రంపచోడవరం పరిధిలో పందిరిమామిడి జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ఉపయోగాలు తెలియజేశారు. హెల్మెట్ ధరించకపోతే జరిగే అనర్థాలు ప్రతి ఒక్కరికి వివరించారు. వాహనాల రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. వాహనాలు తనిఖీ చేసి ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై భూషణం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు.. యుగ పురుషుడు..!

- మండలంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వృద్ధులకు చీరలు పంపిణీ

**కొయ్యూరు, జనవరి 18 (ప్రభాతవార్త**



మండలంలోని రాజేంద్రపాలెం లో మండల టీడీపీ అధ్యక్షులు కాకరు చంద్రరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసిసి మాజీ చైర్మన్ యంఎవి ప్రసాద్ హాజరై ఎన్టీఆర్ కి నివాళులు అర్పించి, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టి, కిలో బియ్యం రూ.2 , ఫించన్ లు వంటి పథకాలు ను ప్రవేశ పెట్టిన చరిత్ర అన్న ఎన్టీఆర్ దే నని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దువ్వరి చిట్టి బాబు, సర్పంచులు పీటా సింహాచలం, వెంకట లక్ష్మీ , బాలరాజు, నేతలు లోతా భీమరాజు , అప్పలరాజు, బాసి, చిరంజీవి, ముచ్చల రాజు, గణేష్ రాజు సన్యాసిరావు, స్వామినాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్.టి. ఆర్

**వి.ఆర్.పురం,జనవరి18,(ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎతర తొలి ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి. తారకరామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని, మాజీ జడ్.పి.టి.సి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల.రామారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం రేఖపల్లిలో ఎన్.టి.ఆర్ 30.వ వర్ధంతి వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. రేఖపల్లి జంక్షన్ లోని ఎన్.టి.ఆర్ విగ్రహానికి రామారావు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడారు. అన్న ఎన్.టి.ఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి అని, ఆయన పదవీకాలంలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి, వాటిని అమలుచేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్.పి.టి.సి వాళ్ల.రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ల.వెంకటేశ్వర రెడ్డి, కో.ఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు గొంది.చంద్రయ్య, టిడిపి మండల అధ్యక్షులు బొర్రా.నరేష్ కుమార్, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాయం.రామారావు, నాయకులు బొర్రా.నరసింహారావు, బీరక.సూర్యప్రకాష్ రావు, సవలం.రాజేంద్రప్రసాద్, రేవు.సింహాచలం, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల.సాయిప్రస్సు, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాగుల.అంజన్ రావు, ప్రముఖరాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన ఎన్టీఆర్

**చింతూరు జనవరి 18 (ప్రభాత వార్త**




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 30 వర్ధంతిని చింతూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి జమాల్ ఖాన్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ కోసం అన్న ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలను దోచుకున్నారని, పార్టీ పెట్టిన ఆరు నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి స్థానాన్ని ఆయన అధిష్టించారని, తెలుగుదేశం పార్టీ హాయంలోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, కిలో రెండు రూపాయలకే బియ్యం, పెన్షన్ పథకం, ఆశ్రమ పాఠశాలల ఏర్పాటు వండి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టి సంచలనం సృష్టించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అన్నగారి బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి , అంతేకాకుండా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. సకాలంలో పేదలకు రేషన్, ఫించన్లు అందజేసిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబు కు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎండిజహంగీర్, క్లస్టర్ ఇంచార్జ్ ఓ బిల్లునేని నరసింహారావు చౌదరి. సీనియర్ నాయకులు ఆకోజి నుకాచారి, తుర్రం చిన్న ముత్తయ్య, ఆనిగి చంద్రయ్య, మంగ వేణి,పొదిలి రామారావు, ముత్యాల శ్రీరామ్, మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు,ఎస్కే జానీ,ఎండి రియాజ్, జాఫర్,మాజీసర్పంచ్ సోడే శ్రీను,బీజేపీ నాయకులు రమణ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన క్యాలండర్ ఆవిష్కరణ

**రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో ఆదివారం సమరసత సేవా పౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జడ్డంగి గురు భవాని తోట సూరిబాబు, వూర వీర్రాజు లు క్యాలండర్ ను ప్రారంభించారు. గత నెల 26 తేదీన చికిలింత గ్రామంలో హిందూ సమ్మేళనం జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన అన్ని గ్రామాల హిందూ బంధువులుతో హిందూ సమ్మేళన క్యాలండర్ ను ముద్రించారు. అయోధ్య రామాలయ ఫోటోలతో రూపొందించిన ఈ క్యాలం డర్ ను 40 గ్రామాల్లో గల రామాలయాల్లో ఉంచామని కుప్పిలి కృష్ణారెడ్డి అన్నారు. ఆగ్రామాలకు వెళ్లి వారికి క్యాలండర్ లు, జెండాలను ఇచ్చారు. సమ్మేళనంకు హాజరైన వారిని సాంప్రదాయ కండువాలతో సత్కరించారు. 40 గ్రామాల్లో ఈకార్యక్రమాలను చేసామని అర్చక స్వాములు కోసూరి సుబ్రమణ్యం, కోసూరి పండబ్బాయి అన్నారు. జడ్డంగి గ్రామంలో తోట సూరిబాబు, వూర వీర్రాజు, సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర బాబ్జిదొర, కొంగర మురళీకృష్ణ, సింగిరెడ్డి మల్లిఖార్జునరావు, వూర నానాజీ లను సత్కరించారు. ఈకార్యక్రమంలో చలుమార్తి విశ్వనాథ్ రెడ్డి, కోసూరి సుబ్రమణ్యం, కొచ్చా భద్రం, కొండ్ల రాజుబాబు, కాకర అర్జునరావు కోసూరి పండబ్బాయి, కుప్పిలి కృష్ణారెడ్డి, జనుమూరి రాజుబాబు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**పాడేరు, జనవరి 18, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఘన ఎన్టీఆర్ పార్టీ నాయకులు,శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. వర్ధంతి పురస్కరించుకుని పాడేరు లోని ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ప్రజాసేవ, పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేతగా ఎన్టీఆర్‌ను జి.సి సి చైర్మన్ శ్రావణ్ కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన వారు అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. రోగులకు పాలు, రొట్టెలను పంపిణీ చేసి మానవతా భావాన్ని చాటారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, దారెలా సర్పంచ్ పాండురంగస్వామి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, పీ ఏ సి ఎస్ చైర్మన్ డి.వెంకట రమణ (బుజ్జి) టీడీపీ సీనియర్ నాయకులు రోబ్బీ రాము, పోలుపర్తి గోవింద్,చిట్టీబాబు, మల్లేష్,మురళి, బుక్కా జగదీశ్, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి బొర్రా విజయరాణి, సుబ్బలక్ష్మి, సర్పంచ్ లకే పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## 22 నుండి చేపట్టిన నిరవధిక ధర్నాను జయప్రదం చేయండి

**మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ**

**రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త**



కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుండి రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం మండలా లకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి శిథిలావస్థకు చేరి అధ్వానంగా తయారైన విషయం తెలిసిందే. ఈ రహదారి సమస్య పరిష్కరించే వరకూ ఈ నెల 22 తేదీ నుండి రహదారి సాధన కమిటీ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా చేపట్టిన నిరవధిక నిరసన చేయనున్నట్లు ఆదివారం సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ ఆదివారం ప్రకటన లో తెలిపారు. ఈనెల 22న గురువారం ఉదయం లక్ష్మీపురం జంక్షన్ వద్ద నిర వధిక ధర్నాకు పిలుపునిచ్చామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘాలు,ప్రజా సంఘాలు నాయకులు, వర్తక, వ్యాపార సంఘాలు, రైతులు,నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, రాజవొమ్మంగి అడ్డతీగల వైరామవరం మండలాల ప్రజలు అధికసంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరుతు న్నారు. రోడ్డు అందరికీ అవసరమని సాధనకు ఐక్యంగా కృషి చేద్దామని. మురళీ కృష్ణ కోరుతున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**ఏటపాక, జనవరి 18, ప్రభాతవార్త**



విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు ముప్పైవ వర్ధంతి సందర్భంగా తోటపల్లి గ్రామంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు గ్రామ పార్టీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య యూనిట్ ఇంచార్జ్ బాచినేని మల్లేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రెండు రూపాయలకే కిలో బియ్యం,పేదవారికి ఇల్లు మొట్టమొదట సమకూర్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోసం రాజులు,సీనియర్ నాయకులు కరి శ్రీనివాసరావు,పూరేటి వెంకటేశ్వరరావు,నలజాల వెంకటేశ్వర రావు, నలజాల శ్రీనివాసరావు,నలజాల ప్రసాద్,రావి విజయ్ మోహన్,వల్లభనేని సాయి కళ్యాణ్,చల్లగురుగుల శ్రీను,దుద్దుకూరి త్రివిక్రమ రావు,మర్లపాటి వెంకన్న ,గజ్జల బాలయ్య, కుసుమ రాజు వెంకటరత్నం ,దుద్దుకూరి కరుణాకర్,భద్రం, ఎన్టీఆర్ అభిమానులు తూము రాజేష్ ,ఫణి శర్మ పాల్గొన్నారు

## మహనీయుడు ఎన్టీఆర్ ఘనంగా నివాళులర్పించిన సియ్యారి

**అరకులోయ, జనవరి 18, ప్రభాతవార్త**



స్వర్గీయ నందమూరి తారక రామారావు మహనీయుడని, యుగపురుషుడని తెలుగుదేశంపార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా అరకులోయలో ఆదివారం ఆయన, టిడిపి శ్రేణు లతో కలిసి ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్నుదొర మాట్లా డుతూ ఎన్టీఆర్ మహనీయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలో టిడిపి మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, ఏఎంసి చైర్మన్ బోరి బోరి లక్ష్మి, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టలి దాసు బాబు, మాజీ ఫైనాన్షియల్ డైరెక్టర్ బుర్జ బారిక్ లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ పాడి చందు నిర్మల, సీనియర్ నాయకుడు రహమాన్, నాయకులు పాడి చందు, వంతల పూర్ణ, చట్టా అప్పలరాజు, సద్దు, మాజీ మండల మహిళ అధ్యక్షురాలు వంతల ద్రౌపతి, టిడిపి సీనియర్ నాయకులు నూకరత్నం. భూత్ ఇన్చార్జి పాడి మినోతి, కిల్లో శ్యామ్, కొర్ర భీమన్న, రాజు, వంతల వెంకట్రావు, డి రమేష్, కిల్లో నాగరాజు, బోయి దామోదర్, పాంగి భగత్, కిల్లో మోహన్ దాస్, కొర్ర బాలరాజు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమమ్ చిరు వ్యాపారాలు కోసం నిరుద్యోగ యువతీ యువకులు రిజిస్ట్రేషన్ చేసుకొండి - యం. పి. డి. ఓ. ఎల్ యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త**



ఈ నెల 21 తేదీన రాజవొమ్మంగి వెలుగు కార్యాలయంలో నిరుద్యోగ యువతీ, యువకులు కోసం నిర్వహించే ఉద్యమమ్ చిరు వ్యాపారాలు కోసం వర్క్ షాపు లో వివరాలను ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపిడిఓ, అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్ లోకుల యాదగిరేశ్వరరావు తెలియజేస్తున్నారు. ఆధార్, విద్యార్హత, రేషన్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలన్నారు. బుధవారం 11 గంటలకు ఆశక్తి గలవారు సకాలంలో హాజరయ్యి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరించారు.

## రిపబ్లిక్ డే పై పాఠశాల, మండల స్థాయి పోటీలు

**రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త**



రిపబ్లిక్ డే సందర్భంగా ఈ నెల 19, 20 తేదీల్లో పాఠశాల స్థాయి, 21, 22 తేదీ ల్లో మండల స్థాయి పోటీలను నిర్వహించమని పోలవరం జిల్లా ఇన్ ఛార్జి డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాలను జారీ చేశారని మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొర తెలిపారు. 24, 25 తేదీల్లో రంపచోడవరం ముసురుమిల్లి గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలల్లో పోటీల్లో విజేతల వివరాలను ఐ. టి. డి. ఏ. ప్రాజెక్ట్ అధికారికి పంపాల్సి ఉందని యం. ఇ. ఓ. కె. వి. వి. సత్యనారాయణదొర వెల్లడించారు.

## నెల్లిపాకలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం..

**ఎటపాక, జనవరి 18, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నెల్లి పాక గ్రామంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు ముప్పై వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మరణం లేని మహా నాయకుడు యుగానికి ఒక్కడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు.తరతరాలకు చెరగని చరిత్ర వ్రాసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగువారి కీర్తిని దేశ నలుమూలల చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని అన్నారు. ..నిరుపేదలకు ఆహార భద్రత. పక్కా ఆవాసం కల్పించడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న దైవం అన్న ఎన్టీఆర్ అని అన్నారు. అలాగే తెలుగుజాతికి తెలుగు సంస్కృతికి తెలుగు భాషకు ఎనలేని సేవలందించిన తెలుగు వెలుగు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ జోహార్ ఎన్టీఆర్ జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు అనంతరం నెల్లి పాక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో. సీనియర్ నాయకులు పాటి చలపతి రావు కిలారి వెంకన్న టీడీపీ మాజీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ తెలుగు యువత నాయకులు నలజల శ్రీకాంత్,మండల నాయకులు కణితి మధు, పురేటి వెంకన్న యూనిట్ ఇన్చార్జ ఏలూరు వెంకన్న, జనసేన మండల అధ్యక్షులు గంగాధర్. గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శ గోండెల నరేష్ ,మందలపు రామారావు ముప్పాల చిన్న వెంకన్న, సూర్యనారాయణ. నూకల దివ్య.. మాణిక్యాల వీరస్వామి వార్డు నెంబర్. మొద్దోజు విశ్వనాథం, పల్లాడ నవీను నరసయ్య, వీర్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావు

**: టీడీపీరాష్ట్ర కార్యదర్శి, కొట్టగుళ్లి.సుబ్బారావు:**

**పాడేరు,జనవరి18, ప్రభాతవార్త**



తెలుగు ప్రజల ముద్దు బిడ్డ అన్న ఎన్టీఆర్ 30 వ వర్ధంతి పురస్కరించి పాడేరు మేజర్ పంచాయతీ ప్రధాన కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యువ నేత కొట్టగుళ్లి. సుబ్బారావు ఆధ్వర్యంలో నిలువెత్తు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ పెద్దలు మాజీ మంత్రి మణి కుమారి,, టూరిజం డైరెక్టర్ కిలో రమేష్ నాయుడు,మాజీ జెడ్పి చైర్మన్ వంజంగి కాంతమ్మ గారు, పాడేరు సర్పంచ్ కొట్టగులు ఉషారాణి పెద్దలు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన నేత అన్న ఎన్టీఆర్ అని యువకుల సైతం ప్రజలందరి గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకొని గిరిజనులకు 8వ తరగతి 9వ తరగతి 10 తరగతి చదువుకున్నటువంటి గిరిజన యువత యువకులకు ఉద్యోగ అవకాశాలు చిరస్మరణీయంగా ఇచ్చిన నాయకుడు నందమూరి తారకరామారావు. నేడు అన్న ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించి నిరుపేదలకు ఉచిత వస్త్ర దానం తో పాటు పలు సేవా కార్యక్రమాలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి యువ నేత కొట్టగుల్లి. సుబ్బారావు చేపట్టారు. ఆయనతోపాటు మొట్టమొదటిగా ఆడ కూతుర్లు కొట్టగుల్లి యుతికా చేతన, కే గీతిక ఆనంది పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్‌కు నివాళులు

**అడ్డతీగల జనవరి 18 ప్రభాతవార్త**



మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జర్త వెంకటరమణారెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30 వ వర్ధంతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా అడ్డతీగల మండలం కేంద్రంలో జండా వితరణ చేశారు ఈ సందర్భంగా జర్త వెంకటరమణారెడ్డి మాటలాడు తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహావ్యక్తి. నటనతో పాటు నాయకత్వంలోనూ చెరగని ముద్ర వేసిన విశ్వవిఖ్యాత నట సార్వభౌ మ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాము తెలిపారు. కార్యక్రమంలో అడ్డతీగల మండల మాజీ పార్టీ అధ్యక్షులు, వంక సతీష్ గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, ఆడారి నాగబాబు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి వడ్డే రాంబాబు, సీనియర్ నాయకులు జుజ్జువరపు శ్రీనివాస్ చౌదరి,కేసనకుర్తి ఆనందరావు, బిత్తర భూదేవి, దొమ్మేట అప్పారావు, అట్ట శ్రీను, మేడిశెట్టి శ్రీనివాసరావు, నక్క ప్రేమ్ కుమార్, నెరం వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షులు ,చెక్క అబ్బులు, అన్నం అబ్బాయి రెడ్డి, చదల చితుకుల రెడ్డి, సాలమర్తి వీరపురెడ్డి, బూత్ ఇన్చార్జులు, బిత్తర అనిల్ కుమార్, సింగోజి శ్రీను, కొల్లా బత్తుల సురేష్, మహిళా నాయకులు, చెక్క వరలక్ష్మి, చింటోజి బాపనమ్మ, టీడీపీ నాయకులు, దబ్బకోట ముసలయ్య, వేగి కృష్ణ, బీరా బాలయోగి, గొర్ల సాగర్, సాకేటి రాజా, కొమలి తాతారావు, కింగ్ మంత్ సురేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## కిండంగిలో.. ఎన్టీఆర్ కు ఘన నివాళి

**పాడేరు,జనవరి18, ప్రభాతవార్త**

టిడిపి వ్యవస్థాపకులు,మాజీ సిఎం నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకుని పాడేరు మండలం కిండంగిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు నివాసంలో ఎన్టీఆర్ వర్ధంతి నీ ఆదివారం నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 1/19/2026 12:48 AM Page 1



## అప్పలరాజుపై పీడియాక్ట్ పెట్టడం చాలా దుర్మార్గం

: సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్షులుశేషబాబు.

యస్ రాయవరం జనవరి 18 (ప్రభాతవార్త )



అప్పలరాజు పై పీడియాక్ట్ పెట్టడం చాలా దుర్మార్గం శేషబాబు అన్నారు. అప్పలరాజు కుటుంబాన్ని పరామర్శించిన అయన మాట్లాడు తూ. దమ్ముంటే ప్రజల పక్షాన పోరాటం చేసే నాయకులు పై కాదు గంజాయిఅమ్మే వాళ్ళని ఎర్రచందనం నుండి ఇసుకమేఅమ్మే వాళ్ళని బ్రాందీ అమ్మే వాళ్ళపై పి డి యాక్ట్ కేసు పెట్టాలి. రౌడీషీటర్ లో ఉన్నవాళ్ళ ను పీడియాక్ట్ కేసులు పెట్టాలి కానీ పేద ప్రజల కోసం.మత్యకారుల కోసం రైతుల కోసం పోరాడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి పీడియాక్ట్ పెట్టండి చాలా దుర్మార్గం. ఈ టిడిపి కుటమీ ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్ అనిత లోకేష్ చిత్త శుద్ధి ఉంటే అప్పలరాజు విడుదల చేయాలని చంద్రబాబు నాయుడు ల్నెపలేసుకుని మరి ప్రజల కోసం పనిచేసే అప్పలరాజు విడుదల చేయాలని లేని పక్షంలోరాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మండలంలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. అప్పలరాజు ఒక్కరిని అరెస్ట్ చేసినంత మాత్రాన ఉద్యమాలు ఏమి ఆగిపోవని. అనేకమంది అప్పలరాజులు పుట్టుకొస్తారని ఖమ్మం జిల్లా కార్యదర్శి అర్పి రెడ్డి తుని తాండవ పోరాటంలో రైతుల కోసం కార్మికుల కోసం పోరాటంలో ఇద్దరం కలిసి పనిచేశామని అప్పారెడ్డి అన్నారు.రైతుల కోసం కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తిని అప్పలరాజు ను విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మిల్స్ కాకినాడ జిల్లా పద్మ మాట్లాడుతూ పేద ప్రజల కోసం రైతుల కోసం పోరాడుతున్న అప్పలరాజు కేసు పెట్టడం చాలా దుర్మార్గపు చర్య అని అప్పలరాజు వదిలేవరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జి అప్పారెడ్డి శ్రీనివాస్.ఏపీ వ్యవసాయ జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ లచ్చుమ్మ అబ్బాయి ప్రసాద్ తలుపుతదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేసిన ఘనత దివంగత ఎన్టీఆర్ ది

రాంబిల్లి జనవరి 18 (ప్రబాతవార్త



రాంబిల్లి మండలం వెంకటాపురం జంక్షన్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపించిన ఎలమంచిలి జనసేన శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు, పక్కా ఇల్లు, రూ 2 కి కిలో బియ్యం, ఉచిత వస్త్రాలు మొదలగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం ద్వారా పేద ప్రజల మనసును గెలుచుకున్న ఏకైక తెలుగువాడు దివంగత నందమూరి తారక రామారావు అని కొనియాడారు, మహిళలకు ఆస్తిలో సమాన వాటాతో పాటు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి అని చెప్పింది ఆయనేనని గుర్తు చేశారు, తెలుగుజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియచెప్పిన నాయకుడు కూడా అతనేనని, అలాగే సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లో 100 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు, ఈ సందర్భంగా తెలుగు ప్రజలు పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని జరుపుకోవాలని జరుపుకుంటున్నారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో తీర్థ మహోత్సవం జరుపుకోవాలి:

ఎలమంచిలి జనవరి 18, ప్రభాతవార్త:



నేడు పట్టణంలో ధర్మవరంలో గల కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ధనుంజయరావు ఉత్సవ కమిటీ సభ్యులకు కనకమహాలక్ష్మి తీర్థ మహోత్సవమును శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. గుర్రప్ప కళ్యాణమండపం, రైల్వే స్టేషన్ రోడ్, రామచంద్రమ్మ గుడి దగ్గర, వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న స్థలములో ప్రజలందరూ ఆ నిర్దేశ ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. తీర్థ మహోత్సవమునకు వచ్చే ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎవరు అతిక్రమించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సావిత్రి,ఉత్సవ కమిటీ చైర్మన్ కొటారు సాంబశివరావు, సభ్యులు కొటారు నరేష్, రాము, ఏబీ ఎల్ రాజు, తాటిపాకల మాణిక్యాలరావు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. శక్తి: కొప్పిశెట్టి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు కేవలం ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తి అని ఆయన ఏర్పాటు చేసిన పార్టీ ఈనాడు ప్రపంచంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఒక చరిత్ర సృష్టించిందని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయం వద్ద చిత్రపటానికి ఆయన పలుమార్లు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొప్పిశెట్టి వెంకటేష్ ,మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంకటేష్ చేతుల మీదుగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి పనులకు ఎన్టీఆర్ ఎంతగానో సహకరించారని గుర్తుచేసుకున్నారు. పౌరాణికమైనా, సాంఘికమైనా ఏ పాత్ర వేసినా అందులో పరకాయ ప్రవేశం చేసి మెప్పించిన గొప్ప నటుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే (అతి తక్కువ సమయంలోనే) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ప్రపంచ చరిత్రలో ఎన్టీఆర్కే దక్కుతుందన్నారు. మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, ఆస్తిలో సగభాగం హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఊహించని అభివృద్ధి కనిపించిందని అన్నారు . ముందుగా పార్టీ కార్యాలయంలో వెంకటేష్ కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవర సత్యనారాయణ, సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు( పెంకులరాజు) . కర్రీ వెంకట సత్యనారాయణ (కే.వి. ),మీగడ సత్యనారాయణమూర్తి, కొప్పిశెట్టి జగదీష్, కొలుకులూరి సురేష్ వర్మ, వైబోయిన వెంకటరమణ, వెలగ శ్రీనివాసరావు, ప్రగడ వీరబాబు ,నడిగట్ల వెంకటరమణ, చిలుఊరి రాము రాజు, కట్టమూరి మోహన రావు ,పచ్చిపులుసు నాగేశ్వరరావు, కొప్పిశెట్టి హేమలత, రెడ్డి వరహాలు, అజీమ్, మునిషా బేగం ,కర్రీ ఆంజనేయులు, బిజెపి జిల్లా నాయకులు కోసూరు శ్రీనివాసరావు లతోపాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## అమ్మవారి తీర్థ మహోత్సవంలో పాల్గొన్న కరణం ధర్మశ్రీ

(రాంబిల్లి జనవరి 18 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామంలో భక్తులతో సందడి వాతావరణం నెలకొంది, ఆదివారం జరిగిన పైడితల్లమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవానికి పలువురు నాయకులు, ప్రముఖులు హాజరు కావడంతో గుడి ఆవరణలో జన సంద్రోహంతో నిండిపోయింది, ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం అమ్మవారు ఆశీస్సులు ఎల్లప్పుడు మనకి ఉండాలని కోరారు, ఉదయం నుంచి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు, ఈ వేడుకలో పాల్గొన్న నాయకులు జడ్పిటిసి ధూళి. నాగరాజు, మాజీ ఎంపీపీ తిరుపతిరావు, దాచేపల్లి సరయ్య శెట్టి, పప్పల కోటేశ్వరరావు, మోటూరు రాఘువేంద్ర, కరెడ్ల నాగరాజు, నందవరపు జోగారావు, ద్వారపురెడ్డి గోవిందరావు మరియు వైసీపీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని రాజయ్య పేట, బోయపాడు గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఒరిస్సా రాష్ట్రంలో కోణార్క్ లో సూర్య దేవుడు ఆలయానికి రాష్ట్ర హోం శాఖ విపత్తు నిర్వహణ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు కూటమి నాయకులు ఆధ్వర్యంలో 75000 వేలు రూపాయలు విరాళంగా అందజేశారు. ఆదివారం హోం మంత్రి ఆదేశాల మేరకు ఒరిస్సా వెళ్లి సూర్య దేవుడు ఆలయాన్ని దర్శించుకుని నిర్మాణానికి ఆర్థిక సహాయం రాజయ్యపేట ఎంపిటిసి పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు కోణార్క్ పెద్దలకు అందజేశారు. వెళ్లిన వారిలో రాజయ్య పేట, బోయపాడు, గ్రామ పెద్దలు పిక్కి లోకరాజు, పిక్కి సత్తియ్య, పిక్కి అప్పలరాజు, పిక్కి గురుమూర్తులు, గంగిరి సింహాచలం, కోడ కోదండారావు, గోసల పెద్దబ్బాయితదితరులు ఉన్నారు.

## కూడు. గూడు. గుడ్డ సంక్షేమ పథకాలు తెలుగు రాష్ట్రాలకు అందించిన ఘనత దివంగత మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్

(యస్ రాయవరం జనవరి 18 ప్రబాతవార్త)



యస్ రాయవరం మండలంలో అడ్డరోడ్డు జంక్షన్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి. నివాళులు అర్పించారు. 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా. టిడిపి మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు, పక్కా ఇల్లు, రూ 2 కి కిలో బియ్యం, ఉచిత వస్త్రాలు మొదలగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం ద్వారా పేద ప్రజల మనసును గెలుచుకున్న ఏకైక మహాను భావులు దివంగత నందమూరి తారక రామారావు అని కొనియా డారు, మహిళలకు ఆస్తిలో సమాన వాటాతో పాటు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి అని చెప్పింది ఆయనేనని గుర్తు చేశారు, తెలుగుజాతి గొప్ప తనాన్ని ప్రపంచానికి తెలియచెప్పిన నాయకుడు కూడా అతనేనని, అలాగే సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లో 100 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని ఈ సందర్భంగా తెలుగు ప్రజలు పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని జరుపుకోవాలని జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంతోపాటు పలు గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటలక్ష్మి వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు జడ్పిటిసి కాకర దేవి. మాజీ సర్పంచ్ వెంకటరాజు. సోమిరెడ్డి రాజు అల్లు నరసింహమూర్తి.కోన అప్పలరాజు.బత్తుల వాసు ముప్పిన శ్రీను కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళులు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని ఉద్దండపురం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా కూటమి నాయకులు, టి డి పి సీనియర్ నాయకులు తుమ్మల వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పొడగట్ల సన్యాసిరావు , తుమ్మల వీర బాయ్, జనసేన సీనియర్ నాయకులు పేకేటి చిన రాజారావు, బొడ్డా రాజు ,కొంతం వీరబాబు, కొంతం రమణ, వంగలపూడి రమణ, గంద్రకత్తెర నాగేంద్ర , చిన్న ,కొంతం బుజ్జి, మారం శివ ,ఎరుబంది శ్రీను, తుమ్మల దొరబాబు, తుమ్మల నర్సింగరావు, పొడగట్ల రాజు, పేకేటి గోవిందు, తుమ్మల గోవిందు, తుమ్మల దొరబాబు, కోలా నాగేశ్వరరావు, ఎరుబంది శ్రీను, శ్రీను, తుమ్మల నర్సింగరావు, తుమ్మల ఈశ్వరరావు, మేకల అప్పన్న, మేకల రామదాసు, తుమ్మల రాజారావు, తుమ్మల అప్పారావు, డాట్ల కుమార్, తుమ్మల చిట్టప్పారావు, తుమ్మలవిజయ్, తుమ్మల శ్రీను ,పాలూరి అప్పన్న, పాలూరి సూరిబాబు, పాలూరి అప్పారావు, గొల్లపల్లి సత్తిబాబు, మేకల నాగు, అధిమల రమణ, కోలా పాటి బాబ్జీ ,గర్లంక తాతారావు, కుర్ర బద్రి ఉన్నారు .

## కొత్తపాలెం గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి..

ఎలమంచిలి జనవరి 18, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో పిల్లా అదిబాబు రాపేటి వెంకట్ పాల్గొని రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దాడి బుజ్జి, బొడ్డేటి సంతోష్, ఆడారి వెంకట శ్రీను, పిల్లా నాగు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేర్వేరు గ్రామాల్లో కోడిపందాలపై పోలీసులు దాడులు

(రాంబిల్లి జనవరి 18 ప్రభాతవార్త)





రాంబిల్లి మండలం కొప్పు గుండు పాలెం, మామిడి వాడ గ్రామలలో అక్రమ కోడిపందాలపై పోలీసులు దాడి నిర్వహించారు, ఎస్సై డి. నాగేంద్ర సిబ్బందితో కలిసి కొప్పుగుండుపాలెంలో అక్రమంగా కోడిపందాలు నిర్వహించిన ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రెండు కోళ్లు మరియు 1150 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు, అలాగే మామిడివాడ గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న ఇద్దరు జూదగాళ్లను పట్టుకుని వారి వద్ద రెండు కోళ్ళు మరియు 750 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు, ఈ సందర్భంగా సీఐ సిహెచ్. నర్సింగరావు మాట్లాడుతూ కోడి పందాలు, జూదం, పేకాట, మత్తుపదార్థాలు వంటి కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతున్నామని ఇటువంటి అక్రమ కార్యక్రమాలకు అందరూ దూరంగా ఉండాలని, ఇటువంటి చట్ట ఉల్లంఘన పనులు చేసిన వారు చట్టరీత్యా శిక్షింపబడతారని ప్రజలు ఎవరు సహకరించవద్దని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకుపై విద్యా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎక్కువ అవకాశాలు: యంఇఓ శ్రీరామమూర్తి

(యస్ రాయవరం జనవరి 18 ప్రభాత వార్త )

15 సంవత్సరాల తర్వాత విద్యార్థులు. ఉపాధ్యాయులు ఆత్మీయ కలయి కజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మవరం అగ్రహారంలో 2009 2010 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులను ఎడ్ల బండి పై ఊరేగింపు జరిపి స్వాగతించడం గ్రామస్తులను ఉపాధ్యాయులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఆనాటి ప్రధానోపాధ్యాయులు నేటి మండల విద్యాశాఖ అధికారి శ్రీరామమూర్తి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. పూర్వ విద్యార్థులందరూ సంస్కారం తో కూడిన వినయ విధేయత కలిగి ఉండాలని తల్లిదండ్రులను పెద్దలను గౌరవించాలని పాఠశాల పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ విద్యార్థులు చేర్పించాలి. అయ్యేలా సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

(రాంబిల్లి జనవరి 18 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామంలో ఆదివారం జరిగిన పైడితల్లి అమ్మవారి తీర్థ మహోత్సవమునకు హాజరైన ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్. ఈ వేడుకకు హాజరైన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ వారు ఘన స్వాగతం పలికి అర్చకులచే ప్రత్యేక కుంకుమ పూజలు, అభిషేకములు జరిపించి తీర్థ ప్రసాదములు అందించినారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని కోరుతున్నానాని అన్నారు, ఈ వేడుకలో ఆలయ ప్రాంగణమంతా దీప అలంకరణలతో, కోలాటములతో, డీజే లతో ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలి.. సి. ఐ. గౌరీశంకర్

రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త

రోడ్డు భద్రత నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గౌరీశంకర్ వాహనదారులకు అవగాహనను కల్పించారు. ఆదివారం జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా 516 ఈ జాతీయ రహదారిపై సి. ఐ గౌరీశంకర్, ఎస్. ఐ. చినబాబు లు సంయుక్తంగా వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలను వేశారు. ఈ సందర్భంగా సి. ఐ. గౌరీశంకర్ మాట్లాడుతూ ప్రతీ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు సహాయాన్ని అందించి ఆదుకోవాలన్నారు. మైనర్లు వాహనాలను వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలను తీసుకొంటామన్నారు. ప్రవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చినబాబు, హెడ్ కానిస్టేబుల్ శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులతో ప్రమాణం చేయించిన కొయ్యూరు పోలీసులు

కొయ్యూరు జనవరి 18 ప్రభాతవార్త

ఇకపై ఎన్నడూ డ్రైవింగ్ నిబంధనలు అతిక్రమించబోమని వాహనదారులతో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ, సిబ్బంది ప్రమాణం చేయించారు.రోడ్డు భద్రత చర్యలలో భాగంగా మండలంలోని భీమవరం చెక్ పోస్ట్ వద్ద మోటారు వాహన నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులతో సురక్షిత వాహన ప్రయాణంపై ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే కాకుండా, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, వేగంగా వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేసారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ద్వారా వాహనదారుల్లో బాధ్యతాభావం పెంపొందించి, వారి భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా కాపాడడమే లక్ష్యమని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు..

## చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన.

చింతూరు జనవరి 18 ప్రభాత వార్త

రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. రహదాల పై జరిగే ప్రమాదాలను నివారించటంలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించడంతోపాటు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేవారు సీటు బెల్టును ధరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆపి అవగాహనా కలిపించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తూ హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తూ చింతూరు సిఐ గోపాలకృష్ణ,ఎస్సై రమేష్ చేతుల మీదగా గులాబీ పూలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు వారిని ఆదర్శంగా తీసుకొని మిగతా వాళ్ళు కూడా హెల్మెట్లు ధరించి వాహనాలపై ప్రయాణం చేయాలని వారు సూచించారు. రోడ్డు భద్రత నియమాలు మరియు వాహన ఇన్సూరెన్స్,ఫిట్నెస్ సర్టిఫికెట్లు మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు సెల్ఫోన్ డ్రైవ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్ ప్రయాణించరాదని తెలియజేశారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంతుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చింతూరు సిఐ గోపాలకృష్ణ తెలిపారు.

## నేడు పాడేరులో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కోన తాతరావు పర్యటన

పాడేరు,జనవరి18, ప్రభాతవార్త:

ఈ నెల 19 వ తేదీ సోమవారం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కోన తాతరావు అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని పాడేరు బ్రాంచ్ పరిధిలో ఉన్న హుకుంపేట జీకే గూడెం తదితర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పీఏసిఎస్ ను సందర్శించి నేరుగా గిరి జన రైతాంగంతో ముఖముఖి నిర్వహించనున్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న క్రాప్ రుణాలు, అర్ఓఎఫ్అర్, పట్టాలు,ఆప్కాబ్,నాబార్డ్ సహకారంతో స్వయం ఉపాధి పథకాలు అమలు వంటి విషయాలపై చర్చించనున్నారు. చైర్మన్ అధికారిక కార్యక్రమంలో పీ ఏ సి ఎస్ సంఘాల చైర్మన్లు, రైతులు,బ్యాంక్అధికారుల్లు,జనసేన,బిజెపి నాయకులు పాల్గొనాలని బ్యాంక్ అధికారులు కోరారు.

## కలిసిఉంటేనే స్థానిక విజయం.. లేదంటే పరాజయం

### స్వపార్టీలో వర్గాల తీరుపై జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ ఆవేదన

కొయ్యూరు జనవరి 18 ప్రభాతవార్త

టిడిపిలో వర్గ విభేదాలకు స్వస్తిచెప్పి, అందరూ ఏకతాటిపై నడిస్తేనే రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించవచ్చునని, లేదంటే పరాజయం తప్పదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి.ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సమావేశానికి అందరినీ ఆహ్వానించినా, కొంతమంది హాజరు కాలేదని, అలాగే ఆదివారం జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలకు కూడా ఒక వర్గం నేతలు డుమ్మా కొట్టారని అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి నేతృత్వంలోనే అందరూ కలిసి పనిచేస్తే స్థానిక సమరంలో ఎక్కువ సర్పంచులు, ఎంపీటీసీల స్థానాలను కైవసం చేసుకోవచ్చు నని అభిప్రాయపడ్డారు. ఇంతవరకు ఎలా ఉన్నా, ఇకపై అందరూ కలిసి ఉంటే పార్టీకి మంచిదని ఆయన హితవు పలికారు.

## అడ్డతీగల ఫారెస్ట్ రేంజ్‌లో సస్పెన్షన్ల కలకలం..??

అడ్డతీగల, జనవరి 18,ప్రభాతవార్త

పోలవరం జిల్లా అడ్డతీగల ఫారెస్ట్ రేంజ్ అధికారి తో పాటు ఒక బీట్ ఆఫీసర్‌పై పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్) సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడం అటవీ శాఖలో ఆరోపణలు ఒక్కసారిగా కలకలం రేపి నిర్ధారణ అయ్యాయి. ఇటీవల అడ్డతీగల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో గల ప్రాంతం నుంచి చెట్టు కలపను పాత చలానాతో అక్రమంగా తరలిస్తున్న సమయంలో సూదికొండ ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనపై అడ్డతీగల సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (సబ్ డీఎఫ్ఓ) సుబ్బారెడ్డి విచారణ చేపట్టారు. విచారణలో ఆ చెట్టు అడ్డతీగల ఫారెస్ట్‌లోని ఆస్తి ప్రాంతం (కాంపొండేషన్ ఏరియా) నుంచి అక్రమంగా తరలించబడినట్లు తేలింది. ఇదే తరహాలో బిళ్ల కర్రను కూడా అక్రమంగా తరలిస్తున్న మరో ఘటనను ఫారెస్ట్ అధికారులు గుర్తించి పట్టుకున్నారు. ఈ రెండు ఘటనలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టగా, ఫారెస్ట్ రేంజ్ అధికారి అనుమతులతోనే అక్రమ తరలింపులు జరిగాయని విచారణలో స్పష్టమైందని అధికారులు తెలిపారు. వివరాలతో క్రింది స్థాయి అధికారులు పీసీసీఎఫ్‌కు నివేదిక పంపించారు. నివేదికను పరిశీలించిన అనంతరం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, అక్రమాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుమతి ఇచ్చినట్లు నిర్ధారణ కావడంతో అడ్డతీగల ఫారెస్ట్ రేంజర్‌తో పాటు ఒక బీట్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేసినట్లు అడ్డతీగల సబ్ డీఎఫ్ఓ సుబ్బారెడ్డి తెలిపారు. అటవీ సంపదను కాపాడాల్సిన బాధ్యత వహించే అధికారులే అక్రమాలకు సహకరించడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన అటవీ శాఖలో పర్యవేక్షణ వ్యవస్థపై, అంతర్గత నియంత్రణలపై కీలక ప్రశ్నలు లేవనెత్తుతోంది. అక్రమ వనదోపిడీని అరికట్టేందుకు కఠిన చర్యలు అవసరమని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని పర్యావరణవాదులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## 9 జిల్లాల్లో గల అడవులు.. పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధం.. పి. సి.సి. ఎఫ్. ఓ బి. ఎన్. ఎన్. మూర్తి

రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త

9 జిల్లాల్లో గల అడవులు, పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ పూర్తిగా నిర్మూలన కు చర్యలు తీసుకుంటున్నామని సి. పి. సి.సి ఎఫ్ ఓ బి. ఎన్. ఎన్. మూర్తి అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణులు సర్వే వేగవంతంగా జరుగుతుందన్నారు. వన్యప్రాణులు, పర్యాటక ప్రాంతాలు, అడవుల్లో ప్లాస్టిక్ వినియోగించినట్లు గుర్తిస్తే జరిమానాను వేయడం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ప్లాస్టిక్ నిషేధం కఠినతరం చేస్తున్నామన్నారు. రాబోయే వేసవిలో అడవుల్లో అగ్ని ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలను చేపట్టనున్నామన్నారు. అనంతరం పొక్స్ పేట, అడ్డతీగల, మారేడుమిల్లి అటవీ శాఖ కార్యాలయాలను తనిఖీలు చేశారు. ఈకార్యక్రమంలో డి. ఎఫ్ ఓ శివకుమార్ గంగూల్, అడ్డతీగల ఆబ్ డి. ఎఫ్ ఓ సుబ్బారెడ్డి, రాజవొమ్మంగి రేంజర్ ఉషారాణి, సిబ్బంది మధు, నరేష్ కుమార్, అప్పారావు, ఆనంద్, సూర్యప్రసాద్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలి: ఇల్లా చిన్నరెడ్డి

చింతూరు జనవరి 18 ప్రభాతవార్త




తెలుగుదేశం పార్టీ వ్యవస్థ పాక అధ్యక్షులు, పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి ని చింతూరులో ఘనంగా నిర్వహించారు చింతూరు టీడీపీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి అరకు పార్లమెంటరీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జిల్లా చెన్నారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. పార్టీ స్థాపించి 9 నెలల కాలం లోనే పార్టీ నీ అధికారం లోకి తీసుకురావడం, రెండు రూపాయలకె కీలో బియ్యం పేదలకు ఇవ్వడం, మండల వ్యవస్థను తీసుకురావడంతో చింతూరు అభివృద్ధి పథంలోకి వచ్చిందని, రెసిడెన్షియల్ స్కూల్ తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దే అని, పటేల్ పట్వారి రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థ తీసుకొచ్చిన ఘనత కూడా ఎన్టీఆర్ ది అని ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పేదలకు మధ్యతరగతి మేలు చేశారు అని ఇల్లా చిన్నరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి వాసా శ్రీరామ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కట్ట శంకర్, మహిళ అధ్యక్షురాలు కారం అచ్చామ, యూనిట్ ఇంచార్జి కుంజా బాలకృష్ణ, మైనార్టీ మండల అధ్యక్షుడు ఫాతే అహ్మద్, కో క్లస్టర్ ఇంచార్జ్ పొదిలా రామారావు, సీనియర్ నాయకులు సయ్యద్ ఆసిఫ్, పెద్ద సీతనపల్లి అధ్యక్షుడు శ్యామల వినోద్ కుమార్, కొత్తపల్లి గ్రామ శాఖ కార్యదర్శి రమణారెడ్డి, హాస్పిటల్ కమిటీ మెంబర్ కారం సత్యవతి, సోడి రాములమ్మ, బూత్ ఇంచార్జ్ ఓబుల్నేని పుణ్యశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త 25



## ప్రతిభతో గ్రామాలకు గుర్తింపు రావాలి..

చీపురుపల్లి జనవరి 18 ప్రభాతవార్త

గ్రామస్థాయిలో విద్యాభ్యాసం చేసి ఉద్యోగాలు సంపాదించుకొని ప్రతిభావంతులుగా గ్రామాలకు గుర్తింపు తేవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా చీపురుపల్లి మండలం గొల్లలమలగంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ప్రత్యేకించి గ్రామ నివాసి స్టైలిష్ట బ్రాంచ్ మేనేజర్ కాకినాడకు చెందిన ఎం వెంకటరమణ ఎస్సై మన్మధరావు సిరిపురపు కోటి ఎస్ఐ పిసిని శ్రీరాముల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలకు విద్యార్థులకు క్రీడాకారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి పోటీలలో గోల్పొందున విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించడం హర్షనీయమని ఉద్యోగాలు సాధించిన ఇద్దరు కానిస్టేబులు ఒక బ్యాంకు ఉద్యోగి మహిళా ఉపాధ్యాయుని పి వెంకటలక్ష్మి లకు పురస్కారం జరిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని గ్రామం నుండి మరికొంతమంది పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. చీపురుపల్లి మండలంలో గొల్లలమూరుగం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాల్సిన బాధ్యత నీటి యువత పైన ఉందని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయ హరికృష్ణ స్థానిక నాయకులు అలమండ నరసింహామూర్తి గంటేడ సత్యనారాయణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు

రామభద్రపురం జనవరి 18 ప్రభాతవార్త



తెలుగుతెర ఇలవేల్పు, ఆంధ్రుల అన్న, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ మండల తెదేపా అధ్యక్షుడు కరణం భాస్కరరావు ప్రధాన కార్యదర్శి చింతల చిన్నమ్మ తల్లి మండల తెదేపా నాయకులు వసంతల సన్యాసినాయుడు కానీ మేరక వెంకటి మజ్జి రమేష్ కేతిరెడ్డి తవిటి నాయుడు కానీ మేరక నాగేశ్వరరావు చింతల కృష్ణ పోల వెంకట్రావు పి త్రినాధ తదితరులు పాల్గొన్నారు రామభద్రపురం మండలం మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ బంగారమ్మ తల్లి గుండం నూతనంగా నిర్మించుటకు శంకుస్థాపన టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ చేశారు చేయబడింది.

## దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కి ఘన నివాళులు అర్పించిన దేశం నాయకులు



గరివిడి జనవరి,18 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావుకి గరివిడిలో టిడిపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. స్థానిక ఎన్టీఆర్ బృందావనంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, గరివిడి తెదేపా నాయకులు తూట శ్రీను, శీరపు శ్రీను, బొద్దేపల్లి ప్రసన్న కుమార్, గొట్టిముక్కల సత్తిరాజు, మహంతి రమణ మూర్తి, దుక్క రామ కృష్ణ కుమరాపు రమణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద స్థానిక దేశీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ తెలుగు జాతి కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి, సంక్షేమ పథకాలు సారధి అని వక్తలన్నారు.

## సంక్షేమ పాలకుడు స్వర్గీయ ఎన్.టి.ఆర్ : మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

### నెల్లిమర్లలో ఘనంగా స్వర్గీయ ఎన్.టి.ఆర్ వర్ధంతి వేడుకలు

నెల్లిమర్ల, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు సంక్షేమ పాలకుడు అని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు అన్నారు. స్వర్గీయ ఎన్.టి.రామారావు 30వ వర్ధంతి వేడుకలు టిడిపి నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు లెంక అప్పలనాయుడు ఆధ్వర్యంలో నెల్లిమర్లలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక రామతీర్థం జంక్షన్, మొయిద జంక్షన్ లలో ఉన్న ఎన్టిఆర్ నిలువెత్తు విగ్రహాలకు పార్టీ నాయకులు కర్రోతు బంగార్రాజు, సువ్వాడ రవి శేఖర్ లతోపాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని కుసుమంచి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువాడ రవి శేఖర్ తదితరులు మాట్లాడుతూ ప్రజలకు రాజకీయ చైతన్యం కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని అన్నారు. ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను రూపొందించిన ఘనత కూడా స్వర్గీయ ఎన్.టి.ఆర్ దేనని అన్నారు. కళా రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ రాణించిన ఎన్టీఆర్ సేవలను తెలుగు రాష్ట్రాల ప్రజలు మరిచిపోలేరని వారు గుర్తు చేశారు. బంగారు రాజు, రవి శేఖర్ లతోపాటు పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, గేదెల రాజారావు, ఆల్తి శ్రీనివాసరావు, వానపల్లి వీరభద్రరావు, అవనాపు సత్యనారాయణ, కాళ్ల సత్యవతి, తాడ్డి సత్యనారాయణ, బొంతు వెంకటరమణ, దంతులూరి అజయ్ బాబు,పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, చందక గౌరీ, కింతాడ కళావతి, బైరెడ్డి కళ్యాణ్, రాజగిరి వాసు, కాళ్ళ రాజశేఖర్, రెడ్డి వేణు,గురాన చక్రధర్, అసిరి నాయుడు పాల్గొన్నారు.

## పాచిపెంట దేశం పార్టీ మండల అధ్యక్షుడు యుగంధర్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి



పాచిపెంట, జనవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట ఆర్టీసీ బస్సు స్టాండ్ ఆవరణలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీ యుగంధర్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలో గల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల టిడిపి అధ్యక్షుడు యుగంధర్, మరియు ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తారక రామారావు చేసిన సేవలను కొనియాడారు. ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను సాధించే దిశగా తెలుగు రాష్ట్రాల ప్రజలు మరిచిపోలేని తారకరామారావును ఘన నివాళులు అర్పించారు. మహిళలు వృద్ధులకు యుగంధర్ కార్యకర్తల చేతుల మీదుగా చీరలు దుప్పట్లు పలుగురికి అందజేశారు. మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మతల బలరాం పాచ్చెంట్ ఎంపీటీసీ సభ్యులు ఉమామహేశ్వరరావు ఏఎంసీ డైరెక్టర్, పూసర్ల సన్యాసిరావు మండల టిడిపి కార్యదర్శి కోరిపల్లి సురేష్, మండల తెలుగు యువత నాయకులు వల్ల కనక బాబు కేసలి మోహరు పిఏసిఎస్ కమిటీ అధ్యక్షులు, ఎం.ముజ్జరావు, పి.సింహాచలం, మిర్తివలస సర్పంచ్ ప్రతినిధి కే పోలినాయుడు కర్రివలస మాజీ సర్పంచ్ రఘురు తిరుపతిరావు, కర్రీ వాళ్ల దేశం పార్టీ నాయకులు గంట భాస్కరరావు, కేసలి దేశం పార్టీ నాయకులు, ఆకుల శ్రీనివాసరావు వంట భాస్కరరావు సాయి మండలంలో వివిధ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతికి సందర్భంగా ఘననివాళి

కురుపాం జనవరి 18 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించారు. ఆదివారం గుమలక్ష్మీపురం, కురుపాం మండలాలలో తెలుగుదేశ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకుని గుమ్మలక్ష్మీపురం మండలంలో ఎల్విన్ పేట జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, కురుపాం మండల కేంద్రంలో గాంధీనగర్ జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, పార్టీ ఆఫీస్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘననివాళి అర్పించి, కురుపాం సిఎస్ వద్ద రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీచేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో ప్రజల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గుమ్మలక్ష్మీ పురం, కురుపాం మండల వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22 ఏళ్ల తర్వాత కలుసుకొని.. ఆనందం నింపుకొని..



### జరజాపుపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక

నెల్లిమర్ల, జనవరి 18, ప్రభాతవార్త

వారంతా 22 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు. ఉద్యోగరీత్యా రాష్ట్రంలోని వేరు వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వగ్రామం నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో ఆదివారం వారంతా ఒకే చోట కలుసుకున్నారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు... ఏకంగా 65 మంది విద్యార్థులు, విద్యార్థినులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో వారిలో ఆనందం ఉప్పొంగింది. జరజాపుపేట ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా సుదీర్ఘకాలం తరువాత ఒకే చోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తమ సహవిద్యార్థి జిల్లెడ ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ 2025లో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్) ఉపాధ్యాయుడిగా ఎంపికైన గెడ్డాల ప్రదీప్ కుమార్‌ను స్నేహితులందరూ ఘనంగా సత్కరించారు. ప్రదీప్ కుమార్ కృషిని, విజయాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి ఆదే బ్యాచ్ విద్యార్థిలు, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ అవనాపు భాను ప్రకాష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మూసాడ సన్నిబాబు, పలు శాఖల ఉద్యోగులుగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు, సహ విద్యార్థినులు హాజరయ్యారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు ఎన్టీఆర్ :ఎమ్మెల్యే కోళ్ల..

శృంగవరపుకోట,జనవరి18,ప్రభాతవార్త



ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు ఉన్నారంటే అది ఒక్క ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎస్.కోట ఆటో స్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కోళ్ల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొంగాడ వలసగ్రామంలో నేడే ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

బొబ్బిలి, జనవరి 18 ప్రభాతవార్త

బొబ్బిలి మండలం గొంగాడ వలస గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని కంటికి సంబంధించిన ఏ విధమైన వ్యాధులు ఉన్న ఈ శిబిరం వద్దకు రావాలని గొంగాడవలస సేవా సమితి అధ్యక్షులు గొంగాడ శంకరరావు పిలుపునిచ్చారు. ఈ కంటి వైద్య శిబిరానికి అందరూ అర్హులేనని ఎంతమంది వచ్చినా ఇక్కడ పరీక్షలు చేసి శస్త్రచికిత్సకి అవసరమైన వారిని అదేరోజు ఆసుపత్రి బస్సు లో తీసుకువెళ్తారు. ఉచితంగా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి కావలసిన వసతులు ఏర్పాటు చేయడము జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమానికి ఒక్క గొంగాడవలస గ్రామమే కాదు చుట్టుపక్కల ఉన్న ప్రతి గ్రామ కంటి రోగులు తప్పకుండా హాజరయ్యి ఈ ఉచిత శిబిరాన్ని జయప్రదం చేసి కంటి ఆరోగ్యం పొందాలని కోరుచున్నానని శంకర్రావు తెలియజేస్తున్నారు ఉదయం 8 గంటల నుంచి మీ ఆధార్ కార్డును పట్టుకొని రండి ఈ సద్వినియోగాన్ని వినియోగించుకోవాలన్నారు.

## "పూర్వ విద్యార్థుల" ఆత్మీయ సమ్మేళనం..

### గురువులకు ఘనసత్కారం.. ఆనంద డోలికల్లో పూర్వ విద్యార్థులు

గజపతినగరం, జనవరి 18, ప్రభాతవార్త



వీరంతా 25 సంవత్సరాల క్రితం గజపతినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు. తామంతా ఒకచోట కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. అందుకు తగ్గ వేదికను తాము చదువుకున్న పాఠశాలనే ఎంచుకున్నారు. అనుకున్నది తడువుగా ఆదివారం 1996 నుంచి 2001 వరకు పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. తమకు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు అల్లు అప్పలస్వామి, ఉపాధ్యాయులు వేణు మాస్టారు, రామారావు, లక్ష్మణరావు, సత్యనారాయణ, భాను ప్రకాష్, శివాజీ, లాల్‌బాబు, సీరశీరెడ్డి చంద్రశేఖర్, తోనంగి శ్రీనివాస్, లెంక రామారావు, మంగతల్లి, దైవ కృప, పద్మావతి, కాసులమ్మ, వరలక్ష్మిలను సత్కరించారు. శిష్యుల గురుభక్తికి గురువులు పులకించిపోయారు. ఎప్పుడో చదువు చెప్పిన తమను గుర్తుపెట్టుకుని ఈ విధంగా సత్కరించడం ఆనందదాయకమని గురువులు శిష్యులను అభినందించి ఆశీర్వదించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు సభ వేదిక వద్దకు పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరిగా వస్తూ.... ఒకరిని ఒకరు పలకరించుకుంటూ... గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒకరిని ఒకరు అలింగం చేసుకుంటూ ఆనంద డోలికల్లో మునిగితేలారు. వివిధ రాష్ట్రాల్లో ,దేశాల్లో ఉద్యోగరీత్యా స్థిరపడిన చాలామంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనే ధ్యేయం: పేదలకు వస్త్రదానం చేసిన ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు

చీపురుపల్లి,జనవరి18 ప్రభాతవార్త



తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు ఆయన ఆశయ సాధనే లక్ష్యమని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించు కుని ఆదివారం చీపురుపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, ఎమ్మెల్యే నియోజకవర్గంలోని వందలాది మంది పేదలకు, వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్న నందమూరి తారక రామారావు పేదల పక్షపాతి. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని నమ్మిన మహనీయుడు అన్నారు.ఎన్టీఆర్ చూపిన సేవా మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుంది అన్నారు. చలి కాలంలో ఇబ్బంది పడుతున్న వృద్ధులకు, పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ దుప్పట్లు, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాం" అని పేర్కొన్నారు. నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తుల రాజు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు. దన్నాన రామచంద్రుడు, రౌతు నారాయణరావు, చీపురుపల్లి, గరివిడి మెరకముడుదాం మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం కల్వర్టును ఢీకొని యువకుడి మృతి

చీపురుపల్లి ,జనవరి 18, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ఆదివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు భావిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డిపేట గ్రామానికి చెందిన ఒక యువకుడు తన స్కూటీపై చీపురుపల్లి వైపు వెళ్తుండగా, మూడు రోడ్ల జంక్షన్ వద్ద వాహనం నియంత్రణ కోల్పోయింది. అతివేగంతో ఉన్న స్కూటీ రోడ్డు పక్కన ఉన్న కాలువ కల్వర్టును బలంగా ఢీకొట్టింది. యువకుడు తీవ్ర గాయాలవ్వడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు, మృతుడు రెడ్డిపేట గ్రామానికి చెందిన వ్యక్తిగా స్థానికులు గుర్తించారు. మృతుడు చీపురుపల్లి పట్టణంలో ఒక కార్ గ్యారేజ్ నడుపుతూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికుల సమాచారం. ప్రమాదవార్త తెలియగానే గ్రామస్తులు చేరుకున్నారు.

## ఆంధ్రుల ఆరాధ్య దైవం "ఎన్టీఆర్

గజపతినగరం, జనవరి 18, ప్రభాతవార్త



అన్న నందమూరి తారక రామారావు ఆంధ్రుల ఆరాధ్య దైవం, బడుగు, బలహీన వర్గాల పెన్నిధి అని మాజీ మంత్రి, జనసేన పిఏసి సభ్యురాలు పడాల అరుణ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక జాతీయరహదారి వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మునకాల జగన్నాధరావు, కార్యనిర్వాహక సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, నీటి సంఘం డైరెక్టర్ తాళ్లపూడి త్రివేది, మండల లక్ష్మనాయుడు, పైల చిన్న, హాస్పిటల్ కమిటీ మాజీ చైర్మన్ మిత్తిరెడ్డి వెంకటరమణ, సీనియర్ నాయకులు సత్యనారాయణ, ఈశ్వర్రావు, మహేష్, సూర్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దొరికిన బంగారం చైను అప్పగింత

దత్తరాజేరు, జనవరి 18 ప్రభాతవార్త



మండలంలోని బలభద్రరాజుపురం గ్రామానికి చెందిన పట్నాన శంకర్రావు గ్రామంలోని చిన్న గొడవ సమస్య మీద పోలీస్ స్టేషన్కు వస్తుండగా వచ్చిన దారిలో రెండు తులాల బంగారం మండ గొలుసు ఎక్కడో జారి పడిపోయిందని పెదమానాపురం పోలీసులుకు ఫిర్యాదు చేశారు వెంటనే ఎస్సై జయంతి సిబ్బందితో వెళ్లి వెతికించగా మండ చైను దొరకడంతో స్టేషన్‌కి అప్ప చెప్పారు. వెంటనే పోగొట్టుకున్న బంగారు మండ చైను శంకర్రావుకు ఆదివారం స్టేషన్లో ఎస్ఐ అందజేశారు పోయిన మండ చైను అతి వేగంగా పట్టుకున్న పోలీసులకు కృతజ్ఞత తెలిపి ధన్యవాదాలు తెలియపరిచారు.

## చందాలతో బాగు చేసుకుని కుడి కాలువ షట్టర్కు మరమ్మత్తులు చేయించిన రైతులు

### యధావిధిగా సాగు, తాగునీరు సరఫరా.. రబీ వరి సాగుకు సన్నద్ధం



గరుగుబిల్లి జనవరి 18 ప్రభాతవార్త

పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి కాలువకు చెందిన షట్టర్ను వినియోగములోకి వచ్చింది రైతులే కొంతమంది పోగు చేసి దీనికి మరమ్మత పనులు చేపట్టారు షట్టర్ రిపేర్ అయినా కారణంగా కొద్ది రోజుల నుంచి సాగు తాగునీరు సరఫరా కావడం లేదు. దీనిపై అధికారులు ఎటువంటి స్పం దన లేదు నిధులు సమస్య కారణంగా సంబంధిత రెగ్యులేటర్ నిర్వహణపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు దీంతో రైతులు ముందుకొచ్చి సాగునీరు సరఫరాకు అవసరమైన చర్యలకు పూనుకున్నారు ప్రస్తుతం ఎడమ గుడి ప్రధాన కాలువల నుంచి సాగునీరు సరఫరా అవుతుండడంతో రైతులు రబీ సాగుకు సన్నిద్ధమ వుతున్నారు. పాలకొండ గరుడతో పాటు వంగర మండలాల పరిధిలోని వారు వరి నారుమల సిద్ధం చేసుకు న్నారు. ఈ ఏడాది ఎడమ ప్రధాన కారవకు చెందిన షట్టర్ మరమ్మతుల గురికావడంతో మీరు అదుపు చేయ లేని పరిస్థితి ఏర్పడింది దీంతో ఖరీఫ్ నుంచి యధా విధముగా సాగునీరు సరఫరా అవుతుంది. ఈ నేపథ్యం లో రైతులు రబీలో తేలికరకము వరి సాగుపై ముగ్గు చూపుతున్నారు కుడి కాలువ పరిధిలోని వారు కూడా ఒరిస్సాకుపై దృష్టి సారించారు ఇప్పటికే పంట పొలాల్లో దమ్ము నిర్వహించారు. ఇదిలా ఉండగా ప్రాజెక్టులో నీటి నిలువలకు అనుకూలంగా సరఫరా చేయనున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు స్పష్టం చేస్తున్నారు ఆరుతడి పంటలతో పాటు తాగునీటికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒరిస్సాకు కాదని ప్రకటించారు ఎడమ ప్రధాన కాలువ షట్టర్ మరమ్మతులు సుమారు 20 లక్షలు అవసరమని ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేమని రెగ్యులేటర్ ఏఈ డివి రమణ తెలిపారు షట్టర్ మరమ్మతులు నిర్వహణకు నిపుణులు రావాల్సి నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని వెల్లడించారు ప్రస్తుతం ఎడమ ప్రధాన కాలువ నుంచి సుమారు 30 వేల ఎకరాలకు, కుడికాలువ నుంచి సుమారు 9వేల ఎకరాలకు పైగా ఆరో తరగతి పంటలకు నీరు సరఫరా అవుతుందన్నారు. తాగునీటి సరఫరా కూడా ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కొమరాడ జనవరి 18 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఆదివారం కొమరాడ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. మాదలంగి గ్రామంలో శేఖర్ పాత్రుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివిని గ్రామంలో పిఎసిఎస్ అధ్యక్షులు కుమారమ్మ పి.వెంకట్ నాయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. రాజ్యలక్ష్మి పురంలో జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ఎన్.మధుసూదన్ రావు, విక్రాంపురంలో డి వెంకట్ నాయుడు ఎన్టీఆర్కు నివాళులర్పించారు కొమరాడ మండల కేంద్రంలో కూటమి శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఎమ్ఎసీ వైస్ చైర్మన్ గౌరీ శంకరరావు, తేదేపా నాయకులు కృష్ణనాయుడు, భాను, రాఘవేంద్ర రావు, హరి, నూకరాజు, బత్తిలి శ్రీను, చందగ అప్పలనాయుడు అర్తం సర్పంచ్ శ్రీనివాసరావు, తదితరులున్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చు : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, జనవరి 18, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్‌లో ప్రత్యేకంగా సెల్‌ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు.



## ఎన్టీఆర్ ఆశయ సాధనే ధ్యేయం

కొత్తవలస, జనవరి18, ప్రభాతవార్త

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని టీడీపీ నాయకులు, మాకినా నవీన్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకుని ఆదివారం కొత్తవలసలో తెలుగుదేశం పార్టీ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, 50 మంది పేదలకు చీరలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు పేదల పక్షపాతి. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని నమ్మిన మహనీయుడు అన్నారు. ఎన్టీఆర్ చూపిన సేవా మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుంది అన్నారు. పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లెంక శ్రీను, కె శ్రీను, మాకిన నవీన్, గొంప దుర్గా ఉమేష్, గొరపల్లి రాము, ఆర్పి నాయుడు, పి.అప్పల రాజు, బి.అప్పారావు పాల్గొన్నారు.

## కుంతేసుకు త్రీఫేస్ విద్యుత్ లైన్ మంజూరు

కొమరాడ జనవరి 18 ప్రభాతవార్త



కొండ శిఖర గ్రామమైన కొంతేసుకు కూనేరు గ్రామం నుంచి త్రీఫేస్ విద్యుత్ లైన్ మంజూరైనట్లు కొమరాడ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు తెలిపారు. కూనేరు గ్రామం నుంచి 456 విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసుకునేందుకుగాను అటవీశాఖ కూడా అనుమతులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యుత్తు లైను నిర్మాణం పూర్తయితే లో వోల్టేజ్ సమస్యలతో పాటు వ్యవసాయ రంగానికి అవసరమైన పంపుసెట్లకు విద్యుత్ సరఫరా జరిగేందుకు ఆటంకాలు ఉండవని అన్నారు. ఈ విద్యుత్తు లైను మంజూరుకు కృషిచేసిన కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగదీశ్వర్ కి మసిమండ పెదశాఖ, పుదేసు ,కొంతేసు పంచాయతీ ప్రజానీకం కృతజ్ఞతలు తెలిపినట్లు కన్వీనర్ శేఖర్ పాత్రుడు చెప్పారు.

## ఘనంగా మాజీ సీఎం ఏన్‌టి రామారావు 30వ వర్ధంతి

### ఎల్.కోటలో టీడీపీ శ్రేణుల భారీ ర్యాలీ

లక్కవరపుకోట, జనవరి 18, ప్రభాతవార్త



మండలంలో మాజీ సీఎం టీడీపీ పార్టీ నిర్మాత సినీ నటులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్ర టీడీపీ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పల రాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది మొదటగా ఎన్‌టిఆర్ విగ్రహంకి రాంప్రసాద్ ఇతర సీనియర్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఎన్‌టిఆర్ అమర్ రహే అని నినాదాలు చేశారు. రాంప్రసాద్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఆత్మ గౌరవం కోసం పట్టు వదలకు అప్పటి కాంగ్రెస్ పాలకులతో పోరాడి తెలుగు దేశం పార్టీ ఏర్పాటు చేసి మొదటి ఎన్నికల్లో నే అఖండ మెజారిటీతో గెలిచి తెలుగు వారి సత్తాను అప్పటి కేంద్రం లోని పాలకులకు చూపించి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో ఛిరస్థాయిగా ఎన్‌టిఆర్ నిలిచి పోయారని టీడీపీ పార్టీ అంటే పేద వారి కోసం తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం ఏర్పడిన పార్టీ అని నిరూపించిన మహనీయయున్ని ఈ వర్ధంతి రోజున స్మరణ చేసుకోవడం ప్రతి తెలుగు బిడ్డ అలాగే తెలుగు దేశం పార్టీ నాయకుల కార్యకర్తల బాధ్యతగా రాం ప్రసాద్ పేర్కొన్నారు. అయన ఏ లక్ష్యంతో ఈ పార్టీని స్థాపించిరో ఆ లక్ష్యం మేరకు నేటి టీడీపీ పార్టీ అది నేత నారా చంద్రబాబు అలాగే టీడీపీ నాయకులు ఎన్‌టిఆర్ బాటలో నడుస్తూ ప్రజలకు మంచి జరిగే అనేక పథకాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇంటి నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు వివద కోర్పొరేషన్‌ల అధ్యక్షులు డైరెక్టర్‌లు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## వేపాడలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

వేపాడ, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని మండల కేంద్రమైన వేపాడలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పూలమాలలు వేశారు. అనంతరం "జోహార్ ఎన్టీఆరు, "ఎన్టీఆర్ అమర్ రహే" నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొంప వెంకటరావు, టిడిపి ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు గుమ్మడి భారతి, కోటాన అర్జునరావు, బుద్ధకృష్ణ, జొన్నపల్లి సత్తిబాబు, రాము, జనపరెడ్డి శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గుర్రాల పోటీలు

### ఉత్సాహంగా సాగిన ఎడ్ల పరుగు పోటీలు .. పోటా పోటీగా సాగుతున్న తీర్థ మహోత్సవాలు



వేపాడ, జనవరి 18, ప్రభాతవార్త

వేపాడ మండలంలోని సింగరాయి, వీలుపర్తి, పాటూరు, పెదగుడిపాల గ్రామాలలో ఆదివారం నిర్వహించిన తీర్థ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ గ్రామాలలో తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యంగా సింగరాయి గ్రామంలో నిర్వహించిన గుర్రాల పోటీలు ప్రజలను బాగా ఆకట్టుకోగా, వీలుపర్తి గ్రామంలో నిర్వహించిన ఎడ్ల పరుగు పోటీలు ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగాయి ఈ పోటీలలో విజేతలగా నిలిచిన ఎడ్ల బండ్లు, గుర్రాలు యజమానులకు వేలాది రూపాయల నగదు బహుమతులను నిర్వాహకులు, ఆయా గ్రామాల సర్పంచులు, తదితర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఈ తీర్థ మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి.

## పేదల పెన్నిది ఎన్టీఆర్ : ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్



కవిటి, జనవరి 18 (ప్రభాతవార్త)

పేదల పెన్నిది స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు దేశం నేతలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బెందాళం అశోక్ మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనుడు, ప్రజల వద్దకు పాలన తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, పిఏసిఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, రైల్వే మెంబర్ శ్రీనివాసరావు రౌలో, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, దేశ నేతలు బెందాళం తిరుమలరావు, బెందాళం సురేష్, వజ్జ రంగారావు, తెప్పల మోహనరావు, పొల్లాయి సింహాచలం, భీమారావు రౌళో పాటు పలువురు దేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో ముందుకు సాగుదాం : డాక్టర్ తిరుపతిరావు



కవిటి, జనవరి 18 (ప్రభాతవార్త)

ఐక్యమత్యంతో మన సమస్యలను మనమే పరిష్కరించే దిశగా ముందుకు సాగిపోదామని శ్రీ చింతామణి సొండి కుల సంఘ ఆధ్వర్యంలో ఆదివారం కవిటిలో శ్రీ చింతామణి సొండి కుల సంఘం సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎం.తిరుపతిరావు అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన వందలాది మంది సొండి కులస్తులను ఉద్దేశించి డాక్టర్ ఎం.తిరుపతిరావు మాట్లాడుతూ మనలో మనంగా విద్య, వైద్యం, ఆర్థికంగా ఉన్న సమస్యలను ఒకరికి ఒకరుగా సహాయపడుతూ సమస్యలను పరిష్కరించే దిశగా పయనించాలని అందుకు మనమంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. అలానే ఒరిస్సాకు చెందిన విద్యావేత్త సబితా మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రంలో సొండి కులస్తులము మరియు ఒరియా భాష మాట్లాడే వారంతా ఐక్యంగా ఉంటూ ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాబడుతూ మా సమస్యలను మేమే పరిష్కరించే దిశగా పయనిస్తున్నామని అన్నారు. మీరు కూడా ఈ ప్రాంతంలో ఐక్యంగా ఉంటూ మనలో విద్యా వైద్యం మెరుగుదలకు మీరంతా కృషి చేయాలని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న మనవాళ్ళందరికీ మీరంతా చేదోడు వాదోడు కాగలరని కోరుతున్నాను. అనంతరం సొండి కుల కులస్తులలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, అలానే ఉత్తమ ఉద్యోగాల్లో స్థిరపడిన వారికి అధ్యక్షులు పాండవ రామారావు, మొగిలిపురి రామకృష్ణ, పాండవ తారకేశ్వరరావు, మొగలిపురి నాగేశ్వరరావు, మొగిలిపురి కృష్ణ సమక్షంలో ఘనంగా సన్మానించే కార్యక్రమం చేపట్టారు.

## కొత్తూరులో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



కొత్తూరు, జనవరి 18 (ప్రభాతవార్త)

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు కొత్తూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. మండల పార్టీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు నేతృత్వంలో జరిగిన ఈ నివాళి కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మాతల గాంధీ, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆగతముడి అరుణ్‌కుమార్, ఉత్తరాంధ్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పొత్రకొండ మోహన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు "జోహార్ ఎన్టీఆర్.. ఎన్టీఆర్ అమర్ రహే" అంటూ చేసిన నినాదాలతో పార్టీ కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శప్రాయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు కమలాకర్, నెల్లి అచ్చుత, పెద్దిన కులశేఖర్, లోకేష్, రాము, ముగితి కృష్ణా, లక్ష్మణరావు, గోవిందరావు, గణేష్, గేదెల చంద్రమౌళి, బోర లక్ష్మీనారాయణ, ఏ.విశ్వనాథం, ముగితి నారాయణరావు, గార నారాయణరావు, శంకరరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

## భూములు రీసర్వే పక్కాగా జరగాలి : రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ కమిషనర్ కూర్మనాథ్



సంతబొమ్మాళి, జనవరి 18 ప్రభాతవార్త :

భూములు రీ సర్వే పక్కాగా జరగాలని రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ కమిషనర్ రోణంకి కూర్మనాథ్ అన్నారు. సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీ పాతమేఘవరంలో జరుగుతున్న భూ రీ సర్వే పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఎటువంటి తప్పులు లేకుండా పకడ్బందీగా భూములు రీ సర్వే జరపాలని తహసిల్దార్ హేమ సుందర్‌ను ఆదేశించారు. ఇక్కడ జరుగుతున్న సర్వేపై తహసిల్దార్ హేమసుందరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన డేటాను ల్యాప్‌టాప్‌లో సరి చూశారు. పారదర్శకంగా చేస్తూ భవిష్యత్తులో రైతులకు సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## సీతంపేట ఏరియా ఆసుపత్రిలో క్యాన్సర్ పరీక్షలు



సీతంపేట, జనవరి 18 ప్రభాతవార్త:

సీతంపేట ఏరియా ఆసుపత్రిలో ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. క్యాన్సర్ నిర్ధారణకు అవసరమైన పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 6309991076. 7337362536 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## లోతుగెడ్డ స్వగృహం వద్ద ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



కొత్తూరు, జనవరి 18 (ప్రభాతవార్త )

కొత్తూరు మండల కేంద్రంలోని లోతుగెడ్డ స్వగృహం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతికోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయాల్లో సరికొత్త మార్పుకు నాంది పలికారని తెలిపారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్, కేవలం తొమ్మిది నెలల్లోనే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యానికి తెరదించి అధికారాన్ని చేపట్టారని గుర్తుచేశారు. అనంతరం మూడు దఫాలుగా సుమారు ఏడేళ్ల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించి, అప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కోయిలాపు సంజీవరావు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు బిల్లింగి సంజీవరావు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు శమ్మాన ఉదయ్, సర్పంచులు కోయిలాపు శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు బోర శ్రీరాములు, పడాల వెంకటకృష్ణ, దుప్పల వాసుదేవరావు, శొంట్యాన దాలి నాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్



సంతకవిటి, జనవరి 18 ప్రభాతవార్త

తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సంతకవిటి మండలం తాలాడ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో తెలుగువారికి సరైన గుర్తింపు లేదని భావించిన ఆయన తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న 'తెలుగువారి ఆత్మగౌరవం' నినాదంతో పార్టీని స్థాపించారని అన్నారు. చారిత్రాత్మక విజయం కేవలం 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ అంతటా చైతన్య రథంపై పర్యటించి అఖండ విజయాన్ని అందుకున్నారని అన్నారు. పేదల పెన్నిధి ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ అనేక ప్రభుత్వాలకు మార్గదర్శకాలు అన్నారు. రూ.2 కిలో బియ్యం పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప పథకం అన్నారు. 1996 జనవరి 18న ఈ లోకాన్ని విడిచి వెళ్ళినప్పటికీ, ఆయన చేసిన సేవలు, కల్పించిన తెలుగు గుర్తింపు ఎప్పటికీ సజీవంగా ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గట్టి భాను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, మండల పీఏసీఎస్ చైర్మన్ చెలికాని మహేష్ బాబు, యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్,మండల సీనియర్ నాయకులు గట్టి రఘు బాబు, మొయ్య నారాయణప్పడు, ముగ్గు రామారావు, బెవర అచ్చుతరావు మరియు మండల అన్ని విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త వీక్లీ ట్రైన్లకు ఘన స్వాగతం



ఇచ్ఛాపురం, జనవరి 18 ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఒకేరోజు మూడు వీక్లీ ట్రైన్‌లకు హాల్ట్ లభించడంతో ఘన స్వాగతం పలికారు. డిఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాశ రావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, తిరుమలరావు, దొరబాబు, అప్పారావు, దక్కత విస్సు, వెచ్చ రాజు, బలివాడ రాము, మోహన్, గోపాలకృష్ణ, పి వి, జనార్దన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాధికా పూర్ నుంచి బెంగుళూరుకు, రంగపాని నుండి నాగర్ కోయిల్, న్యూ జలపైగురి నుంచి తిరుచారపల్లి వెళ్లే రెండు అమృత్ భారత్ ట్రైన్‌లకు స్వాగతం పలికారు.


## యుగపురుషునికి ఘన నివాళి



కోటబొమ్మాళి, జనవరి 18 (ప్రభాతవార్త):

పేదల పెన్నిధి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, దివగంత ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు నందమూరి తారక రామారావు ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని, తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాల్లో చాటి చెప్పిన మహనీయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ అద్యక్షుడు బోయిన గోవిందరాజులు అన్నారు. ఆదివారం ఎన్‌టీఆర్ 30వ వర్థంతి సందర్భంగా స్థానిక పాత బస్‌స్టాండ్ అవరణలో నిర్మించిన పార్కులో ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి, మండల పరిషత్ అవరణలో ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి, టిడిపి కార్యాలయ అవరణలో ఉన్న ఎన్‌టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆద్వర్యంలో ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కీర్తికి 9 నెలల్లో ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్‌టీఆర్ అని, ముఖ్యమంత్రిగా నిరుపేదల అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టెక్కలి నియెజకవర్గ మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ, పీఏసీఎస్ చైర్మన్ వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మండల మాజీ ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, కల్లి లక్ష్మణరెడ్డి, పట్ట సింహాచలం, జెడ్‌పీటీసీ ప్రతినిధి నంబాళ్ళ శ్రీనివాసరావు, కర్రి అప్పారావు, లాడి శ్రీనివాస్, పార్టీ నాయుకులు నాళ్ళ ఆదినారాయణ (చిన్ని), బాదాన రమణమూర్తి, చింతల సింహాచలం, పాగోటి ముత్తురాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకన్యకా పరమేశ్వరి ఆత్మ కార్యక్రమం విజయవంతం చేద్దాం



కోటబొమ్మాళి, జనవరి 18 (ప్రభాతవార్త):

ఈ నెల 20వ తేదీన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, అందులో భాగంగా కోటబొమ్మాళి కళింగ వైశ్య కళ్యాణ మండపంలో అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమం చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే సీఎం చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా పెనుగొండలో కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం 25 రాష్ట్ర పండుగలను ప్రకటిస్తే వాటిలో ఒకటి కళింగ వైశ్య ఆరాధ్య దైవం కన్యకా పరమేశ్వరి అమ్మవారి పేరు ఉండడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం కళింగ వైశ్యులకు ఇచ్చిన గౌరవం అని అన్నారు. 20వ తేదీన కోటబొమ్మాళి కళింగ వైశ్య కళ్యాణ మండపంలో జరుగు అమ్మవారి అంకురార్పణ కార్యక్రమానికి కళింగ వైశ్యులంతా హాజరవ్వాలని గోవిందరాజులు పిలుపునిచ్చారు.

## బడుగుల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆమదాలవలస, జనవరి 18 (ప్రభాతవార్త)

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఇండస్ట్రీ ఏరియాలో ఉన్న విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి బడుగుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి తారక రామారావు తెలుగు వాడి గొప్పతనాన్ని ఢిల్లీ వరకు చాటిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ యొక్క ఆశయాలను ప్రతి తెలుగు పౌరుడు ఆచరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించడం జరుగుతుందని అన్నారు. అనంతరం 250 మంది నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం కళాకారులకు శాలువా కప్పి బహుమతులు ప్రధానం చేశారు. స్వాపరీపాలనే తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు మండలంలో ప్రథమ బహుమతి గెలుచుకున్న ఆక్కులపేట ఎంపీటీసీ బొడ్డేపల్లి లక్ష్మీనారాయణకు బహుమతిని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మార్క్ఫెడ్ డైరెక్టర్ అనేపు రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఏసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, కె.వి రాజ్యలక్ష్మి, ఎన్ని శ్రీదేవి, తమ్మినేని అమర్నాథ్, మండల తెలుగు యువత అధ్యక్షులు తమ్మినేని నాని, చిగురుపల్లి రామ్మోహనరావు, బగాది శ్రీరామ్మూర్తి, కూన ఆంజనేయులు, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, బొడ్డేపల్లి గౌరీపతిరావు, ఎండ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్లడ్ డొనేషన్ చేసిన వ్యక్తులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## మహానేత ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 18 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లెజండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ (మహా రక్తదాన) కార్యక్రమం మరియు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో సుమారు 238 యూనిట్స్ రక్తదానం చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ వర్ధంతి వేడుకల్లో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు ఈ మహా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 18 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఉచిత పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు, పశు పోషకులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పాతపట్నం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో ఉచిత పశు వైద్య చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు, గర్భకోశ వ్యాధుల చికిత్స, శాస్త్రీయ పశుపోషణపై అవగాహన కల్పించనున్నట్లు పశు వైద్యాధికారులు పారశెల్లి అనిల్, శ్రీవాణి, మోనికా, కిరణ్‌లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కుమారి, మోహన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



సంతబొమ్మాళి, జనవరి 18 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని సంతబొమ్మాళిలో తెలుగుదేశం తమ్ముళ్లు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహనికి తెదేపా నాయకులు, అభిమానులు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల పెన్నిధి అయిన అన్న ఎన్టీఆర్ అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయి : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు



కంచిలి, జనవరి 18 ప్రభాతవార్త:

క్రీడలు క్రీడాకారుల జట్ల మధ్య స్నేహాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు అన్నారు. ఆదివారం మండలం మకరాంపురం గ్రామంలో జరిగిన అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువకులు క్రీడల్లో బాగా రాణించాలని కోరారు. విశ్వశాంతి యువజన సంఘం, విశాఖపట్నం శ్రీవృక్ష విద్యాసంస్థలు ఫిజిక్స్ వాలా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలు కొద్ది రోజులుగా హోరా హోరీగా జరిగాయి. ఆదివారం సోంపేట సురేష్ ఎక్స్ఐ, మకరాంపురం వైఎస్‌సీపీఎ జట్ల మధ్య పోటీ నెలకొనగా టాస్ గెలిచిన సోంపేట జట్టు 20 ఓవర్‌లో 7 వికెట్లు నష్టానికి 176 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన మఖరాంపురం జట్టు 8 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. విజేతగా సోంపేట జట్టు నిలవగా రన్నర్‌గా మఖరాంపురం జట్టు నిలిచింది. ఈ పోటీల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సోంపేట జట్టుకు చెందిన దేవాసిస్ ఎంపికయ్యాడు. మఖరాంపురం జట్టుకు చెందిన బి.సాత్విక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా బహుమతి అందుకున్నాడు. బెస్ట్ బౌలర్‌గా ప్రతిష్ రౌత్ ఎంపికయ్యాడు. కార్యక్రమంలో శ్రీ వృక్ష విద్యాసంస్థల అధినేత బివి రమణమూర్తి, బి.జగదీష్, సర్పంచ్ తమరాల శోభన్‌బాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు, వైఎస్ఆర్సిపి జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, సోంపేట మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, పశువర్ధ శాఖ డైరెక్టర్ మర్రిపాటి పూర్ణ, విశ్వశాంతి క్రికెట్ అసోసియేషన్ బి.బోగేష్, టీవీ రమణ, అనకాపల్లి అడిషనల్ ఎస్పీ లమ్మత మోహన్‌రావు పాల్గొన్నారు.

## ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో వ్యక్తికి గాయాలు



పాతపట్నం, జనవరి 18 ప్రభాతవార్త:

మండలంలోని బగదల గ్రామ సమీపంలో ఆదివారం ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడు మాలువ రాము అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సమాచారం అందించడంతో 108 సిబ్బంది ఘటనా స్థలా నికి చేరుకుని పైలెట్ గోపాలకృష్ణ, ఈఎంటి రామకృష్ణ ప్రథమ చికిత్స అందించి బాధితుడిని స్థానిక సిహెచ్‌సికి తరలించారు.

# శ్రీకాకుళం వార్త



## రెండు బైక్ లు ఢీ... ఒకరు మృతి



సంతబొమ్మాళి, జనవరి 18 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మండలం నౌపడా టెక్కలి రోడ్డులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గార మండలం సిలగాం గ్రామానికి చెందిన నీలపు రాజశేఖర్ (32) మృతి చెందారు. రాజశేఖర్ నౌపడ నుండి తన అత్త వారి ఇల్లు టెక్కలి మండలం పెద్ద రోకళ్ళపల్లికు బుల్లెట్‌పై వెళ్తుండగా, వజ్రపుకొత్తూరు మండలంలో కొత్తపేట గ్రామానికి చెందిన ఉత్తరాల సంతోష్ టెక్కలి నుండి మండలంలో యామాలపేట అత్తవారింటికికు స్కూటీపై వస్తున్నాడు. ఎదురురెదుగా వస్తూ రెండు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో రాజశేఖర్ మృతి చెందగా, తలపై గాయమై తీవ్రంగా గాయపడిన సంతోష్ శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు రాజశేఖర్‌కు భార్య, రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. మృతదేహానికి టెక్కలి జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు. నౌపడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్టీఆర్ చిరస్మరణీయుడు



కంచిలి, జనవరి 18 ప్రభాతవార్త:

దివంగత తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు అని పలువురు పేర్కొన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా మఠం కంచిలిలో ఆయన విగ్రహానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలువులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడని ఎన్టీఆర్‌ని కొనియాడారు. పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా ఉండాలని రెండు రూపాయల బియ్యం ప్రవేశపెట్టి ఆంధ్ర రాష్ట్రంలో ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు ఈ పథకం ఆదుకుందని అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం గుర్తింపు నిస్తుంది: హెచ్ఎం విశ్వనాథం



కవిటి, జనవరి 18 (ప్రభాతవార్త)

విధి నిర్వహణలో అంకితభావం ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు నిస్తుందని కవిటి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఆదివారం పదవీ విరమణ చెందిన పోలీస్ ఏఎస్ఐ పులకల మాధవ రావును (1979-80)లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఘనంగా సన్మానించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హెచ్ఎం విశ్వనాథం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రజలు ఎల్లవేళలా గుర్తించుకుంటారని అలానే అటువంటి వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. మాధవరావు పోలీసు ఉద్యోగం చేస్తూ ఎన్నో సహాయ సహకారాల్లో పాల్గొని ప్రజలకు సేవలు అందించడం వల్ల నేడు తమ తోటి పూర్వ విద్యార్థులు ఎంత ఆనందంతో ఆయనకు ఘన సన్మానం చేయటం విశేషం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లాయి వాసు, పూర్వ విద్యార్థులు పిరియా పద్మనాభం, కీలు శేఖరు, బుర్ర గోపి, పూడి రామారావు, పనపాన వీరస్వామి, తోట రామారావు, టీవీ రమణ, డి.జోగయ్య, బి.హిమగిరిలతో పాటు గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



ఇచ్ఛాపురం, జనవరి 18 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పత్రి తవిటయ్య అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బస్టాండ్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, నందిగాం కోటి, దక్కత ఢిల్లీరావు, ఆసి లీలా రాణి, లోపింటి పద్మనాభం, సాడి సహదేవ్ రెడ్డి, కాళ్ళ ధర్మారావు, సాలిన ఢిల్లీ, జానీ, సంతోష్, జయదేవ్, శాసన శేఖర్, కామేశ్వరరావు, లోకేశ్, కృష్ణ, వైకుంతరావు, సత్యం, రమణా రెడ్డి, అనిల్, మాధవరావు, దట్టి శ్రీను, వెంకటరావు, వెంకట్‌రెడ్డి, ధనంజయ, కురాస్వామి, చంద్రశేఖర్, బోర ప్రసాద్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు. కేశుపురంలోనందమూరి తారక రామారావు విగ్రహంనకు పూలమాలులు వేసి నివాళులు అర్పించారు. భీమరాజు, పురుషోత్తం, నరేంద్ర రెడ్డి, సంతోష, కామరాజు, జోగారావు, హేమసుందర్, ఎన్.చంద్రమణి రెడ్డి, లింగరాజు, నూకరాజు, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డికి స్వాగత సన్మానం



కంచిలి, జనవరి 18 ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కంచిలి మండలానికి విచ్చేసిన సందర్భంగా కంచిలి మండల నాయకులు స్వాగతం పలికి స్వాగత సన్మానం చేశారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొల్లి ఈశ్వరరావు , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సునీల్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పాలిన కామాక్షి, డొక్కర మోహన్‌రావు, వంజరాణ కేశవరావు, డొక్కర డొక్కరనారాయణ, డొక్కర పురుషోత్తం, డొక్కార బోగయ్య, మట్ట తేజం, యువ నాయకులు గడపసోమేశ్వర రావు, దుబ్బ అనిల్, దుబ్బు జనార్ధన్, రామయ్య, పిన్నింటి రామయ్య, రంగాల జోగులు, మిగతా పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## తెంబూరులో అగ్ని ప్రమాదం



పాతపట్నం, జనవరి 18 ప్రభాతవార్త:

మండలంలోని తెంబూరు గ్రామంలో వై జంక్షన్ వద్ద ఉన్న జన్ని దుర్గారావుకి చెందిన బైక్ మెకానిక్ షాపు ఆదివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. అగ్ని మంటలను గుర్తించిన తెంబూరు గ్రామ యువకులు, స్థానికులు, సర్పంచ్ బెనియా వెంకటరమణ కలిసి మంటలను ఆపే ప్రయత్నాలు చేసినా అదుపులోకి రాకపోవడంతో స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందివ్వగా టెక్కలి నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. మెకానిక్ షాప్‌కు ఇరువైపులా ఉన్న గోపి, గోవిందుల షాపులు పాక్షికంగా కొంత దెబ్బతిన్నాయని స్థానికుల సమాచారం. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన ఆస్తి నష్టం వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కనీస వసతులు కల్పించడంలో కూడా ఈ నిర్లక్ష్యం ఎందుకు?

### వైకాపా సీనియర్ నాయకులు నారాయణ మూర్తి



పాతపట్నం, జనవరి 18 ప్రభాతవార్త:

ప్రజలందరితోనూ సమానంగా పన్నులు చెల్లిస్తూ పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తున్నప్పటికీ కూడా వసతులు కల్పించడంలో వ్యత్యాసం, నిర్లక్ష్యం ఎందుకని పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతాన్ని ఆదివారం పరిశీలించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి.నారాయణమూర్తి పంచాయితీ పనితీరుపై విమర్శిస్తూ ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలో జాతీయ రహదారికి అత్యంత సమీపాన జోగికొండకు ఆనుకొని పూర్తి హక్కులు కలిగి ఉన్న ఈ ప్రాంతంలో గ్రామ పంచాయతీ అనుమతితో దశాబ్దాల కాలం క్రితం ఎంతోమంది ప్రజలు గృహాలు నిర్మించుకొని నివసిస్తూ ఉన్నారని ఈ ప్రజలకు గ్రామ పంచాయతీ ద్వారా ఎటువంటి తాగు నీరు సరఫరా లేనందున వారి సొంత బోరు బావులు పైనే ఆధారపడి నీటిని వినియోగించుకుంటున్నారని, వేసవికాలంలో భూగర్భ జలాలు ఎండిపోతూ ఉండడం వలన నీరు అందక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో ఈ నియోజకవర్గానికి ఆనాడు ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ప్రజల పక్షాన తన అభ్యర్థన మేరకు త్రాగునీటి కుళాయిలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొంత కాలం నీరు సరఫరా జరిగిందని, అనంతరం నీటి సరఫరా ఆగిపోవడంతో కొన్ని పైపులు పూర్తిగా పాడైపోయి లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అయిపోయిందన్నారు. ఈ ప్రాంతంలో గృహ నిర్మాణాలు జరిగిన సమయంలోనే వారి కనీస అవసరాల కోసం స్థానికులు నిర్మించుకున్న మట్టి రోడ్లు తప్పించి ప్రజల కనీస అవసరాలు అయిన రహదారులు, మురుగు నీటి కాలువలు మరియు త్రాగునీరు లాంటి వసతులు లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉన్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని స్థానిక సంబంధిత అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదుల ద్వారా కోరడం జరిగిందని అందుకు ఉన్నతాధికారులు అనేకసార్లు ఈ ప్రదేశాన్ని సందర్శించి ఈ సమస్యల పరిష్కారానికి నివేదికలు తయారుచేసి పంపమని స్థానిక అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కూడా ఇంతవరకు ఎవ్వరు కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అది వారి బాధ్యతారాహిత్యానికి మరియు నిర్లక్ష్యానికి ఒక ఉదాహరణగా భావించవలసి వస్తుంది అని అన్నారు. ఈ పంచాయతీ అభివృద్ధికి మంజూరైన నిధుల వినియోగము సరియైన విధముగా లేదని ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.




సెలవు దినాలు ప్రపంచవ్యాప్తంగా

# భారత్‌లోనే ఎక్కువ

## యేడాదిలో 42 రోజులు సెలవులే

**న్యూఢిల్లీ, జనవరి 18:** ప్రభుత్వ రంగంలో పనిచేసేవారికైనా ప్రైవేట్ రం గంలో పనిచేసే వారికైనా సెలవులు తప్పనిసరిగా ఆయా శాఖలు, సంస్థలు కేటాయిస్తాయి. కార్మిక శాఖ నిబంధనలను అనుసరించి నిర్దేశించిన తేదీల్లో సెలవులు ఉంటాయి. ఇవికాకుండా ప్రభుత్వం పూర్తి హాలిడేలు కూడా ప్రకటిస్తుంది. ఈ జాబితాలో. కొన్ని దేశాలు ఏటా ఎక్కువ సెలవులను ప్రకటిస్తుంటే మరికొన్ని పరిమిత సెలవులే ప్రకటిస్తాయి. ఈ సెలవులు జాతీయ కార్యక్రమాలు, సాంస్కృతిక వైవిధ్యం, మత పరమైన సంప్రదా యాలపై ఆధారపడి ఉంటాయి. అత్యధిక సెలవులున్నదేశాల జాబితాలో భారతదేశం అగ్రస్థానంలో ఉంది. అన్ని రకాల సెలవులు (జాతీయ, గెజిటెడ్, రిస్ట్రిక్ టెడ్, మతపరమైన, ప్రాంతీయ) కలిపి, భారతదేశం ప్రపంచంలోనే 42 అత్యధిక సెలవులను కలిగి ఉంది. ఇది భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని ప్రతిబిం బిస్తుంది. భారతదేశం మల్టీ రెలిజియస్ స్ట్రక్చర్ పండుగల పట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. తర్వాతి స్థానంలో నేపాల్ 35 సెలవులు ఇస్తోంది. క్యాలెండర్ కూడా మతపరమైన పండుగలతో నిండి ఉంది. ప్రధాన పండుగల సమయంలో లేదా వాటి చుట్టూ దీర్ఘ సెలవులు వస్తాయి. ఇరాన్ 26 సెలవులతో మూడవ స్థానంలో ఉంది. ఇక్కడ సెలవులు ఇస్లామిక్ క్యాలెండర్ ఆధారంగా ఉంటాయి. వీటిలో నౌరూజ్ (ఇరానియన్ నూతన సంవత్స రం), ఇతర మతపరమైన సెలవులు ఉన్నాయి. మయన్మార్‌లో ఇరాన్‌తో సమానమైన సెలవులు ఉన్నాయి 26. ఇవి ప్రధానంగా బౌద్ధ మతపరమైన పండుగలతో ముడిపడి ఉన్నాయి. థింగ్యాన్ నూతన సంవత్స రం, నీటి ఉత్స వం వంటి ప్రధాన పండుగల సమయంలో ఎక్కువ సెలవులు ఉంటాయి. శ్రీలంక 25 సెలవులతో ఐదవ స్థానంలో ఉంది. దీపావళి, ఈద్, క్రిస్మస్ వంటి పండుగలతో సహా మతపరమైన, పౌర సెలవుల సమతుల్యత ఉంది. అతి తక్కువ సెలవులు ఉన్న దేశాల గురించి ప్రస్తావిస్తే బ్రిటన్‌లో 10, నెదర్లాండ్స్‌లో 9, సెర్బియాలో 9, మెక్సికోలో 8, వియత్నాంలో 6 సెలవులు మాత్రమే ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటిస్తాయి.

# అప్పుల ఊబిలో విద్యుత్ సంస్థలు

**రూ.1,02,328 కోట్లకు చేరిన రుణాలు**

**పంపిణీ సంస్థల నష్టాలు రూ.69,741 కోట్లు**

**దేశంలోనే 6వ స్థానంలో రాష్ట్ర డిస్కంలు**

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త : తెలంగాణ విద్యుత్ సంస్థలు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడు తున్నాయి. ముఖ్యంగా విద్యుత్తు పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితి దయ నీయంగా తయారైంది. రాష్ట్ర విద్యుత్ సంస్థలు మొత్తం రూ.1,02,328 కోట్ల మేర రుణాలు చేశాయి. రుణాల్లో దేశంలోనే రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఆరో స్థానానికి చేరుకున్నాయి. ఈ రుణాల్లో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వద్ద రూ.45,373 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.43,802 కోట్లు తీసుకోగా, బ్యాంకుల నుంచి రూ.13,153 కోట్లు చొప్పున రుణాలు తీసుకున్నాయి. ఇక దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్), ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్)లు విద్యుత్ కొనుగోలు నిమిత్తం రూ.53,101 కోట్ల రుణం తీసుకోగా, ప్రాజెక్టుల నిర్మాణాల కోసం తెలంగాణ జెన్‌కో 9.3 శాతం నుంచి 11.5 శాతం వార్షిక వడ్డీకి రూ.13,582.99 కోట్ల పీఎఫ్‌సీ టర్మ్‌లోన్, 9.311.15 శాతం వార్షిక వడ్డీతో ఆర్‌ఈసీ నుంచి రూ.17,010.95 కోట్ల రుణం తీసుకుంది. బ్యాంకుల నుంచి రూ.930.58 కోట్లు తీసుకుంది. ఈ విధంగా డిస్కమ్‌లు తీసుకున్న రుణాలను 2034-35 ఆర్థిక సంవత్స రానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

2024-25 ఆర్థిక సంవత్స రంలో రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు రూ.59,230 కోట్ల అప్పుల్లో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో రూ.35,239 కోట్లు రుణాలు ఉండగా, 2024-25 నాటికి అవి రూ.59,230 కోట్లకు చేరుకున్నాయి. అలాగే నష్టాలను చూస్తే తెలంగాణలో విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏటేటా నష్టాలు పెరుగుతున్నాయి. ఈ విధంగా 2024-25లో రూ. 69,741 కోట్లకు ఈ నష్టాలు చేరాయి.

మరోపక్క ప్రభుత్వ శాఖల నుండి విద్యుత్ పంపిణీ సంస్థలకు దాదాపు రూ.48 వేల కోట్లు బకాయిలు రావాల్సి ఉంది. ఇలా అప్పులతోపాటు రావాల్సిన బకాయిలు కూడా పెరుగుతుండటంతో పంపిణీ సంస్థల్లో ఆర్థిక సంక్షోభం తలెత్తుతోంది.

# ఒత్తిడి నిండిన జీవితానికి 'హాస్యం' దివ్యౌషధం

## 'కాసేపు నవ్వుకుందాం' పుస్తకావిష్కరణలో పద్మవిభూషణ్ డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి వెల్లడి


తరిమెల అమర్నాథ్‌రెడ్డి రచించిన కాసేపు నవ్వుకుందాం పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో: ఒత్తిడితో నిండిన జీవితాన్ని ఆరోగ్యంగా మార్చుకోవడానికి నవ్వడమే దివ్య ఔషధమని, అది తెలియని చాలా మంది కృత్రిమ మందుల వెంట పడు తుండడం ఆశ్చర్యం కలిగిస్తోందని ప్రముఖ ఔషధ కంపెనీ శాంతా బయోటిక్ అధినేత, పద్మవిభూషణ్ డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రతి మనిషి హాయిగా నవ్వుకుని ఆరోగ్యాన్ని పెంచుకోవాలని దానిని పోగొట్టుకొని అనారోగ్యం పాలుకావద్దని ఆయన ప్రజలకు సూచించారు. అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో ఆదివారం జరిగిన మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ తరిమెల అమర్నాథ్‌రెడ్డి రచించిన "కాసేపు నవ్వుకుందాం" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్ఎఫ్ ఎకాలజి సెంటర్ డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యుపిపిహెచ్‌సి మాజీ సభ్యులు డాక్టర్ వై.వెంకటరామిరెడ్డి, మానవతా కో కన్వీనర్ సలీంమాలిక్, కవి ఏలూరు ఎంగన్న, విరసం కవయిత్రి శశికళ, విశ్రాంత అధ్యాపకులు అయూబ్‌ఖాన్, తెలుగు వెలుగు సంస్థ వ్యవస్థాపకులు పి.వి రెడ్డి, సీనియర్ జర్నలిస్టు గుంటి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సభలో పద్మవిభూషణ్ డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ "కాసేపు నవ్వుకుందాం" పుస్తకాన్ని రచించిన తరిమెల అమర్నాథ్‌రెడ్డి విలక్షణ వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శమన్నారు. తరిమెల అమర్నాథ్‌రెడ్డి రచనలకు జిల్లాలోనే కాకుండా చాలా ప్రాంతాల్లో అభిమానులు వున్నారని కొనియడారు. తరిమెల అమర్నాథ్‌రెడ్డి ఈ మధ్యకాలంలోనే తనకు స్నేహితుడు అయ్యాడని ఆయనతో మాట్లాడుతుంటే కాలం ఇట్లే గడిచిపోతుందని ఆయన పుస్తకాలను అందరూ చదవాలన్నారు. అనంత వాసులతో కలిగివున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మరొకసారి ప్రత్యేకంగా జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటానని వరప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నిత్య జీవితంలో వుండాల్సిన హాస్యం ప్రాధాన్యతను వివరిస్తూ సందర్భోచిత జోకులతో ఆయన కడుపుబ్బా నవ్వించారు. ఆరోగ్యం కోసం నవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభలో ఆర్ఎఫ్ ఎకాలజి డైరెక్టర్ మల్లారెడ్డి, యుపిపిహెచ్‌సి మాజీ సభ్యులు వెంకటరామిరెడ్డి, కవి వేలూరు ఎంగన్న, మురళీకృష్ణ, పివి రెడ్డి, తదితరులు తమ ప్రసంగాల్లో "కాసేపు నవ్వు కుందాం" పుస్తకం రచయిత తరిమెల అమర్నాథ్‌రెడ్డి తన జీవితంలో సమాజం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రక్తదాన ఉద్యమంలో నిరంతరం కృషి చేస్తూనే సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఇప్పటికే 13 పుస్తకాలను అమర్నాథ్‌రెడ్డి రచించారని "కాసేపు నవ్వుకుందాం" పుస్తకం 14వదని అందరూ చదవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సాయిబాబా కళాశాల కరస్పాండెంట్ బిఎల్ఎన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, డాక్టర్ నిర్మలారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్స్ రమేష్‌నారాయణ, వెంకటరెడ్డి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి నరసింహప్ప, రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటి మేయర్ విజయభాస్కర్‌రెడ్డి, మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం బాష, డాక్టర్ ప్రసూన, ఇంటాక్ చైర్మన్ రాంకుమార్‌రెడ్డి, జనవిజ్ఞానవేదిక నాయకులు ప్రేమ్‌కుమార్, వివేకానంద యోగా కేంద్రం ముఖ్యులు రాజశేఖర్‌రెడ్డి, శాంతినారాయణ, వెంకటేశులు, జూటూరు తులసిదాసు, శ్యాంసుందర్‌శాస్త్రి, ఆశ్రయ అనాథాశ్రమం నిర్వాహకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# లక్షమంది క్వాంటం కంప్యూటింగ్ నిపుణుల తయారీ లక్ష్యం

## అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు 50 వేల మంది నమోదు

## ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ, జనవరి 18 ప్రభాత వార్త ప్రతినిధి: అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు అనూహ్య స్పందన వస్తుండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్ష వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ ఈ కోర్సు నేర్చుకునేందుకు 50 వేల మంది నమోదు చేసుకోవటంపై సిఎం ఎక్స్ వేదికగా స్పందించారు. ఎపిలో లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేసేలా సంకల్పం చేశామని పేర్కొన్నారు. ఐఐటి మద్రాస్, ఐబిఎం రీసెర్చ్ కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎన్‌పిటిఇఎల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సు నేర్చుకునేందుకు ఇంత పెద్ద సంఖ్యలో నమోదు కావటం ఆనందాన్ని ఇస్తోందని సిఎం స్పష్టం చేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన లక్ష మంది అత్యుత్తమ క్వాంటం కంప్యూటింగ్ నిపుణుల్ని తయారు చేయాలన్న లక్ష్యాన్ని ఇది సాకారం చేస్తోందని సిఎం స్పష్టం చేశారు. క్వాంటం రంగంలో దీర్ఘకాలిక పెట్టుబడులు, ఆవిష్కరణలు, పరిశోధనలకు ఎపిని గమ్య స్థానంగా ఇది మారుస్తుందని ఆయన ఆకాంక్షి ంచారు. క్వాంటం కంప్యూటింగ్ స్కిల్లింగ్ కోర్సులో బంగారు, వెండి పతకాలు సాధించే నిపుణులను స్వయంగా సత్కరించేందుకు ఎదురు చూస్తుంటానని స్పష్టం చేశారు. భవిష్యత్తులో క్వాంటం రంగంలో వారే గ్లోబల్ లీడర్లుగా ఎదిగేందుకు ఆస్కారముందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షి ంచారు.

# వారిదంతా ఓట్ల రాజకీయం




**అధికారం కోసం చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారు..**

**అసోంలో వలసదారులతో స్థానికుల అస్తిత్వానికి ప్రమాదం**

**కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించిన ప్రధాని మోదీ**

**గువహటి, జనవరి 18:** కాంగ్రెస్ పార్టీ అంటే వార సత్వం.. ఓట్ల రాజకీయం.. ఆ పార్టీ ప్రతికూల రాజకీయాలను దేశ ప్రజలు తిరస్క రిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. అసోంలో అధికారం కోసం ఆ పార్టీ చొరబాటుదారులను ప్రోత్స హించిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నో ఏళ్ల కాంగ్రెస్ పార్టీలో అసోంలో వారికి ఆశ్రయమిచ్చిందన్నారు. ఆ పార్టీ హయాంలో పెద్ద మొత్తంలో చొరబాటుదారులు రాష్ట్రంలోకి వచ్చారని, స్థానికుల భూములు ఆక్రమించుకున్నారు. అసోమీల సంస్కృతిపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. దీంతో అసోం ప్రజల అస్థిత్వం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలి పారు. ఆదివారం అసోంలో కజిరంగ ఎలివేటెడ్ కారిడార్‌కు ప్రధాని మోడీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బిజెపికి ప్రజల్లో మద్దతు పెరుగు తోందన్నారు. ప్రజల మొదటి ఎంపికగా తమ పార్టీ మారిందని తెలిపారు. ఓటర్లు సుపరి పాలన, అభివృద్ధిని కోరు కుంటున్నారని, బీహార్ ఎన్నికలు.. తిరువనంతపురం, ముంబై స్థానిక ఎన్నికల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. దేశాన్ని ఎన్నో ఏళ్ల పాలించినప్పటికీ కాంగ్రెస్‌కు అభివృద్ధి అజెండా లేదని, అందువల్లే ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని ఆరోపించారు. అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వాలు అసోంలో రైల్వే నెట్‌వర్క్‌లకు 'తక్కువ బడ్జెట్' కేటాయించడాన్ని తీవ్రంగా విమర్శించారు. "కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, అసోం రైల్వే బడ్జెట్‌లో కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే పొందిందని, బిజెపి ప్రభుత్వం హయాంలో దీనిని ఏటా దాదాపు రూ. 10,000 కోట్లకు పెంచిందని, ఐదు రెట్లు ఎక్కువ" అని ఆయన అన్నారు. ఈ మెరుగైన పెట్టుబడి కొత్త రైలు మార్గాలు, డబ్లింగ్, విద్యుదీకరణ, రైల్వే సామర్థ్యం, ప్రయాణీకుల సౌకర్యాల పెరుగుదలతో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల అభివృద్ధికి దారితీసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

కాలిబోర్ నుండి మూడు కొత్త రైలు సేవలను ప్రారంభించినట్లు ప్రధాని ప్రకటించారు, ఇది అసోం రైలు కనెక్టివిటీలో గణనీయమైన విస్తరణను సూచిస్తుందన్నారు.

వందే భారత్ స్లీపర్ రైలు గౌహతిని కోల్‌కతాకు అనుసంధానిస్తుందని, ఇది సుదూర ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా చేస్తుందని, రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అసోం, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లోని ముఖ్యమైన స్టేషన్లను కవర్ చేస్తాయని, లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు. రోడ్లు, రైల్వేలు, వాయుమార్గాలు, జలమార్గాల ద్వారా అసోంను అనుసం ధానించడానికి ఒకేసారి పనులు ప్రారంభమ య్యాయని ఆయన గుర్తించారు.



## ట్రంప్ తీరుపై యూరోప్ దేశాల అత్యవసర భేటీ

**బ్రస్సెల్స్, జనవరి 18:** గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో కలిపేసు కోవాలన్న తమ అభీష్టాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఈయూ కూటమిలోని 8 దేశాలపై డొనాల్డ్ ట్రంప్ 10 శాతం టారిఫ్‌లు విధించారు. ఈ నిర్ణయాన్ని ఈయూ చీఫ్ లు తప్పుబట్టారు. ట్రంప్ బెదిరింపు సుంకాలపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తాజా పరిణామాల నేపథ్యం లో యురోపియన్ యూనియన్ (ఈయూ) దేశాల అత్య వసర భేటీకి పిలుపునిచ్చారు. ఈ మేరకు యురోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాండెర్ లాన్, యురో పియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా సం యుక్తంగా ఓ ప్రకటన జారీ చేశారు. ట్రంప్ ప్రతిపాదిత సుంకాలు సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈయూ- యూఎస్ సంబంధాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఇందులో వారు హెచ్చరించారు. పరస్పర సహకారం తప్పనిసరిగా మారిన పరిస్థితుల్లో ఈ ధోరణి ఇరువైపులా నష్టం చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ సుంకాలు ట్రాన్స్ అట్లాంటిక్ సంబం ధాలను దెబ్బతీస్తాయని, వాణిజ్య అడ్డంకులకు ఊత మిస్తాయని చెప్పారు. యూరప్ ఐక్యంగా, సమన్వయంతో మరియు దాని సార్వభౌమత్వాన్ని నిలబెట్టుకోవడానికి కట్టుబడి ఉంటుందంటూ ఈయూ చీఫ్ లు ట్వీట్ చేశారు. మిత్రదేశాలతో కలిసి డెన్మార్క్ ఇటీవల గ్రీన్‌ల్యాండ్‌లో నిర్వహించిన సైనిక విన్యాసాలను కూడా వారు సమర్థించారు. ఆర్కిటిక్ ప్రాంతంలో భద్రతను పెంచడమే ఈ విన్యాసం ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇది ఏ దేశానికీ వ్యతిరేకం కాదని తెలిపారు. డెన్మార్క్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ చర్చల ప్రాముఖ్యతను ఈయూ గుర్తుచేసింది. ఈ విషయంపై ఉర్సులా వాండెర్ లాన్ ఎక్స్ లో స్పందిస్తూ ప్రాదేశిక సమగ్రత మరియు సార్వభౌమాధికారం అంతర్జాతీయ చట్టం యొక్క ప్రాథమిక సూత్రాలని చెప్పారు. ఇవి యూరప్ తో పాటు మొత్తం అంతర్జాతీయ సమాజానికి అవసరమన్నారు. నాటో ద్వారా ఆర్కిటిక్‌లో శాంతి మరియు భద్రతపై మా ఉమ్మడి అట్లాంటిక్ ఆసక్తిని మేము నిరంతరం నొక్కిచెప్పామని వాండెర్ లాన్ పేర్కొన్నారు.

# కోర్టు తీర్పు వచ్చాకే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

**లేకుంటే సహించం, పెద్దఎత్తున ఉద్యమం**

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక**


అభివాదం తెలుపుతున్న ఆర్.కృష్ణయ్య, ర్యాగ అరుణ్‌కుమార్, నీల వెంకటేష్, సతీష్, రాజేందర్ తదితరులు

హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 18, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ల విషయంలో కోర్టులో తీర్పు రాకముందే మున్సిపల్, జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు జరపకపోతే కేంద్రం నుంచి వచ్చే మూడు వేల కోట్ల నిధుల గ్రాంట్ రాదని ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిందని, ఇప్పుడు మున్సిపల్, జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించడానికి సన్నహాలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్‌లో 14 బిసి సంఘాల ఆధ్వర్యంలో సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. కోర్టు తీర్పు రాకుండా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని, రాష్ట్ర వ్యాపంగా ఆందోళనలు చేపడతామని, రాష్ట్రాన్ని స్తంభింప జేస్తామని, నిత్యావసరాలైన నీరు, విద్యుత్, రైళ్ళు, బస్‌లు బంద్ చేస్తామని ఆయన హెచ్చరించారు. న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగ బద్ధంగా కోర్టులో కేసు బిసిలకే బలంగా ఉందని, గెలవడానికి సర్వశక్తులతో పోరాడుతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం కేసును గెలిపించడానికి గట్టిగా ప్రయత్నం చేయకుండా ఎన్నికలకు తొందరపడటం ఎందుకని నిలదీశారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్‌లు కల్పించినప్పుడు లేని సిలింగ్ బిసిలకు ఎందుకనా న్నరు. బిసిలకు 68 మున్సిపాలిటీలు రావాల్సి ఉండగా కేవలం 38 మాత్రమే కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని ఆరోపించారు. దీనిపైన ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ర్యాగ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలపై చిన్న చూపు చూస్తున్నదని, ఇప్పటి వరకు బిసిలకు కేటాయించిన నిధులు, పథకాలపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కేటాయించకపోతే మరోక ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి నేతలు నీల వెంకటేష్, పగిళ్ళ సతీష్, సి.రాజేందర్, అనంతయ్య, మోదీ రాందేవ్, మొగిలి కృష్ణయ్య, మొకపిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌స్టా మోసాలు.. ఇద్దరు వ్లాగర్లపై కేసు నమోదు

**రూ. 399లకే కార్లు, ఐఫోన్లంటూ టిటిడి ఆలయం ముందు ప్రచారం**

**పంజాగుట్ట పోలీసులకు కరాటే కళ్యాణి ఫిర్యాదు**

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జనవరి 18, ప్రభాతవార్త:** ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అక్రమ లాటరీలు, లక్కీ డ్రాల పేరుతో మోసానికి పాల్పడుతున్న ఇద్దరు వ్లాగర్లపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీఅదిభట్ల శ్రీ కళాపీఠం వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు పదాల కళ్యాణి అలియాస్ కరాటే కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 12న ఎల్లారెడ్డి గూడకు చెందిన కొందరు యువకులు క్రేజీబాయ్ నరేందర్, ప్రవీణ్ క్యాస పేరుతో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల ద్వారా ప్రజలను మోసం చేస్తూ డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. ఎల్లారెడ్డిగూడకు చెందిన పాషం మహేష్‌యాదవ్ అనే యువకుడు క్రేజీ బాయ్ నరేందర్ ఖాతాకు రూ. 399 చెల్లించారు. ప్రవీణ్ క్యాస, నరేందర్‌లు బిగ్గెస్ట్ లక్కీడ్రా పేరుతో రూ. 249 ఎంట్రీ ఫీజు వసూలు చేయడంతోపాటు ఫ్రిజ్, టీవీ, నాలుగు ఎలక్ట్రిక్ బైకులు, రూ. 5వేల నగదు బహుమతులు, గ్రాండ్ ప్రైజ్‌గా హ్యుందాయ్ కారు ఇవ్వనున్నట్లు ప్రచారం చేశారు. అతని ఇన్‌స్టా ఖాతాకు దాదాపు 1.22 లక్షల ఫాలోవర్లు సైతం ఉన్నారు. సిద్దమోని నరేందర్ తిరుమల టీటీడీ ఆలయం ముందు వీడియోలు తీసి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాడు. అతను ఒక్కో వ్యక్తి నుంచి రూ. 399 వసూలు చేస్తూ ఫార్చ్యూనర్ కారు, ఐఫోన్ ఇస్తానంటూ మోసాలకు పాల్పడుతున్నాడు. ఈ వ్యవహారలను గుర్తించిన కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఇద్దరిపై 318(4), ఐటీ చట్టంతోపాటు తెలంగాణ లాటరీల చట్టం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు.

# మౌని అమావాస్య రోజున భారీగా భక్తుల పవిత్రస్నానాలు



**ప్రయాగరాజ్, జనవరి 18:** మౌని అమావాస్య సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని త్రివేణి సంగమంలో లక్షలాదిగా భక్తులు పవిత్ర స్నానాలుచేసారు. ఆదివారం సెలవు కలిసి రావడంతో భక్తులు సుమారుగా 3.15 కోట్లమంది

## యుపిలోనే 3.15 కోట్లమంది భక్తుల రాక

వరకూ వచ్చినట్లు యుపి ప్రభుత్వం వెల్లడించింది. శనివారం అర్థరాత్రి దాటినతర్వాతనుంచే భక్తులు ఘాట్‌లకు చేరుకోవడం కనిపించింది. దట్టమైన మంచు కప్పుకున్నప్పటికీ భక్తులు మాత్రం ఉదయం వేళల్లోనే ఎక్కువ స్నానాలు ఆచరించేందుకు చేరుకున్నారు. మాఘమేళా 2026 పేరిట జరిగిన ఈ రోజు పవిత్ర స్నానాలతో భక్తులు తమకు ఎంతో పుణ్యం లభిస్తుందని, పితృదేవతలకు క్రతువులు కూడా నిర్వహిస్తారు. యుపిలోని ప్రయాగరాజ్‌లో ఉన్న ఘాట్‌లు 3.5 కిలోమీటర్ల పొడవుతో ఉన్నాయి. భద్రతకోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సిసిటివి కెమేరాలు, డ్రోన్లసాయంతో నిఘాను కట్టుదిట్టంగా అమలుచేసారు. కాగా మౌని అమావాస్యకు ముందురోజే సుమారు 1.5 కోట్లమంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానాలు చేసినట్లు తేలింది. అదేవిధంగా యుపిలోని గంగాఘాట్‌లన్నింటివద్ద కూడా వేలాదిగా భక్తులు స్నానాలుచేసి మహాశివుని దర్శించుకుని తరించారు. మణికర్ణిక ఘాట్‌లో కూడా పితృదేవతలకు సత్కార్యాలు నిర్వహించడం కనిపించింది. అదేవిధంగా హర్యానా, ఉత్తరాఖండ్‌లోని దైవక్షేత్రాల ప్రాంతాల్లోని నదీఘాట్ల వద్ద కూడా భారీ ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. 45 రోజుల మాఘమేళాలో మౌని అమావాస్య అత్యంత పవిత్రమైన రోజుగా భక్తులుపరిగణించి పవిత్ర స్నానాలు ఆచరించేందుకు వస్తారు. సోమవారం తెల్లవారుఝాము రాత్రి 1.22 గంటలవరకూ కూడా భక్తులు స్నానాలకు తరలివస్తుంటారని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాల్లో కూడా భక్తులు నదీఘాట్‌ల వద్ద స్నానమాచరించి పితృదేవతలను స్మరించుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధం

## ఎన్నికల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ

హైదరాబాద్, జనవరి 18 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అనుమతి తెలుపుతూ స్పష్టతను ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, రిజర్వేషన్ల నివేదికను కూడా ఖరారు చేసి పంపినట్లు పేర్కొంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపిన నివేదికలో 121 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్ల రిజర్వేషన్లు ఖరారు చేసిన వివరాలు ఉన్నాయి. ఈ రిజర్వేషన్ల ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థలలో మహిళలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు 50శాతం రిజర్వే షన్లు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయని, ఇకపై ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం మాత్రమే మిగిలిందని అధికార వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం 2,3 రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనుంది.


19-1pg10.qxd:19-1pg10.qxd 1/1/02 6:02 AM Page 1



## వరల్డ్ టేబుల్ టెన్నిస్ నుంచి మనికా నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ 2026, స్టార్ కంటెండర్ దోహా ప్రీక్వార్టర్ ఫైనల్‌లో భారత స్టార్ ప్యాడ్లర్ మానికా బాత్రా ఓటమితో భారత్ ప్రచారం ముగిసింది. రౌండ్ ఆఫ్ 16కి అర్హత సాధించిన ఏకైక భారతీయురాలు మనికా రికార్డు సృష్టించినా ఫైనల్లో పరాజయంతో టోర్నీ నుండి నిష్క్రమించింది. ఖతార్‌లో జరిగిన మకావోకు చెందిన జు యులింగ్ చేతిలో ఓడిపోయింది. కేవలం 23 నిమిషాల పాటు కొనసాగిన ఈ మ్యాచ్‌లో ప్రపంచ 5వ నంబర్ క్రీడాకారిణి యులింగ్ చేతిలో 6-11, 5-11, 9-11 తేడాతో ఓడిపోయింది. అంతకుముందు, ఆమె చైనాకు చెందిన ప్రస్తుత అండర్19 ప్రపంచ ఛాంపియన్ యుజువాన్ క్విన్, దక్షి ణ కొరియాకు చెందిన 16వ సీడ్ లీ యున్హ్వాపై రెండు మంచి విజయాలు సాధించి మనికా చివరి 16లోకి చేరుకుంది.

ప్రారంభం నుండి ఆమెపై ఝూ పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. దీంతో మొదటి రెండు ఆటల నుండి కేవలం 11 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. మూడవ గేమ్‌లో బలంగా ఆడి 9-6 ఆధిక్యాన్ని సాధించింది. కానీ ఆ తర్వాత ఆమె తన జోరును కోల్పోయి వరుసగా ఐదు పాయింట్లను కోల్పోయింది. అంతకుముందు, ప్రధాన డ్రాలో ఉన్న మరో ముగ్గురు భారత మహిళల సింగిల్స్ క్రీడాకారిణులు అయిహికా ముఖర్జీ, స్వస్తిక ఘోష్, తనీషా కోటేచ్ మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు. పురుషుల సింగిల్స్‌లో, సత్యన్ జ్ఞానశేఖరన్, మనుష్ షా, మానవ్ ఠక్కర్ ప్రధాన డ్రాలో పోటీ పడ్డా, వారు 64వ రౌండ్‌లో ఓటమితో నిష్క్రమించారు.




## హాకీ ఇండియా లీగ్‌లో హైదరాబాద్ జట్టు గెలుపు

### 6-0తో బెంగాల్ టైగర్స్ చిత్తు



**న్యూఢిల్లీ:** పురుషుల హాకీ ఇండియా లీగ్-2026 టోర్నీలో బెంగాల్ టైగర్స్‌పై 6-0 తేడాతో హైదరాబాద్ టూఫాన్స్ ఆధిక్యంలో ప్రారంభించింది. హైదరాబాద్ తరఫున జాకరీ వాలెస్ (2వ నిముషం, 17, 30), టిమ్ బ్రాండ్ (12, 39, 46) హ్యాట్రిక్ సాధించారు. తొలి క్వార్టర్‌లోనే రెండో నిమిషంలోనే హైదరాబాద్ గోల్ చేయడం ప్రారంభించింది. టిమ్ బ్రాండ్ (12) ఆధిక్యాన్ని పెంచాడు. 16వ నిమిషంలో హైదరాబాద్ టూఫాన్స్ రెండవ క్వార్టర్‌లో తమ గోల్ పరంపరను కొనసాగించింది. 19వ నిమిషంలో అభిషేక్ బెంగాల్‌కు మంచి అవకాశాన్ని సృష్టించాడు. అతను గోల్‌పై బలమైన షాట్ కొట్టినా దాన్ని హైదరాబాద్ గోల్ కీపర్ బిక్రమ్‌జిత్ సింగ్ ఆపాడు. మొదటి అర్ధభాగం ముగియడానికి 20 సెకన్లు మిగిలి ఉండగా టూఫాన్స్ మరో గోల్ చేసింది. మూడవ క్వార్టర్ రెండు జట్ల మధ్య గట్టి పోటీతో ప్రారంభమైంది. అయితే, హైదరాబాద్ తమ ఐదవ గోల్ చేయడానికి ఎక్కువ సమయం పట్టలేదు. 39వ నిమిషంలో అర్షదీప్ సింగ్ బేస్‌లైన్ వెంట అద్భుతమైన నైపుణ్యాలను ప్రదర్శించాడు. నాల్గవ క్వార్టర్ మొదటి నిమిషంలోనే హైదరాబాద్ టూఫాన్స్ జట్టు ఆరో గోల్ చేసింది. టిమ్ బ్రాండ్ (46) తన హ్యాట్రిక్ పూర్తి చేసుకున్నాడు. ఆట చివరిలో బెంగాల్ వరుసగా పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకున్నా, నాలుగు క్వార్టర్లలో అగ్రస్థానంలో ఉన్న టూఫాన్స్ రక్షణను ఛేదించలేకపోయారు.




## టీమిండియా నుంచి సుందర్ ఔట్


### ఈ ప్లేస్‌కు ప్లేయర్ల క్యూ

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్-2026కు సమయం దగ్గరపడుతుండటంతో టీం ఇండియాలో స్థానాల కోసం పోటీ తీవ్రమైంది. జట్టులో నిలకడగా రాణించని ఆటగాళ్లను తప్పించి, టీ20 ఫార్మాట్‌కు సరిపోయే ఇంపాక్ట్ ప్లేయర్లను తీసుకోవాలని సెలక్టర్లు భావిస్తున్నారు. ప్రపంచ కప్ వంటి మెగా టోర్నీలో యునివర్సల్ ఆల్‌రౌండర్ పాత్ర చాలా కీలకం. ముఖ్యంగా ఆల్‌రౌండర్ కోటాలో వాషింగ్టన్ సుందర్ పవర్‌ప్లేలో పొదుపుగా బౌలింగ్ చేయగలిగినా బ్యాటింగ్‌లో ఫినిషర్‌గా ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. టీ20లో లోయర్ ఆర్డర్‌లో భారీ సిక్సర్లు బాదే ఆటగాడు భారత్‌కు అవసరం. సుందర్ స్థానంలో రియాన్ పరాగ్ ప్రస్తుతం అత్యంత అనుకూలమైన పోటీదారునిగా ఉన్నాడు. సుందర్ లాగే, రియాన్ కూడా స్పిన్ ఆల్ రౌండర్. అయితే అతను కూడా ఆఫ్‌బ్రేక్ బౌలర్. బౌలింగ్‌తో పాటు, అద్భుతమైన బ్యాటింగ్, అద్భుతమైన ఫీల్డింగ్. ఇందులో అతను సుందర్‌నే కాకుండా ఇతర పోటీదారులందరినీ అధిగమించాడు. ఎడమచేతి వాటం స్పిన్ ఆల్ రౌండర్ షాబాజ్ అహ్మద్ ఇటీవలే టీం ఇండియాకు ఎంపికయ్యాడు. కానీ అతనికి అవకాశం రాలేదు. వరుసగా 2022, 2023లో భారత్ తరఫున వన్డే, టీ20లలో అరంగేట్రం చేశాడు. ఇటీవల సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీలలో ఈ ఆల్ రౌండర్ బ్యాట్, బంతి రెండింటిలోనూ అద్భుతమైన ప్రదర్శన చేశాడు. అలాగే సుందర్ వన్డే సిరీస్ నుంచి తప్పుకున్న తర్వాత, సెలెక్టర్లు మొదట ఢిల్లీ కెప్టెన్ ఆయుష్ బదోనీని జట్టులోకి తీసుకున్నారు. ఆల్ రౌండర్‌కు టీం ఇండియా నుంచి పిలుపు రావడం ఇదే తొలిసారి. సుందర్, పరాగ్ లాగానే, అతను ఆఫ్ స్పిన్నర్, మిడిల్ ఆర్డర్‌లో లేదా ఫినిషర్‌గా పేలవంగా ఆడగలడు.

ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో అతని సామర్థ్యాలు ప్రదర్శించబడ్డాయి. ఇక నితీష్‌కుమార్ మీడియం పేసర్ ఆల్ రౌండర్ అయినప్పటికీ, అతను కొంతకాలంగా జట్టులో స్థిరంగా ఉన్నాడు. అతని ప్రదర్శన కూడా ప్రశ్నార్థకంగా ఉన్నప్పటికీ, ప్రతిభ, భారత పరిస్థితులపై అవగాహన అనుకూలంగా ఉన్నప్పటికీ ఎంపికయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఇక కృనాల్ పాండ్యా టీం ఇండియా నుంచి తొలగించబడిన తర్వాత తిరిగి జట్టులోకి రాలేకపోయాడు. భారత్ తరఫున 19 టీ20లు, 5 వన్డేలు ఆడిన ఎడమచేతి వాటం స్పిన్నర్, ఆల్ రౌండర్ అయిన కృనాల్ 2021 నుంచి ఆటకు దూరంగా ఉన్నాడు. అయితే, దేశీయ క్రికెట్, ఐపీఎల్‌లో అతని ఇటీవలి ప్రదర్శనలు ప్రశంసనీయం. బరోడాకు కెప్టెన్‌గా ఉండగా, ముష్తాక్ అలీ ట్రోఫీలో అతను జట్టుకు అసాధారణంగా మంచి ప్రదర్శన ఇచ్చాడు.

## హర్యానా థండర్స్ హ్యాట్రిక్

### ప్రో రెజ్లింగ్ లీగ్‌లో 6-3 తేడాతో దంగల్ వారియర్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్ 2026, 5వ మ్యాచ్‌లో ఢిల్లీ దంగల్ వారియర్స్‌పై 6-3 తేడాతో హర్యానా థండర్స్ విజయంతో ఆరంభాన్ని కొనసాగించింది. తొలి మ్యాచ్ నుంచే ఊపు మీదున్న హర్యానా ఈ మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఢిల్లీ దంగల్ వారియర్స్ కఠినమైన పోరాటాన్ని ప్రదర్శించి విలువైన పాయింట్లు సేకరించినప్పటికీ, హర్యానా జట్టు బహుళ వెయిట్ కేటగిరీలలో చాలా బలంగా ఉంది. మహిళల 76 కిలోల బౌట్‌తో హోరాహోరీగా జరిగిన ఈ టైలో కాజల్ 6-5తో అనస్తాసియాను ఓడించి హర్యానాకు తొలి ఆధిక్యాన్ని ఇచ్చింది. ఆ తర్వాత పురుషుల 57 కిలోల విభాగంలో అంకుష్ తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు, శుభమ్‌పై 13-3 తేడాతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి హర్యానా ఆధిక్యాన్ని పెంచాడు. మహిళల 53 కిలోల బౌట్‌లో యుయి సుసాకి సంచలనాత్మక వేగంతో సారికాను కేవలం 57 సెకన్లలో 16-0తో ఓడించింది. ఆమె ఉత్కంఠభరితమైన ప్రదర్శన ఆమెకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సంపాదించిపెట్టింది. పురుషుల 125 కిలోల విభాగంలో అనిరుధ్ గులియా 13-0తో రోనక్ దహియాను ఓడించడంతో హర్యానా తన పట్టును మరింత పటిష్టం చేసుకుంది. మహిళల 57 కిలోల విభాగంలో నేహా సంగ్వాన్ మరో ఆధిపత్య ప్రదర్శనతో, కార్లా గొడినెజ్‌ను 18-2 తేడాతో ఓడించి హర్యానాను మరింత బలోపేతం చేసింది. పురుషుల 65 కిలోల విభాగంలో సుజీత్ కల్కల్ 2-1తో తుమూర్ తుల్గాను ఓడించడం ద్వారా ఢిల్లీ దంగల్ వారియర్స్ కొంత ఉపశమనం పొందింది. పురుషుల 74 కిలోల విభాగంలో పర్విందర్ సింగ్‌పై 8-0 తేడాతో విజయం సాధించి ఢిల్లీ తరఫున తురాన్ బయ్‌రామోవ్ కూడా ఆకట్టుకున్నాడు, తద్వారా టై పోటీని కొనసాగించాడు. అయితే, మహిళల 62 కిలోల బౌట్‌లో ఇరినా కొలియాడెంకో అంజలిపై 13-0 తేడాతో సమగ్ర విజయం సాధించడంతో హర్యానా పోటీని నిర్ణయాత్మకంగా ముగించింది.



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్-2026 తొలి రౌండ్‌లో జాస్మిన్ పావోలిని, మరియా సక్కారి ఆధిక్యం సంపాదించారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రౌండ్ 2లోకి పావోలిని, సక్కారి

మెల్‌బోర్న్‌లోని రాడ్ లావర్ అరీనాలో ఆదివారం జరిగిన టోర్నమెంట్‌లో పావోలిని వరుస సెట్ల తేడాతో విజయం సాధించి ఆస్ట్రేలియన్ ఓపెన్ రెండో రౌండ్‌లోకి అడుగుపెట్టింది. ఈ మ్యాచ్‌లో ఏడో సీడ్ ఇటాలియన్ బెలారసియన్ క్వాలిఫైయర్ అలియాక్సాండ్రా సాస్నోవిచ్‌ను 6-1, 6-2 తేడాతో ఓడించింది. 30 ఏళ్ల ఆమె ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి, కేవలం 10 నిమిషాల్లోనే 3-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆమె మొదటి సెట్‌ను 26 నిమిషాల్లోనే కైవసం చేసుకుంది. రెండవ సెట్‌లో సాస్నోవిచ్ మరింత ప్రతిఘటనను ప్రదర్శించినప్పటికీ, పావోలిని రనౌట్ చేసింది. పావోలిని 2024లో వింబుల్డన్ మరియు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్స్‌కు చేరుకుంది. మెల్‌బోర్న్ పార్క్‌లో అదే సంవత్సరంలో నాల్గవ రౌండ్‌లో ఆమె అత్యుత్తమ ఫలితం సాధించింది. తదుపరి మ్యాచ్‌లో పావోలిని పోలాండ్‌కు చెందిన మాగ్దలీనా ఫ్రెచ్ లేదా స్లోవేనియాకు చెందిన వెరోనికా ఎర్జావెక్‌తో తలపడుతుంది. మరో మ్యాచ్‌లో మరియా సక్కరి ఫ్రాన్స్‌కు చెందిన లియోలియా జీన్‌జీన్‌ను 6-4, 6-2 తేడాతో ఓడించి టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించింది.


## రూపాయి క్షీణతకు ఇండో యుఎస్ ట్రేడ్ డీల్ లింకు..



**ముంబయి జనవరి 18:** డాలర్‌తో పోలిస్తే రూపాయి మరోసారి తీవ్ర ఇబ్బం దుల్లో పడింది. వారాంతంలో రూపాయి ఈ ఏడాదిలోనే అతిపెద్ద పతనాన్ని చవిచూసింది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి నాలుగు వారాల కనిష్ట స్థాయికి చేరుకుంది. ఇదే టైంలో డాలర్ ఆరు వారాలలో అత్యం త బలమైన స్థాయిలో ట్రేడవుతోంది. వరుసగా మూడవ రోజు కూడా రూపాయి క్షీణించడంతో డాలర్‌తో రూపాయి 60 పైసలకు పైగా తగ్గిం దని సర్వేల్లో తేలింది. ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోతే సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి చారిత్రాత్మక కనిష్ట స్థాయికి చేరుకోవచ్చని నిపుణుల అంచనా. రూపాయి విలువ పతనం కావడానికి అతిపెద్ద కారణం అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందంలో జాప్యం. డాలర్ డిమాండ్ కారణంగా రూపాయి పడిపోతోంది. ఇదే టైంలో డాలర్ ఇండెక్స్ పెరగడం స్పష్టంగా కనిపిస్తుంది. స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారుల ఉపసంహరణ ఇంకా ముగియలేదు. దీని ప్రభావం రూపాయిపై స్పష్టంగా కనిపిస్తుంది. రూపాయి విలువ క్షీణించి, అమెరికా డాలర్‌తో పోలిస్తే 44 పైసలు తగ్గి 90.78 వద్ద ముగిసింది. బలమైన డాలర్ డిమాండ్, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల మూలధన ప్రవాహాలు రూపాయి పతనంపై మరింత ప్రభావం చూపాయి. అమెరికాభారతదేశం వాణిజ్య చర్చల గురించి ఆం దోళనలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెట్టుబడి దారుల సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీశాయని విదేశీ కరెన్సీ వ్యాపారులు తెలిపారు. ముఖ్యంగా ఈ రూపాయి క్షీణత 2026 తర్వాత ఇదే గరిష్టం. ఇంటర్‌బ్యాంక్ విదేశీ కరెన్సీ మారక మార్కె ట్లో డాలర్‌కు రూపాయి విలువ 90.37వద్ద ప్రారం భమైంది. ట్రేడింగ్ సమయంలో ఇది డాలర్‌కు 90.89కనిష్ట స్థాయికి చేరు కుంది. చివరికి డాలర్‌తో పోలిస్తే 90.78 వద్ద ముగిసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమలు చేసిన సుంకాల చర్యలు డాలర్ డిమాండ్ పెరుగుదలకు కారణం అయ్యింది. భారత స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారుల నిధుల ఉపసంహరణలు కూడా రూపాయి క్షీణతకు ప్రధాన కారణంగా నిలిచాయి. శుక్రవారం విదేశీ పెట్టుబడిదారులు రూ.4,346.13 కోట్ల విలువైన లాభాలను బుక్ చేసుకున్నారని స్టాక్‌డేటా చెపుతోంది. అదే సమయంలో ప్రస్తుత సంవత్స రంలో విదేశీ పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుంచి రూ.22,530కోట్లను ఉపసంహరించుకున్నారు. ఈ నెలలో సెన్సెక్స్, నిఫ్టీ ఇప్పటికే దాదాపు 2 తగ్గాయి. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతోంది.

## కేంద్ర బడ్జెట్, కార్పొరేట్ ఫలితాలే కీలకం

### ఈ వారం మార్కెట్లపై స్టాక్‌బ్రోకింగ్ అంచనాలు




**ముంబయి, జనవరి 18:** డాలర్‌రూపాయి కదలికలతోపాటు కార్పొరేట్‌మూడో త్రైమాసిక ఫలితాలు, దావోస్ సదస్సుల్లో వెలువడే పెట్టుబడుల నిర్ణయాలు, కేంద్ర బడ్జెట్ వంటివి ఈ వారం మార్కెట్లకు కీలకం అవుతాయని మార్కెట్ నిపుణుల అంచనా. వీటికితోడు మధ్యప్రాచ్యంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల ప్రభావంకూడా స్టాక్ మార్కెట్లపై పడుతుందని అంచనా. అలాగే విదేశీ ఇన్వెస్టర్ల ధోరణులు, పెట్టుబడుల రాక వంటివికూడా కొంత మార్కె ట్లకు దిక్సూచిగా మారతాయి. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకుల త్రైమాసిక ఫలితాల ఆధారంగా ఇన్వెస్టర్లు ట్రేడింగ్ ఉంటుంది. ఆ తర్వాత రానున్న భారీ కంపెనీల క్యూ3 ఫలితాలు, మిడ్‌క్యాప్ కంపెనీలపైనా ఈ ట్రేడింగ్ ధోరణులు ప్రస్ఫుటం అవుతాయని అంచనా. ఇక గ్లోబల్ పరంగా అమెరికా స్థూల ఆర్థిక గణాంకాలు, జిడిపి వృద్ధి, నిరుద్యోగ డేటా, పిఎంఐ నివేదికలతోపాటు కరెన్సీ కదలికలు కూడా కొంత కీలకం కాగలవు. అలాగే భారత్ అమెరికాలమధ్య జరిగే ట్రేడ్‌డీల్ చర్చలు కూడా మార్కెట్లను ప్రభావితం చేస్తాయని రెలిగేర్‌బ్రోకింగ్ ఎస్వీపీ అజిత్ మిశ్రా తెలిపారు. అన్నింటికంటే ముఖ్యంగా కేంద్ర బడ్జెట్ ఈసారి ట్రేడింగ్‌కు కీలకం కానున్నది. బడ్జెట్ కేటాయింపుల ఆధారం గానే విభిన్న రంగాల్లో కంపెనీ షేర్లలో మార్పులుం టాయని స్వస్తికా ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సంతోష్ మీనా అన్నారు. ఇక వచ్చే వారంలో భెల్, ఎల్టీఐ మైండ్‌ట్రీ, పిఎన్‌బి, ఎయు స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఆదాని ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాంక్ ఆఫ్ ఇం డియా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, డిఎల్‌ఎఫ్, బిపిసిఎల్, ఆదాని గ్రీన్ ఎనర్జీల ఫలితాలు రానున్నాయి. గతవారం మిశ్రమఫలితాలతో ముగిసిన మార్కెట్లు ఈ వారం బడ్జెట్‌ప్రభావంతో కొంత మార్పులు ఉండవచ్చని స్టాక్‌బ్రోకింగ్ నిపుణులు పేర్కొంటున్నారు.




## ఐడిబిఐ బ్యాంకు నికరలాభం

### రూ.1935.45కోట్లు

**ముంబయి, జనవరి 18:** జీవితభీమాసంస్థ ఆధ్వర్యంలోనడుస్తున్న ఐడిబిఐ బ్యాంకు డిసెంబరు త్రైమాసికంలో నికరలాభం రూ.1.4 శాతం పెరిగి రూ.1935.45కోట్లుగా ఉన్నట్లు ప్రకటించింది అదే ఏడాదిక్రితం రూ.1908.27 కోట్లుగా ఉన్న లాభం స్వల్పంగా పెరిగింది. నికరవడ్డీ ఆదాయం రూ.3209.5 కోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలోరూ.4228.2 కోట్లుగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది. పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ డెడ్‌లైన్ కొద్దిలో మిస్ అయింది. నికర నిరర్ధక ఆస్తుల్లో క్షీణత కనిపించింది. గత త్రైమాసికంలో ఉన్న రూ.425.3కోట్లనుంచి రూ.474.2కోట్లకు తగ్గాయి.

నిరర్ధక ఆస్తులు నికరంగా 0.21శాతంనుంచి 0.18శాతానికి వచ్చాయి. స్థూల నిరర్ధక ఆస్తులు రూ.6242కోట్లుగా ఉన్నాయి. అదే గత త్రైమాసికంలో 6281 కోట్లుగా ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. 2.57శాతంతగ్గాయి. కేటాయింపుల నిష్పత్తి కూడా 99.33శాతంగా ఉంది. బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.5.46 లక్షలకోట్లుగా ఉంది. 12శాతం వృద్ధితో ఉంది. డిపాజిట్లురూ.3.07 లక్షలకోట్లుగా ఉన్నాయి. నికర ఆడ్వాన్సులు 15శాతంపెరిగి రూ.2.39 లక్షలకోట్లుగా ఉన్నాయి. కాసా డిపాజిట్లు కూడా రూ.1,35,632 కోట్లుగా ఉనానయి. కాసా నిష్పత్తి కూడా 44.06శాతంగా ఉన్నట్లు బ్యాంకు ప్రకటించింది.

## మూడో త్రైమాసికంలో 11శాతం పెరగనున్న ఫార్మా రాబడులు

**న్యూఢిల్లీ, జనవరి 18:** దేశీయంగా పెరిగిన అమ్మకాలు ఫార్మాకంపెనీల్లో రాబడులను మూడో త్రైమాసికంలో ఎనిమిదినుంచి 11శాతంవరకూ పెంచుతాయన్న అంచనాలున్నాయి. కేన్సర్ డ్రగ్ జనరిక్ రెవ్లిమిడ్ అమెరికాలో విక్రయాలు కూడా కొంత కీలకం కానున్నాయి. బ్రోకరేజి సంస్థల అంచనాల ప్రకారం కంపెనీల్లో నికరలాభాలు రెండునుంచి నాలుగుశాతం వరకూ పెరుగుతాయి. ఆసుపత్రులు, డయాగ్నస్టిక్స్ కంపెనీల్లో కూడా పటిష్టమైన రాబడులు నమోదవుతాయని, 20 నుంచి 22శాతం వార్షిక వృద్ధి ఉంటుందని తేలింది.



భారత్ ఫార్మా మార్కెట్‌లో రెండంకెల వృద్ధి ఉంటుందని, 16శాతం కార్డియాక్ చికిత్సలు, ఆంకాలజి 26శాతం, యాంటిడయాబెటిక్స్ 14శాతం చొప్పున ఈత్రైమాసికంలో వృద్ధి ఉంటుందని తేల్చారు. అలాగే యాంటి ఇన్ఫెక్షన్స్ రెండుశాతం, నొప్పులు ఏడుశాతం, గ్యాస్ట్రో ఇంటెస్టినల్, డెర్మటాలజీ థెరఫీలు 8శాతం వృద్ధి ఉంటుందని ఫార్మారంగ నిపుణులు పేర్కొంటున్నారు. యువామా ఆర్థికవేత్తలు అంచనాలప్రకారం లూపిన్ 8 నుంచి 10శాతం వృద్ధిఉ ంటుందని, సన్‌ఫార్మా, టొరెంట్‌ఫార్మా, డా.రెడ్డిస్ ల్యాబ్స్ కూడా 12శాతంవరకూ రాబడులు పెంచుకోవచ్చని అంచనావేసింది. సిప్లా ఆల్కెమ్, జైడస్ కంపెనీలుకూడా తొమ్మిదినుంచి 10శాతంవరకూ దేశీయ వ్యాపారంలో వృద్ధినమోదుచేస్తాయని తేలింది. అమెరికా మార్కెట్‌లో జెనరిక్ రెవ్లిమిడ్ కీలకంగా ఉంది. కాంట్రాక్టు అభివృద్ధి, ఉతయారీ సంస్థలు (సిడిఎంఒలు)కొంత మందగమనం నెలకొనడంతోమూడోత్రైమాసికంలో కొంత వెనకబడిందనే చెప్పాలి. ఇటీవలికాలంలో రెవ్లిమిడ్ మార్కెట్ కొన్ని బిలియన్ డాలర్ల జనరిక్ మం దుగా విస్తరించింది. టెవా, నాట్కో, డా.రెడ్డిస్,సిప్లా, సన్‌ఫార్మాలు ఇపుడు ఈ ఔషధ ఉత్పత్తిలోకి వస్తున్నాయి. ఇక డయాగ్నస్టిక్స్‌పరంగా లాల్‌పాథ్‌ల్యాబ్స్ 11శాతం, మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ 15శాతం, వృద్ధిని నమోదుచేసినట్లు రేటింగ్ సంస్థలు చెపుతున్నాయి. ఇక ఆసుపత్రుల రంగంలో అపోలో ఆసుపత్రి 65శాతం వృద్ధితో ఉన్నట్లు తేలింది. సగటురాబడి ప్రతి బెడ్‌కు 13శాతంపెరిగిందని నిపుణుల అంచనా. ఫోర్టిస్ కంపెనీ 67శాతంగా ఉంది. ప్రతి బెడ్‌కురాబడి వ1ద్ధిఐదుశాతంగా ఉంది. మాక్స్ హెల్త్‌కేర్ పదిశాంగా ఉన్నట్లు నువామా అంచనావేసింది.

## మూడు టాప్ కంపెనీల్లో రూ.76 వేలకోట్ల ఎంక్యాప్ వృద్ధి




**ముంబయి, జనవరి 18:** దేశంలోపి పది టాప్ కంపెనీల్లో మూడు కంపెనీల మార్కెట్ విలువలు రూ.75,855.43 కోట్లు పెరిగినట్లు స్పష్టం అయింది. భారతీయ స్టేట్‌బ్యాంకు, ఇన్ఫోసిస్ సంస్థలు భారీ స్థాయిలో లాభపడ్డాయి. ఇతర సంస్థలు మందగమనంతోనే ఉన్నట్లు ఈక్విటీ మార్కెట్లలో రుజువయింది. ఐసిఐసిఐబ్యాంకు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్ సంస్థలు భారీ లాభాలు ఆర్జిస్తే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా కన్సల్టెన్సీ సర్వీసులు, భారతి ఎయిర్‌టెల్, బజాజ్‌ఫైనాన్స్, హిందూస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి సంస్థలు మొత్తంగా 75,549.89 కోట్లు క్షీణించినట్లు కనిపించింది. ఈ ఏడు సంస్థల మార్కెట్ విలువల క్షీణత కనీసం ఈ లాభాలు పొందిన మూడు సంస్థల స్థాయిలోకూడా లేదు. ఎస్‌బిఐ మార్కెట్ విలువలు 39,045.51కోట్లుపెరిగి రూ.9,62,107.27 కోట్లకుచేరి అతిపెద్ద సంస్థగా నిలిచింది. ఇన్ఫోసిస్ కూడా రూ.31,014.59 కోట్లు పెరిగి రూ.7,01,889.59 కోట్లకు చేరింది. ఐసిఐసిఐబ్యాంకు రూ.5795.33కోట్లుపెరిగి మొత్తం విలువలు రూ.10,09,470.28 కోట్లకు చేరింది. ఎల్‌అండ్‌టి సంస్థ విలువలు 23,501.8 కోట్లు క్షీణించి రూ.5,30,410.23కోట్లకు చేరాయి. హెచ్‌డిఎఫ్‌సి విలువలు కూడా రూ.11,615.35కోట్లు కోతకు గురయి రూ.14,32,534.91 కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్ రూ.6443.38 కోట్లు క్షీణించి రూ.11,49,544.43కోట్లు టర్నోవర్‌తో నిలిచింది. ఇక బజాజ్‌ఫైనాన్స్ కూడా రూ.6253.59 కోట్లు క్షీణించి రూ.5,91,447.16 కోట్లతో ఉంది. హిందూస్థాన్ యూనిలివర్ రూ.3312.93 కోట్లు క్షీణించి రూ.5,54,421.30 కోట్లుగా ఉంది. ఇక టెక్నాలజీ దిగ్గజం టిసిఎస్ విలువలు కూడా రూ.470.36 కోట్లు క్షీణించి రూ.11,60,212.12కోట్లకు చేరాయి.

## ఆమ్వే ఇండియాకు తప్పని నష్టాలు: యేడాది మొత్తంగా రూ.74.25 కోట్ల నష్టం




**ముంబయి, జనవరి 18:** ఆమ్వే ఇండియా కంపెనీ మొత్తంనష్టం రూ.74.25 కోట్లుగా ఉంది. కేలండర్‌సంవత్సరంలో నష్టాలు మరింతపెరిగాయని కంపెనీ చెపుతోంది. రాబడులు కూడా 10.56 శాతం క్షీణించి రూ.1148.16 కోట్లకు తగ్గాయి. మొత్తం పూర్తి ఆర్థికసంవత్సరానికిగాను రాబడులు రూ.1174.85 కోట్లుగా ఉన్నా యి. ఆమ్వే ఇండియా మొత్తం నష్టం రూ.53.38 కోట్లుగా ప్రక టించింది. గతఏడాది ఇదే కేలండర్‌సంవత్సరంలో 1283.75 కోట్లు సాధించిందని బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ టోఫ్లర్ వెల్లడించింది. గడచిన రెండేళ్లుగా సంస్థ మందగమనంతో కూడిన వృద్ధిని నమోదుచేస్తోంది. ఆమ్వే ఇండియా వ్యయాలు కూడా రూ. 36.20 కోట్లకు చేరాయి. అమెరికా మాతృసంస్థకు రాయల్టీ రూపం లో రూ.55.43కోట్లు చెల్లించింది. ఏజెంట్ విక్రేతలకు రూ.366.91 కోట్లు చెల్లించినట్లు కంపెనీ తెలిపింది. ఆమ్వే ఇండియా మొత్తం వ్యయాలు కేలండర్ సంవత్సరంలో రూ. 1249.10 కోట్లుగా ఉంది. మిచిగాన్‌కు చెందిన అల్టికర్ గ్లోబల్ హోల్డింగ్స్ ఇంక్ అనుబంధంగా కొనసాగుతున్న సంస్థ ప్రత్యక్ష విక్రయాల సంస్థగాలిస్ట్ అయింది. న్యూట్రిషన్ వెల్‌నెస్ విభాగంలో రాబడులు పదిశాతం తగ్గి 2025లో రూ.703.58 కోట్లుగా ఉంది. ఇక హోమ్‌కేర్ ఉత్పత్తుల ద్వారా రూ.120.29 కోట్ల రాబడు లున్నాయి. బ్యూటీ ఉత్పత్తుల విభాగంలో రూ.96.59 కోట్లు సాధిం చినా 12శాతం తగ్గినట్లు కంపెనీ వెల్లడించింది. అంతర్జాతీయంగా టాప్ పది మార్కెట్లలో ఒకటిగా ఉన్న ఆమ్వే నేరుగా విక్రయాలుజరిపే సంస్థల్లో టాప్ ఐదులో ఒకటిగా నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.